RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



04 జూన్ 2025 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:4

## ట్రంప్ బెదిరింపులకు మోదీ లొంగిపోయారు :రాహుల్ గాంధీ



బోఫాల్, జూన్ 3(భారత్ సమాచార్)ట్రంప్ బెదిరింపులకు మోదీ లొంగిపోయారు అని రాహుల్ గాంధీ అన్నారు ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు ప్రధాని మోదీ లొంగిపోయారని ఆరోపించారు. మధ్యప్రదేశ్?లోని భోపాల్?లో జరిగిన కాంగ్రెస్? పార్టీ కన్వెన్షన్?లో పాల్గొన్న రాహుల్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు."ఆపరేషన్ సిందూర్ ప్రారంభం కాగానే మోదీకి ట్రంప్ ఫోన్ చేశారు. ఏం చేస్తున్నారని ఫోన్?లో ట్రంప్ అడిగారు. తరువాత 'నరేందర్ సరెండర్'? అన్నారు. అంతే మోదీ కాల్పుల విరమణ ప్రకటించారు. ఈ విధంగా ట్రంప్ ఆదేశాలను మోదీ తూచా తప్పకుండా పాటించారు."అని అన్నారు అమెరికాను లెక్కచేయని ఇందిరా గాంధీ1971 ఇండో-పాక్? యుద్ధ సమయంలో అమెరికా బెదిరింపులను ఇందిరా గాంధీ లెక్క చేయకుండా, బంగ్లాదేశ్? ఆవిర్భావం జరిగేలా చేశారని గుర్తుచేశారు. ఈ విధంగా కాంగ్రెస్ అగ్రరాజ్యం అమెరికాకు వ్యతిరేకంగా పోరాడిందని ఆయన అన్నారు.1971 ఇండో-పాక్? యుద్ధ సమయంలో అమెరికా, భారత్?ను బెదిరించింది. తరువాత అమెరికా తన ఏడవ నౌకాదళాన్ని, ఆయుధాలను, విమాన వాహక నౌకను పాక్?కు సాయంగా పంపించింది. అయినా అప్పటి భారత ప్రధానమంత్రి ఇందిరా గాంధీ చలించలేదు. మేము ఏం కావాలంటే అదే చేస్తామని తేల్చి చెప్పింది. చివరికి 1971 యుద్ధం ద్వారా పాక్?ను రెండుగా చీలేలా చేసింది' అని పేర్కొన్నారు.అందుకు చరిత్రే సాక్షి,బోఫాల్?లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో 'సంఘటన్? సృజన్? అభియాన్' ప్రారంభించిన రాహుల్?, ఆ తరువాత ఎక్స్?లో ఓ పోస్ట్ పెట్టారు."ట్రంప్ నుంచి ఫోన్ రాగానే నరేంద్ర మోదీ లొంగిపోయారు. ఇందుకు చరిత్రే సాక్షి. ఇది బీజేపీ, ఆర్?ఎస్?ఎస్? లక్షణం. వారు ఎల్లప్పుడూ తలవంచుకుంటూ ఉంటారు. నాకు బీజేపీ-ఆర్?ఎస్ఎస్? వ్యక్తులు తెలుసు. మీరు కొంచెం ఒత్తిడి తెచ్చినా, ఏమాత్రం బెదిరించినా వారుభయంతోపారిపోతారు" అని ట్వీట్ చేశారు.

తలవంచేది లేదు!

ఈ సందర్భంగా తమ పార్టీ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 'కాంగ్రెస్? సింహాలు, సివంగులు అగ్రరాజ్యాలతో పోరాడతాయి. వారు ఎప్పుడూ ఎవరికీ తలవంచరు. మహాత్మా గాంధీ, జవహర్?లాల్? నెహ్రూ, వల్లభ్ బాయ్? పటేల్ ఎప్పుడూ లొంగిపోలేదు. వారు అగ్రరాజ్యాలతో పోరాడారు' అని అన్నారు

## పోలీసు, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలు సమన్వయంతో పనిచేయాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ప్రస్తుత సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ నగరంలో వర్షాలు, వరదల వంటి పరిస్థితులు తలెత్తినప్పుడు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షించడానికి వీలుగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వర్షాలు పడినప్పుడు నగరంలో ట్రాఫిక్‌తో పాటు ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీసు, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు.

వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారుల సమావేశంలో పరిస్థితిని సమీక్షించారు. అవసరానికి అనుగుణంగా 24 గంటల పాటు ఎమర్జెన్సీ టీమ్స్ అందుబాటులో ఉండాలని చెప్పారు. జంట నగరాల్లో గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనులకు సంబంధించిన పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

ఔటర్ రింగ్ రోడ్డు లోపల కోర్ అర్బన్ రీజియన్‌లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ ప్రాంతంలోని చెరువులు, నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించిన ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు చెప్పారు. డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## లక్ష దాటిన బంగారం



హైదరాబాద్, జూన్ 3 హైదరాబాద్ నగరంలో బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. సరికొత్త రికార్డులను నమోదు చేస్తున్నాయి. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర ఏకంగా రూ.1,00,110 కి చేరింది. ఇది బంగారం ధరల చరిత్రలోనే అత్యధికమని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. గతంతో పోలిస్తే ఇది గణనీయమైన పెరుగుదల అని నిపుణులు అంచనా వేస్తున్నారు.ఈ ఏడాది ఏప్రిల్ 22వ తేదీన 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,015 వద్ద గరిష్ఠ స్థాయిని తాకింది. ఇప్పుడు ఆ రికార్డును కూడా అధిగమించి పసిడి ధర కొత్త శిఖరాలకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు పెరగడం, డాలర్‌తో రూపాయి మారకం విలువలో చోటుచేసుకుంటున్న హెచ్చుతగ్గులు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, సరఫరా-డిమాండ్ మధ్య ఉన్న వ్యత్యాసం, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న రాజకీయ అనిశ్చిత పరిస్థితులు వంటి అంశాలు బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా తెలుస్తోంది.ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కారణంగా బంగారం కొనుగోళ్లు పెరిగాయి. అంతేకాకుండా, చాలామంది బంగారాన్ని దీర్ఘకాలిక సురక్షితమైన పెట్టుబడిగా భావించడం కూడా అధిక కొనుగోళ్లకు కారణమైంది.

## "తెలంగాణ నేతన్నకు భరోసా" పథకం మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం

**బడ్జెట్ లో 48.00 కోట్లు కేటాయించిన ప్రభుత్వం**

**సంవత్సరానికి రెండు విడతలుగా నేత మరియు అనుబంధ కార్మికులకు అందనున్న వేతన ప్రోత్సాహకం**

**40,000 మంది చేనేత మరియు అనుబంధ కార్మికులు లబ్ధి**

**తెలంగాణ చేనేత వస్త్రాలకు ప్రత్యేక లేబుల్**

**- మంత్రి తుమ్మల వెల్లడి**



నేత కార్మికుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులోభాగంగానే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రకటించిన తెలంగాణ చేనేత అభయహస్తంలో భాగంగా తెలంగాణ నేతన్నకు భరోసా పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను ఈ నెల 2న జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఇందుకోసం బడ్జెట్ రూ. 48.00 కోట్లు కేటాయించినట్లు మంత్రిగారు తెలిపారు. ఈ పథకం ద్వారా జియో ట్యాగ్ చేయబడిన మగ్గాలపై పనిచేస్తున్న కార్మికులకు మరియు అనుబంధ కార్మికులకు వేతన ప్రోత్సాహకం కింద గరిష్టంగా సంవత్సరానికి నేత కార్మికులకు రూ. 18,000 మరియు అనుబంధ కార్మికులకు రూ. 6,000 అందించడం జరుగుతుందన్నారు. దీంతో దాదాపు 40,000 మంది చేనేత మరియు అనుబంధ కార్మికులు లబ్ధి పొందుతారని మంత్రిగారు ఆశాభావం వ్యక్తం చేశారు.

అంతేకాకుండా చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలకు ప్రత్యేకంగా తయారుచేయబడిన యూనిక్ లోగోను జతచేయడం జరుగుతుందని, తద్వారా చేనేత ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలను మరియు నేత కార్మికుని వివరాలను వినియోగదారులు తెలుసుకోవచ్చు. దీంతో తెలంగాణ చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ పెరిగే అవకాశాలు ఏర్పడతాయని మంత్రిగారు తెలియజేశారు. ఈ పథకం నేత మరియు అనుబంధ కార్మికులందరికీ వర్తిస్తుంది. 18 సంవత్సరాలు నిండి జియో ట్యాగ్ చేయబడిన మరమగ్గాలపై పనిచేసే కార్మికులు మరియు ప్రీలూమ్, ప్రిపరేటరి పనులైన డైయింగ్, టైయింగ్, డిజైనింగ్, వార్పింగ్, వైండింగ్, సైజింగ్ మొదలైన అనుబంధ పనులు చేసే కార్మికులు, చేనేత వృత్తి ద్వారా వారి వార్షిక ఆదాయంలో కనీసం 50 శాతం పొందుతున్నవారు అర్హులు.

ఈ పథకం కింద జియో ట్యాగ్ చేయబడిన మగ్గాల ద్వారా వార్పులలో కనీసం 50 శాతం కంటే ఎక్కువ పూర్తి చేసిన నేత మరియు అనుబంధ కార్మికులకు నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలోకి వేతన ప్రోత్సాహకం కింద సంవత్సరానికి రెండు విడతలుగా (ఏప్రిల్ నుండి సెప్టెంబర్ మరియు అక్టోబర్ నుండి మార్చి) నేత కార్మికునికి రూ. 9,000, అనుబంధ కార్మికునికి రూ. 3,000 జమ చేయడం జరుగుతుంది. అయితే మొదటి విడతలో 50 శాతం వార్పులు పూర్తి చేయని వారు, రెండో విడతలో పూర్తి చేసినట్లైతే మొత్తం ప్రోత్సాహకం సంవత్సరాంతంలో చేనేత మరియు అనుబంధ కార్మికులకు అందించబడుతుందని మంత్రిగారు తెలిపారు.

## జూన్ 10 నుంచి గాంధీ భవన్ లో అందుబాటులో ప్రజా ప్రతినిధులు

హైదరాబాద్ ప్రజలకు అందుబాటులో ప్రజా ప్రతినిధుల ఉండేలా కార్యక్రమాలకు టీపీసీసీ శ్రీకారం చుట్టింది. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు ప్రతి రోజు ప్రజా ఇద్దరు ప్రజా ప్రతినిధుల అందుబాటులో ఉండేలా కార్యక్రమాలు వుంటాయి. మొదటగా రోజుకు ఇద్దరు కార్పొరేషన్ చైర్మన్ లు గాంధీ భవన్ లో జూన్ 10 నుంచి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అందుబాటులో ఉంటారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను ప్రభుత్వం చేత పరిష్కరించేందుకు కృషి చేస్తారు.. తర్వాత ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు కూడా వరసగా జూన్ 10 నుంచి ప్రతి రోజు ఇద్దరు చొప్పున గాంధీ భవన్ లో అందుబాటు లో ఉంటారు.

## మలక్‌పేట్ ప్రధాన రహదారి మురుగు పొంగి ట్రాఫిక్ అంతరాయానికి నిజాం కాలం నాటి సీవరేజ్ లైన్ శిథిలం కావడమే కారణం : జలమండలి ఎండీ అశోక్ రెడ్డి



**మలక్‌పేట్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, సిటీ, జూన్ 3 హైదరాబాద్?లో మలక్?పేట ప్రధాన రహదారిపై 3 రోజుల పాటు మురుగు పొంగి ట్రాఫిక్ అంతరాయానికి నిజాం కాలం నాటి సీవరేజ్ లైన్ శిథిలం కావడమే కారణమని జలమండలి గుర్తించింది.

ఈ మేరకు జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులతో కలిసి మలక్?పేటలో పర్యటించి సీవరేజ్ పైపులైన్లను పరిశీలించారు. ఇప్పటికే అక్కడ జీహెచ్ఎంసీ, జలమండలి సమన్వయంతో పనులు సాగుతుండగా క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించిన అశోక్ రెడ్డి రెయిన్ వాటర్ డ్రైన్, సీవరేజ్ లైన్లను వేరువేరుగా నిర్మించాలని అధికారులకు సూచించారు.

అవుట్‌లేట్‌లేక వర్షం పడినప్పుడు రోడ్డు మీద మురుగు పారుతుందని, పాత సీవరేజ్ లైన్లను గుర్తించి కలపాలని ఆదేశించారు. తాత్కాలికంగా సమస్యను పరిష్కరించి శాశ్వత ఇబ్బంది రాకుండా అధ్యయనం చేయాలని అశోక్ రెడ్డి అధికారులకు సూచించారు.

నగరంలో జీహెచ్ఎంసీ నాలా, జలమండలి సీవరేజ్ కలిసిన పాయింట్లను గుర్తించాలని ఆదేశించారు.

అదే విధంగా సమీపంలోని ఓ హోటల్ యజమాని ఆహార వ్యర్థాలను మ్యాన్ హోల్?లోకి మళ్లించడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎండీ మ్యాన్?హోల్స్ తెరిపించి హోటల్ యజమానికి రూ.10 వేల జరిమానా విధించాలని ఆదేశించారు. వారం రోజుల్లో సిల్ట్ ఛాంబర్ నిర్మించుకోవాలని సూచించిన ఎండీ, లేకుంటే హోటల్?ను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రజాబలం

04 జూన్ 2025 బుధవారం

# మేఘా పై నిషేధమా?

పేరుకు తగ్గట్టుగానే మేఘా అమెరికా గడ్డమీద ఘర్జించింది. ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని, అందుకు సహాయపడుతున్న అమెరికా విద్యాలయాల పరిశోధనలను ప్రశ్నించింది. కేవలం మాటలతోనే కాదు, రూపంతో కూడా పాలస్తీనాకు సంఘీభావంగా నిలిచింది. పాలస్తీనా అంతటా కమ్ముకున్న కారుమబ్బులను చీలుస్తూ మేఘా ఎం. వేమూరి మాటలు తూటాల్లా తాకాల్సిన వారికి తాకాయి. ఇప్పుడు ఆ ధిక్కార స్వరం ప్రపంచమంతటా ప్రతి ధ్వనిస్తోంది. ఆమె స్వరాన్ని ఆందులోని నిజాన్ని కోట్లాది నెటిజన్లు వింటూ, తమ మిత్రులకు చేరవేస్తున్నారు. పాలస్తీనాలో కోల్పోతున్న పసిపిల్లల ప్రాణాలు చూసినప్పుడు మానవతవాదులు ఎంతగా ఘోషించారో, మేఘా గొంతు విన్నప్పుడు అంతగా పులకించారు. పాలస్తీనా కోసం తన వ్యక్తిగత భవిష్యత్తును ఫణంగా పెట్టిన నవ యవ్వన విజ్ఞాన వేత్త, వీరవనిత మేఘా ఎం. వేమూరి. ఆమె మూలాలు మన తెలుగు గడ్డపై వున్నందుకు గర్విద్దాం, ఆమె ధైర్యానికి జేజేలు పలుకుదాం. 'మేము గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని మా జీవితంలో ముందుకు సాగడానికి సిద్ధమవుతుంటే, గాజా లో విశ్వవిద్యాలయాలు లేకుండా పోయాయి' అని అమెరికా, పాలస్తీనా విద్యావ్యవస్థల ద్వంద్వ స్వభావాన్ని ఒక్క వాఖ్యంలో మేఘా ప్రపంచానికి చాటారు. క్రమంగా కోల్పోతున్న ప్రపంచ ఆధిపత్యాన్ని తిరిగి పొందడానికి అమెరికా అధ్యక్షుడు బరితెగిస్తూ విపరీత చర్యలు ప్రకటిస్తుంటే, అదే గడ్డపై నిలిచి అమెరికా విద్యాలయాల పరిశోధనలు ఇజ్రాయిల్ హింసోన్మాదానికి ఎలా సహకరిస్తున్నాయో బద్ధలు కొట్టినట్లు మాట్లాడడం చిన్న విషయం కాదు. 56 ఇంచుల ఛాతి వుందని చెప్పుకునే అతిపెద్ద పాలకులే ట్రంపు నోటికి ఎదురు మాట్లాడలేక మౌనంగా తలదాచుకుంటుంటే మదించిన గజాన్ని అంకుశంలా నియంత్రించడానికి మేఘా ప్రయత్నించింది. ఇది యువతలో పెరుగుతున్న సామ్రాజ్యవాద వ్యతిరేకత కు ఒక ప్రతిరూపం. తాను మాట్లాడేది ఏమిటో, ఆ తర్వాత ఏమి జరుగుతుందో, తన భవిష్యత్ ఎలాంటి ప్రమాదంలో పడుతుందో స్పష్టంగా తెలిసి మాట్లాడడం వెనుక ఆమెలో, ఆమెలాంటి అనేక మంది యువతలో, విద్యాలయాల్లో మెదలుతున్న ఆలోచనలకు ప్రతిబింబం. ప్రపంచానికి ప్రాజాస్వామ్యం, వాక్ స్వాతంత్ర్యం అంటూ నీతులు చెప్పే అమెరికా వాటిని ఎలా కాలరాస్తోందో మేఘా, ఆమె కుటుంబంపైన విధించిన నిషేధ చర్యలు మరోసారి బట్టబయలు చేశాయి. అమెరికాలో ప్రతిష్టాత్మకమైన మస్సాచ్ సెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటి)లో మే 29న గ్రాడ్యుయేషన్ వేడుక సందర్భంగా జరిగింది. ఈ విద్యాలయంలో సీటు రావడం, డిగ్రీ పూర్తి చేయడం ప్రపంచంలో చాలా కొద్దిమందికి దొరికే అరుదైన అవకాశం. మన తెలుగు సంతతికి చెందిన మేఘా కంప్యూటర్ సైన్స్, న్యూరోసైన్స్, లింగ్విస్టిక్స్ కోర్సులో డిగ్రీ పూర్తి చేసింది. ఆమె ఎంఐటిలో 2025 సంవత్సరానికి క్లాసు ప్రెసిడెంట్‌గా (మన యూనివర్సిటీల్లో ఛైర్మెన్ హోదా) వుంది. గ్రాడ్యుయేషన్ వేడుకల్లో క్లాసు ప్రెసిడెంట్‌గా మాట్లాడే అవకాశం ఆమెకు వచ్చింది. తన భావాలను వ్యక్తం చేయడానికి ఇది సరైన సందర్భంగా ఆమె భావించింది. ఇజ్రాయిల్ దురాక్రమణకు గురవుతున్న పాలస్తీనాకు మద్దతుగా సాంప్రదాయ ఎరుపురంగు కెఫియే కండువా ధరించి 'మనం డిగ్రీలు పూర్తి చేసి భవిష్యత్‌లోకి అడుగిడుతున్న ఈ సమయంలో, గాజాలో విద్యాలయాలే లేకుండా పోయాయని' అంది. 'పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడికి మన దేశమే (అమెరికా) కాదు, మన కళాశాల కూడా అలాంటి దాడిని ప్రోత్సహించడానికి సహాయపడుతుండడం సిగ్గుగా వుంది'. ఎంఐటిలో చేస్తున్న కీలక పరిశోధనలు ఇజ్రాయిల్ దళాలకు సహయపడుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ 'ఎంఐటి పరిశోధన సంబంధాలను కలిగివున్న ఏకైక విదేశీ సైన్యం ఇజ్రాయిల్' అని చెప్పింది. యువత మేధో విజ్ఞానం పాలస్తీనా వినాశానికి సహాయపడడాన్ని ఆమె ప్రశ్నించింది. 'పాలస్తీనాను భూమి నుండి తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని' ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని నిర్భీతిగా ప్రకటించింది. 'ఉద్దేశపూర్వకంగా కార్యక్రమ సమయాన్ని, నియమాలను మేఘా ఉల్లఘంచిందని' ఎంఐటి యాజమాన్యం ఆమెను, ఆమె తల్లిదండ్రులను క్యాంపస్ నుండి బహిష్కరించారు. ఆ వెంటనే మన దేశంలో లాగే అక్కడ కూడా మత, జాతి ఉన్మాద ముష్కరులు మేఘా, ఆమె కుటుంబం పైన సోషల్ మీడియాలో వికృత ట్రోలింగ్ చేశారు. మరోవైపు ప్రపంచంలోని అనేక దేశాల యువత, విద్యార్థులు ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు. మేఘా తెలివైన విద్యార్థిని. ప్రపంచ ప్రఖ్యాత ఎంఐటి విద్యార్థి నాయకురాలు. ఆమె తాత్కాలిక ఆవేశంతో మాట్లాడిన మాటలు కావు అవి. గత కొన్ని సంవత్సరాలుగా పాలస్తీనాలో జరుగుతున్న జాతి దురహంకారం గురించి తాను వింటున్న, చూస్తున్న ఘటనలకు మేధోవంతురాలి స్పందన అది. జార్జియాలోని అల్ఫారెట్టాలో పుట్టిపెరిగిన మేఘా ప్రాథమిక విద్య అక్కడే పూర్తి చేసింది. విద్యార్థి దశలోనే జోర్డాన్‌లోని హైస్కూల్ విద్యార్థుల కోసం న్యూరోసైన్స్ పాఠ్యాంశాల కరికులమ్ రూపొందించింది. 2021లో అమెరికాలో నేషనల్ మెరిట్ అవార్డు సాధించి ఎంఐటిలో స్థానం దక్కించుకుంది. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి క్లాసు ప్రెసిడెంట్‌గా ఎన్నికై చదువుతోపాటు సామాజికస్పృహలో ముందుంది. ప్రపంచాన్ని ముఖ్యంగా పాలస్తీనాలో జరుగుతున్న పరిణామాలను విజ్ఞతతో నిశితంగా పరిశీలించింది. భావాలను ధృఢపరుచుకుంది. సందర్భం వచ్చినప్పుడు స్పష్టంగా ప్రకటించింది. విద్యాలయాల్లో భిన్న దృక్పధాలు, ప్రశ్నించేతత్వం లేకుండా విజ్ఞానం వికసించదు. కళ్లెదురుగా జరుగుతున్న దుర్మార్గాలను, అన్యాయాలను, వాటి మూలాలను పరిశోధించడం, తమ అభిప్రాయాలను స్పష్టంగా ప్రకటించడం విద్యకు ఉండాల్సిన ప్రాథమిక లక్షణాలని మేఘా గుర్తించింది, ఆచరించింది. ఆ మాత్రపు ప్రశ్నను కూడా ప్రపంచంలోని అనేక దేశాధినేతలు, వారి అనుయాయులు సహించలేకపోవడం నేటి వ్యవస్థలో వున్న అతిపెద్ద బలహీనత. కొద్ది నెలల క్రితం అమెరికాలోని ప్రిన్‌టన్ యూనివర్సిటీలో పాలస్తీనాకు సంఘీభావంగా ప్రదర్శనలో పాల్గొన్న 110 మంది విద్యార్థులను అక్కడి పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో తమిళనాడుకు చెందిన అచింతన్ శివలింగన్ అనే అమ్మాయి హసన్ సయ్యద్ అనే అబ్బాయి కూడా ఉన్నారు. సామ్రాజ్యవాదం ఇంతగా నిర్బంధాలకు పాల్పడుతుందంటే దానికి ప్రతిఘటన పెరుగుతుందని స్పష్టమవుతుంది. మేఘాకు అండగా మన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, కేంద్ర ప్రభుత్వంలో తమకున్న పలుకుబడిని ఉపయోగించి ఆమెపై విధించిన నిషేధాన్ని తొలగించేందుకు తోడ్పడాలి. మహిళల హక్కుల గురించి మాట్లాడే పవన్ కల్యాణ్ ఈ ఘటనపై తక్షణం మాట్లాడుతారని ఆశిద్దాం. రాష్ట్రంలోని విద్యార్థులు, అభ్యుదయ, ప్రజాతంత్రవాదులు స్పందించి మేఘా ఎం వేమూరికి అండగా నిలుద్దాం.

# యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ - డల్లాస్ యూనివర్సిటీ విద్యార్థులతో కేటీఆర్ సమావేశం

**అమెరికా చట్టాలు,అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను విద్యార్థులు అర్థం చేసుకోవాలి**

**ప్రపంచంతో ఇండియా పోటీపడి రాణించాలంటే విదేశాల్లో చదువుకుంటున్న యువత సహకరించాలి**

**ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ మనదేశంలో అపార అవకాశాలు ఉన్నాయి**

**ఉన్నత విద్య పూర్తి చేసుకుని మనదేశంలో కంపెనీలు స్థాపించండి- కేటీఆర్ పిలుపు**

**విద్యార్థులతో సంభాషణ-ప్రశ్నలకు సమాధానం**




అమెరికాలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడే భారతీయ విద్యార్థులకు అండగా నిలబడతామన్నారు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఎన్నో ఆశలతో ఉన్నత విద్య కోసం వచ్చిన విద్యార్థులు, అవగాహన లేక ఏమైనా తప్పు చేస్తే వారికి అవసరమైన న్యాయసహాయం అందించేందుకు బీఆర్ఎస్ అమెరికా విభాగం తరపున ప్రయత్నం చేస్తామన్నారు. అమెరికా వచ్చిన విద్యార్థులు ఏదైనా కారణంతో తిరిగి వస్తే ఆ విద్యార్థితో పాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురి అవుతుందన్నారు కేటీఆర్. అందుకే విద్యార్థులకు అండగా నిలబడేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. అయితే విద్యార్థులు కూడా అమెరికా చట్టాలను అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని మసులుకోవాలని కేటీఆర్ సూచించారు. స్థానిక చట్టాలతో పాటు ఇక్కడి పరిస్థితులను ప్రతీ ఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు. మంగళవారం అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్ లో చదువుకుంటున్న విద్యార్థులతో కేటీఆర్ మాట్లాడారు. యూనివర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. అమెరికా పోవాలన్నా, చదువుకోవాలన్నా ఎన్నో వ్యయ, ప్రయాసలకు గురయ్యే వాళ్ళమన్న కేటీఆర్, ప్రపంచం వేగంగా మారిపోయి ఇప్పుడు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. దాంతోపాటే అమెరికా విద్య కూడా అనేక మందికి అందుబాటులోకి వచ్చిందన్నారు. కేవలం ర్యాంకుల కోసమో, గ్రేడ్ల కోసమో కాకుండా జీవితంలో సాధించాల్సిన ప్రధాన లక్ష్యాల పైన దృష్టి పెట్టాలన్నారు కేటీఆర్. చూస్తుండగానే మనిషి జీవితంలో 50 సంవత్సరాలు పూర్తి అవుతాయని ఇంత స్వల్ప కాలంలోనే తమ కలలు, ఆకాంక్షలను అందిపుచ్చుకోవాలన్నారు. లక్ష్యం వైపు సాగే క్రమంలో అవరోధాలు ఎదురైనా, మనతోనే ఉన్న వ్యక్తులు వెనక్కి లాగినా నిబద్ధతతో ముందుకు పోవాలన్నారు. కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా సమాజంలో ప్రపంచంలో మంచి మార్పు తీసుకువచ్చే దిశగా ప్రయత్నం చేయాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఆవిష్కరణలు వస్తున్నాయన్న కేటీఆర్, ఇన్నోవేషన్ రంగంలో ప్రపంచ దేశాలతో ఇండియా పోటీపడి రాణించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాలోని ఉన్నత విద్యా సంస్థల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. రిస్కు తీసుకున్నప్పుడు మాత్రమే కలలు సాకారం అవుతాయి అనడానికి కెసిఆర్ జీవితమే సాక్ష్యమన్నారు కేటీఆర్. రాజకీయాల్లో చిన్న వయసుగా పరిగణించే నాలుగు పదుల వయసులో పదవులను త్యాగం చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమం మొదలుపెట్టిన రోజు అనేకమంది ఆయనను అవహేళన చేశారని చెప్పారు. కానీ 14 సంవత్సరాల నిరంతర పోరాటం తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నప్పుడు సమాజంలోని ప్రతి ఒక్కరు కెసిఆర్ పై ప్రశంసల కురిపించారన్నారు. పలువురు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు కేటీఆర్ సమాధానం చెప్పారు. అమెరికాలో చదువుకుని ఇండియాకి తిరిగి వచ్చి కంపెనీలు ప్రారంభించాలని విద్యార్థులను కేటీఆర్ కోరారు. మనదేశంలో ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ అనేక అవకాశాలు కూడా ఉన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. మేధోవలస మన దేశానికి పెను సవాలుగా మారిందని చెప్పారు. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో విదేశాల్లో చదువుకుంటున్న యువత భాగం కావాలని పిలుపునిచ్చారు.

# మిస్ వరల్డ్ పోటీలకు ఖర్చు రూ.30 కోట్లే...

**రూ. 21 కోట్లు స్పాన్సర్ల ద్వారా వచ్చాయి**

**రూ. 200 కోట్లు ఖర్చు చేశారని తప్పుడు ప్రచారం చేశారు**

**వాటిని ఎక్కడ ఖర్చు అయ్యేయో బీఆర్ఎస్ నేతలు చెప్పాలి**

**దీనిపై చర్చకు సిద్ధమా?**



మిస్ వరల్డ్ పోటీల నిర్వహణకు సుమారు రూ. 30 కోట్ల ఖర్చు అయిందని, వీటి ద్వారా తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పామని పర్యాటక, సాంస్కృతిక శా ఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం డా. బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ పర్యాటక ప్రమోషన్ , సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించడమే లక్ష్యంగా నిర్వహించిన మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతం అయ్యాయని, మిస్ వరల్డ్ ఈవెంట్‌ను అపూర్వ విజయంగా నిలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా మంత్రి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పర్యాటకం, హస్తకళలు, చేనేత ఉత్పత్తులకు మంచి ప్రమోషన్ వచ్చిందని, మన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆహారపు అలవాట్లను ప్రపంచానికి పరిచయం చేశామని, ఆ వేడుకల నిర్వహణ, ఆతిథ్యం పట్ల కంటెస్టెంట్లు, మిస్ వరల్డ్ సంస్థ ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు సైతం ఆనందం వ్యక్తం చేశారని చెప్పారు. మిస్ వరల్డ్ పోటీల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు అభినందించాల్సి పోయి విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. మిస్ వరల్డ్ పోటీలకు ఖర్చయింది రూ.30 కోట్లని, స్పాన్సర్ల ద్వారానే రూ.21 కోట్లు వచ్చాయని, రాష్ట్ర ప్రభుత్వానికి అయిన ఖర్చు రూ.9 కోట్లు మాత్రమేనని స్పష్టం చేశారు. మరో 10 నుంచి 11 కోట్ల ఆదాయంపై ఒప్పందాలు ఉన్నాయని వివరించారు. ఈ పోటీలపై కొందరు తప్పుడు ప్రచారం చేశారని, గొప్పగా కార్యక్రమం నిర్వహిస్తే పలుచన చేయాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విపక్షాల విమర్శలు చూసి నవ్వాలో ఏడ్వాలో అర్థం కావడం లేదన్నారు. మిస్ వరల్డ్ పోటీలకు రూ.200 కోట్లు ఖర్చు ఎక్కడ అయ్యాయో చెప్పాలని మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావుకు సవాల్ విసిరారు. తెలంగాణ భవన్ కు రావాలా? అబిడ్స్ చౌరస్తాకు రావాలా? రూ.200 కోట్లు ఖర్చు అయినట్లు నిరూపించకుంటే ముక్కు నేలకు రాయాలి.. అని మంత్రి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో టూరిజం ప్రమోషన్లకే రూ.115 కోట్లకు పైగా ఖర్చు చేశారని తెలిపారు. ఇంత పెద్ద ఈవెంట్ ను తక్కు ఖర్చుతో ఘనంగా నిర్వహించామని పేర్కొన్నారు. సొంత పత్రికలు, మీడియా, సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చేశారని, అందగత్తెల కాళ్లు కడిగారని విష ప్రచారం చేశారని మండిపడ్డారు. ఐఏఎస్ అధికారులతో కాళ్లు మొక్కించుకున్నఘనత కేసీఆర్ దే నని అన్నారు. కంటెస్టెంట్లకు 30 తులాల బంగారం ఇచ్చారనేది పచ్చి అబద్ధం' అని, చౌమహల్లా ప్యాలెస్ విందులో ఒక్కో ప్లేట్ భోజనానికి లక్ష రూపాయాలు ఖర్చు చేశారనేది అవాస్తమని ఒక్కో ప్లేట్ కు అయిన ఖర్చు రూ. 8,200 మాత్రమేనని స్పష్టం చేశారు. తనపట్ల మిస్ బిహేవ్ చేశారని మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలను మంత్రి జూపల్లి ఖండించారు. ఆమె ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. దీనిపై కొందరు బీఆర్ఎస్ నాయకులు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని, అవన్నీ అభూతక కల్పనలేనని చెప్పారు. మిస్ ఇంగ్లాండ్ ను ఇబ్బంది పెట్టారనేది వాస్తవం అయితే మిగతా 108 మంది పోటీదారులు చివరి వరకు ఉండేవారు కాదన్నారు. మిస్ వరల్డ్ పోటీదారులకు వచ్చిన వాళ్లు చివరిదాకా చాలా హ్యాపీగా ఉన్నారని చెప్పారు. ఏమీ జరగని దానికి ఏదో జరిగినట్టు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వాళ్లను ఇబ్బంది పెడితే.. మళ్లీ మళ్లీ తెలంగాణకు రావాలని ఉందని ఎందుకు చెబుతారని ప్రశ్నించారు మిస్ వరల్డ్ విన్నర్ గా గెలిచిన థాయిలాండ్ సుందరి ఓపల్ సుచాతకు తెలంగాణ ఆథిత్యం, ఇక్కడి పర్యాటక ప్రాంతాలు నచ్చాయని చెప్పారు. తన జీవితంలో హైదరాబాద్ ను మరువ.. అవకాశం వస్తే మళ్లీ ఇక్కడికి వస్తానని ఓపల్ సుచాత చెప్పారన్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... మిస్ వరల్డ్ పోటీలను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతంగా నిర్వహించడాన్ని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని మండిపడ్డారు. ప్రజల దృష్టి మరల్చేందుకు అనవసర విషయాలను లేవనెత్తుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ది కోసం అసత్యాలను ప్రచారం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, పర్యాటక శాఖ డైరెక్టర్ హన్మంతు జండగే, స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ కె.లక్ష్మి పాల్గొన్నారు.

# 'పునాస' పత్రికను ఆవిష్కరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



తెలంగాణ సాహిత్య అకాడమీ చేస్తున్న కార్యక్రమాలలో' పునాస ' పత్రికను ప్రచురించడం గొప్ప విషయం అనీ, అందులో తెలంగాణ ప్రముఖులైన కొందరి శతజయంతి సందర్భంగా ప్రత్యేక సంచికలు తీసుకురావడం చాలా బాగుందన్నారు మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రచురించిన ఆచార్య బిరుదురాజు రామరాజు ప్రత్యేక సంచిక 'పునాస' ను ఆవిష్కరించారు. రామరాజు లాంటి గొప్ప పండితుడు, పరిశోధకుడు తెలంగాణలో జన్మించడం ఈ నేల చేసుకున్న అదృష్టం అన్నారు. గత సంవత్సరము దాశరథి కృష్ణమాచార్య గారిపైన ఓ ప్రత్యేక సంచికను ముద్రించినట్లుగానే ఇప్పుడు బిరుదురాజు రామరాజు గారి పైన ఈ ప్రత్యేక సంచికను ప్రచురించినందుకు, ఇలాంటి సాహిత్య పరమైన అనేక కార్యక్రమాలు చేయడంలో సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి కృషి ఎంతో ఉన్నదని వారిని అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి మరియు కవి యాకుబ్, దినకర్, మరికొందరు కవి మిత్రులతో పాటు సాహిత్య అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.

# బూదరాజు రాధాకృష్ణ జీవితం.. తెలుగు భాషకు అంకితం

తెలుగు భాషకు తన జీవనాన్ని అంకితంగా సమర్పించుకున్న వారు అరుదు. వారిలో బూదరాజు రాధాకృష్ణ ప్రముఖులు. వాక్ నిపుణత, వ్యాకరణ విలాసం, పదబంధాల పరిపుష్టతతో కూడిన ఆయన రచనలు పరిశుద్ధమైన భాషా సేవకు నిలువెత్తు నిదర్శనాలు. 'తెలుగు భాషా భక్తుడు' అనే పదం ఆయనకు అక్షరార్థంగా అంకితమవుతుంది. బూదరాజు రాధాకృష్ణ తెలుగు సాహితీ ప్రపంచంలో ఒక విశిష్టమైన వ్యక్తి. వారు కేవలం ఒక భాషా శాస్త్రవేత్తగానే కాకుండా, సీనియర్ పాత్రికేయులుగా, రచయితగా, అనువాదకుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందారు. తెలుగు భాషకు, పాత్రికేయ రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. తెలుగు సాహితీ సముద్రంలో ఎన్నో మాణిక్యాలు వెలుగుతూనే ఉన్నాయి. అటువంటి అమూల్య వెలుగులు ప్రసాదించిన మణి మాణిక్యాలలో ఒకరు బూదరాజు రాధాకృష్ణ. భాషపై అపారమైన ప్రేమ, పరిశోధనా దృక్పథం, పాత్రికేయ శ్రద్ధ, రచనా నైపుణ్యంఈ నాలుగు మణిపూసలతో ఆయన నిర్మించిన జీవన మార్గం తెలుగు భాషాభిమానులకు మార్గదర్శిగా నిలిచింది. బూదరాజు రాధాకృష్ణ 1932 మే 3న ప్రకాశం జిల్లా వేటపాలెం గ్రామంలో జన్మించారు. ప్రాథమిక విద్య చీరాలలో, ఉన్నత విద్య విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సాగింది. భాషపై ఆసక్తితో ఎఱరశీతీఅఝత్రీ +తీఖఎఝతీ శీట ఝఖతీశ్రీఎ ఎవశ్రీఐస్రఐ ×అంఎతీఅజూఅశీఅం అనే విషయంపై 1965లో డాక్టరేట్ పొందారు. ఇది ఆంధ్ర విశ్వవిద్యాలయం అందించిన భాషా అధ్యయనానికి చెందిన అపూర్వ కీర్తిగా గుర్తించబడింది.చీరాల వి.ఆర్.ఎస్. కళాశాలలో తెలుగు అధ్యాపకునిగా తన ఉపాధ్యాయ జీవితం ప్రారంభించిన రాధాకృష్ణ , తర్వాత తెలుగు అకాడమీలో డిప్యూటీ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. భాషా ప్రామాణికతకు తోడ్పడే అనేక పుస్తకాలను ఈ సమయంలో సమీకరించారు. 1988లో పదవీ విరమణ చేసిన తర్వాత కూడా ఆయన సేవా ధర్మం ముగిసి పోలేదుకావలసిన చోటా, అవసరమైన సమయంలో రచన ద్వారా ఆయన శబ్దజీవితమై మిగిలారు. పదవీ విరమణ అనంతరం "ఈనాడు" జర్నలిజం సంస్థ లో ప్రాచార్యులుగా పదేళ్ల పాటు సేవలందించారు. ఎంతోమంది యువ పాత్రికేయులకు భాషా శాస్త్రం, రచనా వ్యాకరణం బోధించి, వారిని సామాజిక పరిణతితో కూడిన రచయితలుగా తీర్చిదిద్దారు. "పుణ్యభూమి" శీర్షికతో 'సి. ధర్మారావు' కలం పేరుతో వందలాది వ్యాసాలు రాసారు. భాషా విలువ, సంస్కృతి పరంపర, చరిత్ర సంక్రమణ, సమకాలీన సమీక్ష వంటి అనేక అంశాలు ఆయన వ్యాసాల్లో పదునైన పరిశీలనతో కూడుకున్నవి. ఈ వ్యాసాలు ప్రజలలో పాఠనాభిరుచి పెంచేలా, ఆలోచనలను పెంచేలా ఉండేవి. తెలుగు భాషా శాస్త్ర పరిశోధనకు బూదరాజు కృషి విలువైనదిగా గుర్తించ బడింది. "వాస్తు పదకోశం", "వ్యవహార కోశం", "తెలుగు దినపత్రికల భాష" వంటి ప్రామాణిక రచనలు ఆయన మేధస్సుకు నిదర్శనాలు. నన్నయ పూర్వకాలపు శాసన భాషను అధ్యయనం చేసి, మాండలికాల వ్యాప్తిపై చేసిన విశ్లేషణ భాషా పరిశోధకులకు గొప్ప వనరుగా నిలిచింది. వ్యాకరణ నియమాలు, వినియోగ నిబంధనలు, భాషా అభివృద్ధిలో సమాజ పాత్ర వంటి అంశాలపై ఆయన వ్యాఖ్యానాలు అత్యంత విలువైనవిగా భావించ బడుతున్నాయి.రాధాకృష్ణ రచయితగా తెలుగుని ప్రభావవంతమైన భావ ప్రకటనకు ఒక పటిష్ఠమైన రూపకర్త. పాత్రికేయులకు మార్గదర్శకంగా "రచన రీతులు", "తెలుగుబడి" వంటి పుస్తకాలు రచించారు. మహాకవి శ్రీశ్రీ జీవితాన్ని ఆంగ్లంలో రచించి, స్వయంగా తెలుగులోకి అనువదించారు. "మరవరాని మాటలు" అనే గ్రంథంలో తెలుగు సాహిత్యంలోని అమూల్య సూక్తులను సంకలనం చేశారు.అంతేకాక, నోమ్ చాంస్కీ, కార్ల్ మార్క్స్, గుల్జార్ వంటి రచయితల రచనలను తెలుగులోకి అనువదించి భావానువాదానికి అర్థవంతమైన ప్రమాణాలు నెలకొల్పారు.జ్ఞానం, వినయం, మిత భాషణం, శ్రద్ధ అనే నాలుగు గుణాలతో ఆయన మానవీయత వెలిసింది. సుకల నారాయణ, కాళోజీ నారాయణరావు, న్యాపతి సుబ్బారావు వంటి ప్రముఖులతో ఉన్న సన్నిహిత సంబంధాలు ఆయన సమాజాభిముఖ దృక్పథానికి ప్రతీకలుగా నిలిచాయి.విశేషమైన విషయ పరిపక్వత, పదాలను నాణ్యంగా ఉపయోగించే నైపుణ్యం ఆయన రచనలకు స్ఫూర్తినిచ్చాయి. బూదరాజు రాధాకృష్ణ జీవితం తెలుగు భాషకు అంకితమై, పరిశోధనతో నిండి, శ్రద్ధతో నడిచిన ఆత్మసాక్షాత్కార యాత్ర. ఆయన రచనలు నేటికీ తెలుగు అధ్యాపకులకు, పాత్రికేయులకు, తర్జుమకారులకు మార్గదర్శిగా నిలుస్తున్నాయి. తెలుగు భాషే తన ముక్తిపథం అని నమ్మి జీవితాంతం అదే వైపు నడిచిన బూదరాజు రాధాకృష్ణ , సాహిత్యాన్ని మానవీకరించిన సాహితీ వేత్త గానే నిలిచారు. ఆయన రచనలు భాషానురాగులకు ఆదర్శంగా, పాత్రికేయులకు పాఠశాలలా నిలిచాయి. తెలుగు భాషా పట్ల ఆయన కలిగిన భక్తిసజీవంగా శబ్దంలో, వాక్యంలో, వ్యాసంలోఇప్పటికీ స్పందిస్తోంది.

# మారిషస్ దీవిలో తెలుగు దివ్వె

ప్రపంచ దేశాలలో తెలుగు కుటుంబాల మూలాలుగల అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన వారు ఎందరో ఉన్నారు. ఆంధ్రావని నుండి వలస వెళ్ళి, పలు దేశాలలో రాజకీయాలలో రాణిస్తూ వివిధ పదవులు పొందిన, పొందుతున్న వారెందరో ఉన్నారు. అయితే ఒక దేశ రాజకీయాలను ప్రభావితం చేసి, రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగి, ఆ దేశ సర్వోన్నత అధ్యక్ష పదవి పొందడం సామాన్య విషయం కానేకాదు. అలాంటి నేపధ్యం కలిగిన మహోన్నత వ్యక్తి అనిరుధ్ జగన్నాథ్. మారిషస్ దేశానికి పదేళ్ళపాటు అధ్యక్షుడుగా, పద్దెనిమిదేళ్ళ పాటు ప్రధాన మంత్రిగాను పనిచేసిన అరుదైన, అపూర్వమైన, అనితర సాధ్యమైన ఘనత సర్ అనిరుధ్ జగన్నాథ్ కే దక్కింది. మారిషసు ఆఫ్రికా ఆగ్నేయ తీరంలో 2,000 కి.మీ (1,200 మై) దూరంలో ఉంది. 19 ° 58.8 'నుండి 20 ° 31.7' దక్షిణ అక్షాంశం, 57 ° 18.0 'నుండి 57 ° 46.5' తూర్పు రేఖాంశం మధ్య ఉంటుంది. ఇది 65 కి.మీ(40 మై) పొడవు, 45 కి.మీ (30 మై) వెడల్పు ఉంటుంది. ప్రారంభంలో డచ్చి కాలనీ (1630–1710) తరువాత ఫ్రెంచి కాలనీ (1715–1810)గా ఉండి తరువాత బ్రిటిషు కాలనీగా మారి 1968 వరకు బ్రిటిషు ఆధీనంలో ఉండి తరువాత స్వతంత్రం పొందింది. 1835లో బానిసత్వ నిర్మూలన నిర్ణయం జరిగాక, మారిషస్ సమాజం, ఆర్థిక వ్యవస్థ, ప్రజా జీవితాలపై ప్రభావం చూపాక, చాలామంది వ్యవసాయ కూలీలుగా, చెరుకు తోటలో పని చేసేందుకు మారిషస్ కు తీసుకెళ్ల బడినారు. 1834 –1921 మధ్య కాలంలో దాదాపు ఐదు లక్షల మంది ఇలా బ్రతుకు తెరువు కోసం వెళ్లారు. వారు చక్కెర ఎస్టేట్ లలో, కర్మాగారాలలో, రవాణా, నిర్మాణ రంగాలలో పని చేశారు. బ్రిటిష్ ప్రభుత్వానికి సేవలు చేసేందుకు, ఒప్పంద సేవకులుగా పని చేసేందుకు ప్రవేశించిన తొలి దేశం మారిషస్ కావడం గమనార్హం. అలా కుటుంబం 1850లో ఉత్తర ప్రదేశ్ లోని బల్లియా జిల్లాలోని రాస్రా పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని అతిల్పురా గ్రామానికి చెందిన కొందరు మారిషస్ ద్వీపానికి వ్యవసాయ కూలీలుగా వలస వెళ్ళారు. బ్రిటిష్ ప్రభుత్వం చెరకు సాగు కోసం ఓడ ద్వారా తీసుకెళ్లిన వారిలో విదేశీ యాదవ్ ఒకరు. విదేశీ యాదవ్ కార్మికుడి కుమారుడైన అనిరుధ్ జగన్నాథ్1930 మార్చ్ 29న ఒక యాదవ కుటుంబంలో జన్మించారు. అనిరుధ్ జగన్నాథ్ రాజకీయ జీవితం 1963లో ప్రారంభమైంది. తొలిసారిగా 1963లో లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఎన్నికయ్యారు. మారిషస్ స్వాతంత్ర్యానికి సంబంధించిన అంశాలపై చర్చించేందుకు లండన్ వేదికగా 1965లో జరిగిన రాజ్యాంగ సదస్సులో ఆయన పాల్గొన్నారు. 1968లో బ్రిటిషు ఆధీనంనుండి విముక్తి కలిగి స్వతంత్ర దేశంగా గుర్తింపు పొందింది. అనిరుధ్ మిలిటెంట్ సోషలిస్ట్ మూమెంట్ పార్టీని స్థాపించి, మారిషస్ రాజకీయాలలో సుస్థిర స్థానం ఏర్పరచు కున్నారు. మారిషస్ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగి, ఆధునిక మారిషస్ నిర్మాతగా చరిత్రకెక్కారు. అనిరుద్ 1982 నుంచి 2017 మధ్య ఆరుసార్లు మారిషస్ ప్రధాని పదవిని చేపట్టారు. తొలిసారి 1985 నుంచి 1995, తర్వాత 2000 నుంచి 2003, 2014 నుంచి 2017 వరకు ప్రధానిగా ఉన్నారు. 2003 నుంచి 2012 వరకు అధ్యక్షుడిగా పనిచేశారు. 2017లో కుమారుడు ప్రవింద్‌కు మార్గం సుగమం చేస్తూ ఆయన పదవి నుంచి తప్పుకొన్నారు. అలా ప్రస్తుత మారిషస్ ప్రధాని ప్రవీంద్ కుమార్ అనిరుధ్ జగన్నాథ్ కుమారుడే కావడం గమనార్హం. మారిషసు ప్రజలలో బహుళ సంప్రదాయాలు, బహుళ మతాలు, బహుళ సంస్కృతులు, బహుళ భాషలకు చెందిన ప్రజలు ఉన్నారు. ద్వీప దేశ ప్రభుత్వం వెస్ట్ మినిస్టరు పార్లమెంటరీ సిస్టం విధానంలో రూపొందించ బడింది. అక్కడ ఉన్న 12.5 లక్షలకు పైగా జనాభాలో లక్ష మందికి పైగా తెలుగువాళ్లు ఉంటారు. అనిరుధ్ జగన్నాథ్‌కు తమ పూర్వీకుల జన్మభూమి అయిన భారత దేశమంటే అమితమైన ప్రేమాభిమానా లుండేవి. భారత్ – మారిషస్ దేశాల మైత్రీ బంధానికి ఆయన బంగారు బాటలు వేశారు. అనిరుధ్ జగన్నాథ్ నాయకత్వంలో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు 1980 డిసెంబర్ 10వ తేది నుంచి 13వ తేది వరకు మారిషస్‌లోని మోకా నగరంలో మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూటులో ఘనంగా జరిగాయి. ఆశించిన రీతిలో ఆనాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహాసభలకు సరిగా సహకరించ కున్నా, చేయూత అందించక పోయినా, మారిషస్ ప్రభుత్వమే మొత్తం బరువు బాధ్యతలను తలకెత్తుకుని అపూర్వంగా ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించడానికి కారకుడు అనిరుధ్ జగన్నాథ్. మారిషస్‌లో ఏటా జరిగే తెలుగు పండుగలకు, ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాలకు, జాతీయ నాటికల పోటీలకు స్వయంగా హాజరయ్యేవారు. 1981లో మారిషస్ తెలుగు కల్చరల్ ట్రస్టును ఏర్పాటు చేశారు. తెలుగు భవనం నిర్మించడానికి పది ఎకరాల స్థలం కేటాయించారు. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా భక్తుడైన జగన్నాథ్ చాలాసార్లు పుట్టపర్తి వచ్చి వెళ్ళారు. ఆయన నేత్ర చికిత్సకు హైదరాబాద్? లోని ఎల్.వి.ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూటును ఎంపిక చేసుకోవడం విశేషం. భారత ప్రభుత్వం ఆయనకు పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందజేసి, భారత సంతతికి చెందిన ఒక విదేశీ నేతను గౌరవించింది. మారిషస్ దేశానికి పదేళ్ళపాటు అధ్యక్షుడుగా, పద్దెనిమిదేళ్ల పాటు ప్రధాన మంత్రిగా పనిచేసిన సర్ అనిరుధ్ జగన్నాథ్ 2021 జూన్ 3న తమ 91వ ఏట పరమ పదించారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతోనే బాల్యానికి స్వేచ్ఛ

ఇష్టం లేని పనిని వివిధ కారణాల వల్ల బలవంతంగా చేయిస్తూ శ్రమ దోపిడీకి గురి చేయడమే బానిసత్వం. పిల్లలవద్ద బలవంతంగా పని చేయించుకోవడం, బలవంతపు పెళ్ళిళ్ళు, ఇళ్ళల్లో వెట్టి చాకిరి, వ్యవసాయ కూలీలు, పిల్లలను అమ్మడం, ఇటుక బట్టీలు, బలవంతపు పడుపు వృత్తి, పిల్లల అక్రమ రవాణా లాంటి వివిధ రూపాలలో బానిసత్వం కనిపిస్తున్నది. భయ పెట్టీ, హింసించి, మోసగించి, బెదిరించి, వివిధ రకాలుగా శ్రమ దోపిడీ జరగడం అనునిత్యం జరుగుతున్నదే. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి జరిగితే తప్ప పరిష్కారం లేదని విజ్ఞుల భావన. ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విధి లేక బాలకార్మికులు గానే ఉండి పోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కారణాల రీత్యా బడికి వెళ్లలేక మరికొందరు బాలలు తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడిపడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్థోమత లేక ఎందరో పేద తల్లిదండ్రులు గత్యంతరం లేని స్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హెూటళ్లు, కిరాణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పను లకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధ రంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించు కుంటున్నా, వారికి విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం. యజమానులు చెప్పిందే చట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మికశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ – ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని భారత రాజ్యాంగం లోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసి పిల్లల బంగారు కలలు చెదిరి పోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల చేత పని చేయించుకునే యాజమాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించకపోవడం ఆక్షేపణీయం. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజ్యాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగజేస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించు కోవడం అపరా ధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాల లోపు పిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని, శక్తికి మించిన పనులలో నియమించ రాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియ మించడం నిషేధించాలని రాజ్యాంగం ఆదేశించింది. 1959 నవంబర్ 20న బాలల హక్కుల ప్రకటనను ఐరాస సర్వసభ్య సభ రూపొందించిన సందర్భంగా బాలల దినోత్సవాన్ని ప్రపంచ మంతటా జరుపుకోవాలని నిర్ణయించారు.1989లో పిల్లల హక్కులపై నవంబర్ 14న ఓ బిల్లును ఐరాస ఆమోదించింది. ఈ బిల్లును ఆమోదిస్తూ 191 దేశాలు సంతకాలు పెట్టాయి కూడా. బాలల హక్కుల సంబంధిత కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా చాలామంది పిల్లలు బాల కార్మికులు గానే మిగిలి పోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలి పోతున్నది. ప్రపంచ బాలకార్మి కుల్లో మూడవ వంతు మంది మన దేశంలోనే ఉన్నారని ఒక అంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. 5 నుండి 15 సంవత్సరాలలోపు వయసు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు. పాఠశాలలో నమోదు కాని, మధ్యలో మాని వేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవ త్సరం నవంబర్ 24 నుండి 29వరకూ బడి బయట ఉన్న పిల్లలనందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఏటా ఆ కార్యక్ర మాన్ని అమలు చేస్తునే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించ డానికి, నిర్బంధ ప్రాథ మిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవ గాహన కలిగించాలి. బాలకార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధార పడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి.

# సంక్షోభాల్లో పిల్లలు బలవుతున్నారా !

యుద్ధాలు, సంక్షోభాల విష వలయంలో ప్రపంచ మానవాళి చిక్కుకొని సతమతం అవుతున్నది. యుద్ధాలతో అందమైన సహజ ప్రకృతి క్షణాల్లో శ్మశాన వాటికలుగా మారుతున్నాయి. యుద్ధాలు, సంక్షోభాలతో ప్రపంచ మానవాళి గాయపడడం, ప్రాణాలు కోల్పోవడం, ఆస్తి నష్టాలు, ఆర్థికంగా చితికి పోవడం, పర్యావరణ కాలుష్య కోరల్లో చిక్కుకొని పోవడం, అమాయక పిల్లలు సహితం ప్రాణాలు కోల్పోవడం లేదా గాయపడడం, పాఠశాలలు మూత పడడం, ఆరోగ్య సంరక్షణకు విఘాతం కలగం జరుగుతోంది. 2023లో ప్రపంచ నలుమూలల జరిగిన లాండ్‌మైన్స్, విస్ఫోట ఆయుధాలు పేలడంతో 11,649 మంది పిల్లలు మాత్రమే చనిపోవడం లేదా అంగవైకల్యాన్ని పొందడం జరిగింది. కాంగో, సొమాలియా, నైజీరియా లాంటి దేశాల్లో 8,655 మంది పిల్లలు సంక్షోభ వ్యవస్థలో వినియోగించబడడం, 4,356 మంది పిల్లలు బలవంతంగా అపహరించబడడం జరిగింది. అఫ్ఘనిస్థాన్, మియన్మార్, సూడాన్ లాంటి దేశాల సంక్షోభాల్లో 1,470 మంది పిల్లలు లౌంగిక వేధింపులకు గురి కావడం, 5,205 మంది మానవీయ సేవలకు దూరం కావడం జరిగింది. 2021 – 23 మధ్య వివిధ సంక్షోభాల్లో 1,650 పాఠశాలలు/ఆరోగ్య కేంద్రాలు ధ్వంసం కావడం జరిగి పిల్లలు చదువులకు దూరం కావడంతో పాటు అనారోగ్యాలను మోయడం జరిగింది. 1982లో లెబనాన్ – పాలస్తీనా యుద్ధంలో అమఆయక పిల్లలు ఆహుతి కావడాన్ని తీవ్రంగా భావించిన ఐరాస ప్రతి ఏట 04 జూన్‌న "దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం" లేదా "ఇంటర్నేషనల్ జే ఆఫ్ ఇన్నోసెంట్ చిల్డ్రన్ విక్టిమ్స్ ఆఫ్ అగ్రెషన్" పాటించాలని సభ్య దేశాలకు సూచించడం జరిగింది. యుద్ధాలు, సంక్షోభాలు జరిగినపుడు అమాయక పిల్లలు శారీరక, మానసిక, భావోద్వేగ దురలవాట్ల గుప్పిట్లో చిక్కుతున్నారు. తాజా వివరాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 536 మిలియన్ల పిల్లలు సంక్షోభ ప్రదేశాల్లో దుర్భర జీవితం గడపడం లేదా ప్రాణాలు కోల్పోయే అంచున నిలబడడం జరుగుతున్నది. దాదాపు 50 మిలియన్ల పిల్లలు ఇండ్లను కోల్పోయి శిబిరాల్లో గడుపుతుండడం, 200 మిలియన్ల పిల్లలు లౌంగిక హింసకు లోనవుతున్నారు. పాకిస్థాన్, ఈజిప్ట్, మొజాంబిక్, వియత్నామ్, అర్జెంటీనా, రష్యా, నైజీరియా, ఇండోనేషియా లాంటి దేశాల్లో పిల్లల భవిష్యత్తు అగమ్యగోచర దుస్థితికి చేరింది. దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం–2025 ఇతివృత్తంగా "శారీరక, మానసిక, భావోద్వేగ వేధింపుల బాధిత పిల్లల బాధను అర్థం చేసుకుందాం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. నేడు ఉక్రెయిన్ – రష్యా, ఇజ్రాయిల్ – పాలస్తీనా మధ్య భీకర పోరు జరుగుతోంది. 24 ఫిబ్రవరి 2022న ప్రారంభమైన ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఏళ్ల తరబడి కొనసాగుతూ నేటికీ భీకరం స్థాయిలో కొనసాగుతున్నది. ఈ యుద్ధంలో రష్యాలో 2,23,000 మంది గాయపడడంతో పాటు అందులో 43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. ఉక్రెయిన్ పక్షాన 1,31,000 గాయపడడంతో పాటు అందులో 17,500 మంది మరణించడం జరిగింది. ఈ యుద్ధంలో 2,520 మంది పిల్లలు గాయపడడంతో పాటు అందులో 669 మంది అమాయక పిల్లలు మరణించారు. దీనికి తోడుగా ఉక్రెయిన్‌లో 1,600 పాఠశాలలు, 786 వైద్య కేంద్రాలు ధ్వంసం అయ్యాయి. దాదాపు 44 శాతం మంది పిల్లలు చదువులకు దూరంగా, ఆకలి చావుల మధ్య తాత్కాలిక శరణార్థి శిబిరాల్లో కాలం గడుపుతున్నారు. గాజాపై ఇజ్రాయిల్ దాడుల్లో దాదాపు 50,000 మంది పిల్లలు గాయపడడం లేదా మరణించడం జరిగింది. నేడు ఉక్రెయిన్, పాలస్తీనాల్లో ప్రజలు, ముఖ్యంగా పిల్లలు చావు నోట్‌లో తలపెట్టి కాలం గడపడం చూస్తున్నాం. యుద్ధాల్లో మానవీయత మంట గలుస్తోంది. యుద్ధ ప్రదేశాలు, సంక్షోభ ప్రాంతాల్లో మానవ హక్కులు మంటగలవడంతో పాటు పిల్లల నిండు నూరేళ్ల జీవితాలు చిన్నతనంలోనే చితికి పోతున్నాయి. పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు ధ్వంసం కావడంతో పిల్లల చదువులకు విఘాతం కలగడం, ఆరోగ్య కేంద్రాలు కొరవడడంతో రోగాల పాలు కావడం జరుగుతోంది. ఈ ప్రదేశాల పిల్లలను కాపాడడం, విద్య అవకాశాలు కొనసాగించడం, మరణాలకు అడ్డుకట్ట వేయడం, అంగవైకల్యం పొందడాన్ని నిరోధించడం, లౌంగిక హింసకు దూరంగా తగు చర్యలు తీసుకోవడం, అపహరించడాన్ని నిరోధించడం లాంటి చర్యలను తీసుకోవాలి, లేత పిల్లల భవిష్యత్తుకు ఉజ్వల బాటలు వేయాలి.

# రామ్మోహననాయుడికి ప్రమోషన్...

శ్రీకాకుళం, జూన్ 3, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు పార్టీలోనూ ప్రాధాన్యత కల్పించాలని నిర్ణయించినట్లు తెలిసింది. నిజానికి మహానాడులో నారా లోకేశ్ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తారని అనుకున్నారు. కానీ మహానాడులో అది జరగలేదు. లోకేశ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలన్న డిమాండ్ చాలా రోజుల నుంచి వినిపిస్తుంది. సీనియర్ నేతల నుంచి జూనియర్ నేతల వరకూ నారా లోకేశ్ కు కీలకమైన పదవి అప్పగించాలని డిమాండ్ వినిపించినా చంద్రబాబు నాయుడు మాత్రం ఆ ప్రతిపాదనను తాత్కాలికంగా పక్కన పెట్టారు. అయితే కేవలం మహానాడులో నారా లోకేశ్ ఒక్కరికే పదోన్నతి కల్పిస్తే తప్పుడు సంకేతాలు వెళతాయని భావించి చంద్రబాబు వెనక్కు తగ్గి ఉండవచ్చన్న భావన అందరిలోనూ వ్యక్తమవుతుంది. నారా లోకేశ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ ఇవ్వడం చిటికెలో పని. ఎవరూ అభ్యంతరం చెప్పరు. ఎందుకంటే ఇప్పటికే నారా లోకేశ్ పార్టీలో కీలక నేతగా ఎస్టాబ్లిష్ అయ్యారు. నారా లోకేశ్ కు పదవి ఇవ్వడంలో ఎలాంటి ఇబ్బందులు లేవు. టీడీపీలో వారసత్వ రాజకీయాలు మాత్రమే కాకుండా యువగళం పాదయాత్రతో పార్టీని మరోసారి అధికారంలోకి తేవడంలోనూ లోకేశ్ పాత్రను కాదనలేం. అయితే ఇదే సమయంలో లోకేశ్ ఒక్కరికే పదోన్నతి కల్పిస్తే బాగుండదని భావించి చంద్రబాబు వెనక్కు తగ్గినట్లు పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. ఈ మేరకు ముందుగా లోకేశ్ టీంను రెడీ చేసి తర్వాత ఆయనను వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేయాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నట్లుంది. ముఖ్యంగా కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుకు ముందుగా పదోన్నతి కల్పించాలని చంద్రబాబు నిర్ణయించినట్లు తెలిసింది. ఆయనకు పార్టీలో కీలకమైన బాధ్యతలను అప్పగించి తర్వాత లోకేశ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. పొలిటి? బ్యూరోలో కూడా సమూలమైన మార్పులు చేపట్టడంలో భాగంగా రామ్మోహన్ నాయుడును పొలిట్ బ్యూరోలోకి తీసుకునే అవకాశముందని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. అందుకే లోకేశ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇచ్చే దాని కంటే ముందు రామ్మోహన్ నాయుడుకు ప్రమోషన్ కల్పించాలని చంద్రబాబు భావిస్తున్నారని తెలిసింది. పొలిట్ బ్యూరోలోకి తీసుకోవడమే కాకుండా పార్టీలో కూడా కీలకమైన పదవి ఇస్తారంటున్నారు. ఆయనకు పదవి ఇస్తే ఇన్ని సమస్యలా? మహానాడు ఏర్పాట్లను... మహానాడు మూడు రోజుల ఏర్పాట్లను కూడా కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు దగ్గరుండి పర్యవేక్షించడం, ఆయనకే ఈ బాధ్యతలను అప్పగించడం, మహానాడు సూపర్ సక్సెస్ కావడంతో ఇక నాయుడుగారి అబ్బాయికి పదోన్నతి గ్యారంటీ అని అంటున్నారు. గత ఎన్నికలకు ముందే రామ్మోహన్ నాయుడును అసెంబ్లీకి పోటీ చేయించాలనుకున్నా, అచ్చెన్నాయుడు రూపంలో కొంత అడ్డంకి ఏర్పడింది. ఈసారి రామ్మోహన్ నాయుడును శాసనసభకు పోటీ చేయించి లోకేశ్ కు చేదోడు వాదోడుగా ఉండేలా చూడాలని కూడా చంద్రబాబు డిసైడ్ అయినట్లు పార్టీలో పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. అందుకు తగినట్లుగా కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుకు చంంద్రబాబు ఇస్తున్న ప్రయారిటీ కూడా అలాగే కనపడుతుంది.

# 3,673 కోట్లతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణం

విజయవాడ, జూన్ 3,అమరావతిలో పరిపాలనా భవనాల నిర్మాణానికి మార్గం సుగమమైంది. రూ. 3,673 కోట్ల అంచనా వ్యయంతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణానికి సంబంధించి ఎల్-1 టెండర్లను ఖరారు చేసినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పరిపాలనా భవనాల నిర్మాణానికి మార్గం సుగమమైంది. రూ. 3,673 కోట్ల అంచనా వ్యయంతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణానికి సంబంధించి ఎల్-1 టెండర్లను ఖరారు చేసినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 48వ సీఆర్డీఏ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

జీఏడీ టవర్: రూ. 882 కోట్లతో నిర్మించే ఈ టవర్‌ను ఎన్.సి.సి. దక్కించుకుంది.

హెచ్.ఓ.డి. టవర్-1 & 2: రూ. 1,487 కోట్లతో నిర్మించే ఈ టవర్ల బాధ్యతను షాపూర్జీ అండ్ పల్లంజీ సంస్థకు అప్పగించారు.

హెచ్.ఓ.డి. టవర్-3 & 4: రూ. 1,304 కోట్లతో నిర్మించే ఈ టవర్ల నిర్మాణాన్ని ఎల్ అండ్ టి కంపెనీ చేపడుతుంది.

ఈ కంపెనీలు త్వరలోనే నిర్మాణ పనులను ప్రారంభిస్తాయని మంత్రి నారాయణ చెప్పారు. ప్రజల సౌలభ్యం కోసం, పరిపాలన అంతా ఒకే చోట జరిగేలా ఈ ఐదు టవర్లను నిర్మిస్తున్నారు. 2014?19 మధ్య రూపొందించిన డిజైన్ల ప్రకారమే ఈ టవర్ల పనులు కొనసాగుతాయి.

రెండో దశ ల్యాండ్ పూలింగ్: 40 వేల ఎకరాలకు సన్నాహాలు

అమరావతి అభివృద్ధిలో భాగంగా రెండో దశ ల్యాండ్ పూలింగ్‌కు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. దాదాపు 40,000 ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

భూమి అవసరం దేనికి?

హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం తరహాలో అమరావతిలో 5,000 ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం.

2,500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీస్.

మరో 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ క్రీడా నగరం.

మొత్తంగా, ఈ ప్రాజెక్టులకు సుమారు 10,000 ఎకరాల భూమి అవసరమని మంత్రి తెలిపారు. భూసేకరణ లేదా ల్యాండ్ పూలింగ్ ద్వారా భూమి సేకరించాలా అనే దానిపై గ్రామసభలు నిర్వహిస్తున్నారు. రైతులు ల్యాండ్ పూలింగ్‌కే మొగ్గు చూపుతున్నారని, ఇప్పటికే దాదాపు 36,000 ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇచ్చేందుకు ముందుకు వచ్చారని మంత్రి వెల్లడించారు.ప్రస్తుతం అమల్లో ఉన్న ల్యాండ్ పూలింగ్ చట్టం ప్రకారం 217 చ.కి.మీ.కే అనుమతి ఉంది. ఈ పరిధిని మరింత పెంచేందుకు అథారిటీ సమావేశంలో ఆమోదం లభించింది విద్య, ఆరోగ్య సంస్థల రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపుపై కూడా ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.రానున్న మూడు సంవత్సరాల్లో అమరావతి కోర్ క్యాపిటల్ ప్రాంతంలోని అన్ని నిర్మాణాలను పూర్తి చేస్తామని, రెండో దశ ల్యాండ్ పూలింగ్‌ను కూడా పూర్తి చేసి అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# నాగబాబుకు అడగడుగునా అడ్డంకులు



విజయవాడ, జూన్ 3, జనసేన ఎమ్మెల్సీ నాగబాబుకు మంత్రి పదవి విషయంలో పవన్ కల్యాణ్ పునరాలోచనలో పడినట్లు కనపిస్తుంది. నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వడం వల్ల అనేక సమస్యలు తలెత్తే అవకాశముందని భావిస్తున్నారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు కేబినెట్ లో జనసేన నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నారు. పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ లు ఉన్నారు. అందులో నాదెండ్ల మనోహర్ మినహాయిస్తే మిగిలిన ఇద్దరు కాపు సామాజికవర్గానికి చెందిన వారు. ?ప్పుడు నాగబాబుకు కూడా పదవి ఇస్తే నలుగురిలో ముగ్గురు కాపు సామాజికవర్గానికి చెందిన వారికి మంత్రి పదవులు ఇచ్చినట్లవుతుంది. అది పార్టీకి కొంత ఇబ్బందిగా మారుతుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. జనసేన అంటే ఒకే సామాజికవర్గానికి చెందిన పార్టీగా ముద్రపడటం ఇష్టంలేని పవన్ కల్యాణ్ నాగబాబు కు మంత్రి పదవి విషయంలో కొంత ఆలోచనలో పడినట్లు తెలిసింది. మరొకవైపు కాపు సామాజికవర్గానికి చెందిన ఇద్దరికి టీడీపీ కూడా మంత్రి పదవులు ఇచ్చింది. పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు కూడా కేబినెట్ లో ఉండటంతో ఎక్కువ మంది కాపులకు కేబినెట్ లో అవకాశం ఇచ్చినట్లవుతుందన్న భావన కలుగుతుందని చంద్రబాబు నాయుడు కూడా పవన్ తో చెప్పినట్లు తెలిసింది. చంద్రబాబు కేబినెట్ లో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. జూన్ నెలలో ప్రమాణ స్వీకారం చేసినప్పుడు ఒక్క పదవిని ఖాళీగా ఉంచారు. వంగవీటి రాధాను ఎమ్మెల్సీగా ఎంపిక చేయకపోవడానికి కూడా అదే కారణమని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో నాగబాబును కేబినెట్ లోకి తీసుకుంటే ఇంకా ఇబ్బందులు ఏర్పడతాయని, ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు తెలిసింది. పార్టీ కోసం కష్టపడిన నాగబాబుకు ముందు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని అనుకున్నప్పటికీ ఇలాంటి డిస్కషన్స్ వల్ల పార్టీకి నష్టం చేకూరుతుందని, జనసేనను ఒక సామాజికవర్గానికి కట్టే ప్రయత్నం తామే చేసుకున్నట్లవుతుందని పవన్ కూడా నిర్ణయానికి వచ్చినట్లు కనపడుతుంది. అందుకే ఎమ్మెల్సీతో సరిపెడుతున్నారు. ముందుగా నాగబాబును రాజ్యసభకు పంపాలని అనుకున్నా, జనసేన తరుపున లింగమనేనిని పంపాలని నిర్ణయించడంతో నాగబాబును ఎమ్మెల్సీగా ఎంపిక చేశారంటున్నారు. చంద్రబాబు స్ట్రాటజీ ఇది ముందుకు వెళ్లడంపై... ఇప్పటివరకూ అందుతున్న సమాచారాన్ని బట్టి మంత్రి వర్గ విస్తరణ జూన్ 12వ తేదీ న గాని, తర్వాత గాని ఉండకపోవచ్చని టాక్ బాగా వినపడుతుంది. విస్తరణ నాగబాబు కోసమే పెట్టారన్న అభిప్రాయం కూడా ప్రజల్లో కలుగుతుందని, నాగబాబును తాము మంత్రిపదవిలోకి తీసుకుంటే బీసీలతో పాటు మిగిలిన సామాజికవర్గాల్లో కూడా ఆలోచన బయలుదేరి పార్టీని దూరం పెట్టే అవకాశముందని భావించి పవన్ కల్యాణ్ ఆలోచనలో పడినట్లు చెబుతున్నారు. అయితే పవన్ కల్యాణ్ ఒకసారి నిర్ణయం తీసుకున్నారంటే వెనక్కు తగ్గరు. మరి నాగబాబు విషయంలో ఇన్నిసమస్యలు వచ్చి పడతాయని తెలిసినా పవన్ ముందుకు వెళతారా? లేదా? అన్నది మరో పది రోజుల్లో తెలియనుంది.

# జగన్ లో ఎంత మార్పొ...



గుంటూరు, జూన్ 3, వైసీపీ అధినేత జగన్ లో చాలా మార్పు వచ్చినట్లు కనిపిస్తుంది. కార్యకర్తల ఇంటికి నేరుగా వెళ్లడం చూస్తుంటే ఆయనలో వచ్చిన మార్పునకు నిదర్శనమనే చెప్పాలి. గత కొంత కాలంగా వైసీపీ అధినేత జగన్ తాను కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, ఈసారి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. గత ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలను పట్టించుకోలేదని జగన్ అంగీకరించారు. కేవలం వాలంటీర్ల మీద ఆధారపడటమే తాను చేసిన తప్పు అని కూడా అంతర్గత సమావేశాల్లో అంగీకరించారు. ఈసారి అధికారంలోకి రావడం ఖాయమని వచ్చిన తర్వాత కార్యకర్తల సంక్షేమమే తాను ప్రాధాన్యత ఇస్తానని పదే పదే చెప్పుకుంటూ వస్తున్నారు. ఐదేళ్ల పాటు క్యాడర్ సంగతి మర్చిపోయిన జగన్ ఇప్పుడు ఓటమి తర్వాత అసలు విషయం తెలిసి వచ్చింది. కార్యకర్తలు అలా తనంటే పడి ఉంటారులే అని భావించారు. తనపై ఉన్న క్రేజ్ చెక్కు చెదరదని నమ్మారు. కార్యకర్తల సంక్షేమాన్ని విస్మరించి ఎంత పెద్ద తప్పు చేశానన్నది జగన్ కు అర్థమయ్యే లోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ప్రాణాలకు తెగించి పార్టీ కోసం నిలబడి, జెండాను వదలిపెట్టకుండా నిలబడే కార్యకర్తలను విస్మరిస్తే ఏం జరుగుతుందో జగన్ కు రుచి చూసిన తర్వాత కానీ అస్సలు విషయం బోధపడలేదు. ఎమ్మెల్యేలకు కూడా ఫ్రీ హ్యాండ్ ఇవ్వకపోవడంతో వారు కూడా కార్యకర్తలకు అండగా నిలబడలేకపోవడంతో పార్టీకి మరింత డ్యామేజీ జరిగింది..అందుకే జగన్ తరచూ ఈ మధ్య సమావేశాల్లో జగన్ 2.ా లో కార్యకర్తలకు పెద్దపీట వీస్తానని పదే పదే చెబుతున్నారు. ఈసారి అధికారంలోకి వచ్చినా కార్యకర్తల చేయి తాను వదిలిపెట్టబోనని హామీ ఇస్తున్నారు. అందుకే ఇప్పుడు కార్యకర్తల ఇంటి బాట పట్టారు. ఇప్పటి వరకూ జగన్ నేతల ఇళ్లకే పరిమితమయ్యారు. వారి వివాహాలు, విషాద సమయంలో పరామర్శలకు మాత్రమే వెళుతున్నారు. కానీ జగన్ లో మార్పు వచ్చిందని చెప్పడానికి నేరుగా కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించాలని నిర్ణయించుకున్నారు. తద్వారా కార్యకర్తలలో మరింత విశ్వాసాన్ని పెంచి వచ్చే ఎన్నికలకు మాత్రమే కాకుండా ప్రతి పార్టీ కార్యక్రమం విజయవంతం అయ్యేలా వారు కృషి చేస్తారని నమ్ముతున్నారు.ఇటీవల పోలీసు దాడిలో గాయపడిన జాన్ విక్టర్ కుటుంబీకులను పరామర్శించారు. వారికి తాము అండగా నిలుస్తామన్న భరోసా ఇచ్చారు. ఇక జూన్ 3వ తేదీన పోలీసు వేధింపులతో ఆత్మహత్యకు పాల్పడిన కార్యకర్త నాగ మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు. రెంటపాళ్ల ఉప సర్పంచ్ పోలీసు వేధింపులకు తాళలేక ఆత్మహత్య చేసుకోవడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇవ్వనున్నారు. అలాగే గ్రామంలో నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని కూడా ఆవిష్కరించనున్నారు. ఈ చర్యల ద్వారా తాను కార్యకర్తలకు అందుబాటులో ఉన్నానన్న సంకేతాలను క్యాడర్ లోకి బలంగా పంపనున్నారు.

# నకిలీ విత్తనాలు ముంచేస్తున్నాయి...

ఏలూరు, జూన్ 3,నకిలీ విత్తనాల వల్ల పంటలు సరిగా పండవు. తెగుళ్లు, వ్యాధులు ప్రబలడానికి దోహదపడుతుంది. ఫలితంగా, రైతులు తమ పెట్టుబడులు, అప్పుల భారాన్ని మోస్తూ, తీవ్ర నష్టాలకు గురవుతున్నారు. కల్తీ, నకిలీ విత్తనాలు అరికట్టడానికి సమగ్ర కార్యాచరణ అవసరం.

నకిలీ విత్తనాల వల్ల పంట తెగుళ్లకు గురవుతుంది. దిగుబడి తగ్గుతుందితెలంగాణతో సహా అనేక రాష్ట్రాలు, కల్తీ విత్తనాల బెడదను ఎదుర్కొంటున్నాయి. ఇది కేవలం వ్యవసాయ ఉత్పత్తిని దెబ్బతీయడం కాదు. అంతకుమించి రైతుల జీవనోపాధిని తీవ్రంగా ప్రభావితం చేస్తూ, వారి ఆశలను చెదరగొడుతోంది. రుతుపవనాలు ఆశలు చిగురింపజేసే వేళ, నకిలీ విత్తనాల వ్యాప్తి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా వ్యవసాయ రంగానికి తీరని నష్టాన్ని కలిగిస్తోంది.నకిలీ విత్తనాల సమస్య లోతుగా పాతుకుపోయింది. రైతులు, మెరుగైన దిగుబడుల ఆకాంక్షతో, లేదా తక్కువ ధరలకు ఆశపడి, మోసపూరిత వ్యాపారుల వలలో పడుతున్నారు. ఈ విత్తనాలు నాణ్యతలేనివి కావడంతో, పంటలు సరిగా పండవు. దిగుబడి గణనీయంగా తగ్గుతుంది. తెగుళ్లు, వ్యాధులు ప్రబలడానికి దోహదపడుతుంది. ఫలితంగా, రైతులు తమ పెట్టుబడులు, అప్పుల భారాన్ని మోస్తూ, తీవ్ర నష్టాలకు గురవుతున్నారు.ఈ సమస్యను అరికట్టేందుకు, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. ఉదాహరణకు, తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి నకిలీ విత్తన విక్రేతలపై ఉక్కుపాదం మోపాలని, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని కూడా ఉపయోగించాలని ఆదేశించడం, సమస్య తీవ్రతను తెలియజేస్తుంది. ఈ చర్యలు ప్రశంసనీయం అయినప్పటికీ, రాష్ట్రాల స్థాయిలో మరింత సమగ్రమైన, నిరంతర, బహుముఖ న్యాయపరమైన కార్యాచరణ అవసరంరాష్ట్రాలు తమ సొంత విత్తన చట్టాలను రూపొందించాలని ఆకాంక్షిస్తున్నప్పటికీ, ప్రస్తుత కేంద్ర విత్తన చట్టం 1966 పరిమితులు గణనీయమైన సవాళ్లను సృష్టిస్తున్నాయి. ఈ కేంద్ర చట్టం కింద నేరాలకు విధించే శిక్షలు చాలా తక్కువగా (మొదటి నేరానికి ?500 జరిమానా) ఉండటం, అక్రమ వ్యాపారులకు స్వేచ్ఛనిస్తోంది. రాష్ట్రాలు తమ సొంత చట్టాలను తీసుకురావడాన్ని కేంద్రం నిలిపివేయమని సూచించడం కేంద్ర చట్టానికి సవరణలు పెండింగ్‌లో ఉన్నందున, ఒక నియంత్రణపరమైన గందరగోళాన్ని సృష్టిస్తుంది.తెలంగాణ 2017లో తన సొంత చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నించింది, అది కూడా ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొంది. ఈ అధికార పరిధికి సంబంధించిన గందరగోళం రాష్ట్రాలు తమకు తగిన కఠినమైన శిక్షలను విధించకుండా, స్థానిక సమస్యలను పరిష్కరించడానికి అనుకూలమైన నిబంధనలను అమలు చేయకుండా నిరోధిస్తుంది. అందువల్ల, మరింత కఠినమైన కేంద్ర చట్టం లేదా రాష్ట్రాలకు తమ సొంత కఠినమైన నిబంధనలను, రైతుల కోసం త్వరితగతిన న్యాయ సహాయాన్ని అందించడానికి అధికారం ఇవ్వడం అత్యవసరం.ఈ అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమష్టి సహకార ప్రయత్నం అవసరం, ప్రతి శాఖకు నిర్దిష్ట కీలక బాధ్యతలు ఉన్నాయి. వ్యవసాయ శాఖ ఈ పోరాటంలో అగ్రస్థానంలో నిలుస్తుంది. మార్కెట్‌లో విక్రయించే అన్ని విత్తనాలకు కఠినమైన పరీక్షలు ధృవీకరణ ప్రక్రియలను అమలు చేయాలి. తెలంగాణ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వంటి సంస్థల నాణ్యత నియంత్రణ విభాగాలు ప్రయోగశాలల సామర్థ్యాన్ని గణనీయంగా పెంచాలి. లైసెన్స్ పొందిన డీలర్లు మాత్రమే విత్తనాలను విక్రయించేలా చూసుకోవాలి. వారి స్టాక్‌లను ప్రామాణికత నాణ్యత కోసం క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, నిజమైన విత్తనాలను గుర్తించడం, గుర్తింపు పొందిన డీలర్ల నుండి కొనుగోలు చేయడం, బిల్లులు అడగడం విత్తన ప్యాకెట్లను సాక్ష్యంగా ఉంచుకోవడం గురించి రైతులకు అవగాహన కల్పించడానికి విస్తృతమైన నిరంతర కార్యక్రమాలను నిర్వహించాలి. వ్యవసాయ పోలీసు సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలను నియమించి, విత్తన రిటైల్ అవుట్‌లెట్లు వ్యక్తిగత విక్రేతలను పర్యవేక్షించాలి, ఉల్లంఘనలపై తక్షణమే చర్య తీసుకోవాలి. తయారీదారుల నుండి రైతుల వరకు విత్తనాల మూలాన్ని కదలికను ట్రాక్ చేయడానికి వ్యవస్థలను అమలు చేయాలి, ఉదాహరణకు బ్లాక్‌చెయిన్ వంటి సాంకేతికతను ఉపయోగించుకోవచ్చు.రెవెన్యూ శాఖ విత్తన నాణ్యతలో ప్రత్యక్షంగా పాల్గొనకపోయినా, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ల ద్వారా కీలకమైన సహాయక పాత్ర పోషిస్తుంది. జిల్లా కలెక్టర్లు, పరిపాలనా అధిపతులుగా, వ్యవసాయ పోలీసు శాఖల మధ్య ప్రయత్నాలను సమన్వయం చేయడంలో, సంయుక్త టాస్క్‌ఫోర్స్‌లు సమర్థవంతంగా పనిచేసేలా చూడటంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన ఆదేశాలను కార్యరూపం దాల్చడంలో కీలక పాత్ర పోషిస్తారు.ఖచ్చితమైన భూ రికార్డులు రైతు డేటాబేస్‌లను నిర్వహించడం వల్ల ప్రభావానికి గురయ్యే ప్రాంతాలను గుర్తించి, అవగాహన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా లక్ష్యంగా చేసుకోవచ్చు. నేరస్థులపై ఖఆ చట్టం వంటి చట్టాలను అమలు చేయడంలో, చట్ట అమలు సంస్థలతో సమన్వయం చేసుకోవడం ద్వారా న్యాయ ప్రక్రియను సులభతరం చేయాలి.పోలీసు శాఖ అక్రమ వ్యాపారంపై చర్యలు అమలు చేసే విభాగం. నకిలీ విత్తనాలు రాష్ట్ర సరిహద్దుల గుండా అక్రమంగా రవాణా అవుతున్నట్లు నివేదికలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్రల నుండి ఇలాంటి ప్రవాహాన్ని నిరోధించడానికి రాష్ట్ర సరిహద్దుల్లో నిఘాను పెంచాలి. అంతర్-రాష్ట్ర అక్రమ రవాణా నెట్‌వర్క్‌లను ఛేదించడానికి ఇతర రాష్ట్రాల పోలీసు విభాగాలతో సమన్వయం అవసరం. కేసులు త్వరగా నమోదు అయ్యేలా చూసుకోవాలి దర్యాప్తులు సమగ్రంగా జరిగి, నేరాలకు శిక్షలు పడేలా చూడాలి.నకిలీ విత్తనాలను ఎలా అరికట్టాలిజైలు శిక్ష గణనీయమైన జరిమానాలతో సహా కఠినమైన శిక్షలను విధించడానికి కేంద్ర విత్తన చట్టానికి తక్షణ సవరణల కోసం రాష్ట్రాలు ఒత్తిడి చేయాలి, లేదా రాష్ట్రాలకు సమర్థవంతంగా చట్టాలు చేయడానికి మరింత స్వయంప్రతిపత్తి కల్పించాలి. వ్యవస్థాపరమైన చట్టపరమైన సంస్కరణలు అత్యవసరం. విత్తన ధృవీకరణను తప్పనిసరి పారదర్శక ప్రక్రియగా మార్చాలి. స్పష్టమైన లేబుల్స్, ఖీఖీ కోడ్‌లు ఉండాలి. వీటి ద్వారా ధృవీకరణ వివరాలు, విత్తన మూలం, నాణ్యత హామీని తనిఖీ చేయడానికి వీలు కల్పించాలి.తయారీదారుల నుండి రైతుల వరకు విత్తన విక్రయాలను ట్రాక్ చేయడానికి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను అమలు చేయాలి. ఇది అన్ని విత్తన లావాదేవీలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు, ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని కలిగి ఉండాలి. ప్రతి విత్తన ప్యాకెట్‌పై ప్రత్యేక ఖీఖీ కోడ్ ఉండాలి, దీనిని స్కాన్ చేయడం ద్వారా రైతులు విత్తనం యొక్క పూర్తి సమాచారం (తయారీదారు, బ్యాచ్ నంబర్, ధృవీకరణ, గడువు తేదీ) పొందగలిగేలా చేయాలి. స్థానిక భాషలో, మీడియా, రైతు ఉత్పత్తి సంస్థలు ఉపయోగించి విస్తృతమైన, ఏడాది పొడవునా అవగాహన కార్యక్రమాలను ప్రారంభించాలి. నిజమైన విత్తనాలను ఎలా గుర్తించాలి, లేబుల్‌లను ఎలా చదవాలి, కొనుగోలు రసీదులు ఖాళీ ప్యాకెట్‌లను కలిగి ఉండటం యొక్క ప్రాముఖ్యత గురించి రైతులకు అవగాహన కల్పించాలి. ఖీఖీ కోడ్‌లను ఉపయోగించి విత్తనాల ప్రామాణికతను ఎలా తనిఖీ చేయాలో వారికి శిక్షణ ఇవ్వాలి. అనుమానాస్పద కార్యకలాపాలను నివేదించడానికి అంకితమైన హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేయాలి.జిల్లా, మండల స్థాయిలో వ్యవసాయ, పోలీసు రెవెన్యూ అధికారులతో కూడిన ఉమ్మడి టాస్క్‌ఫోర్స్‌లను శాశ్వతంగా ఏర్పాటు చేయాలి. వారికి స్పష్టమైన ఆదేశాలు జవాబుదారీతనాన్ని ఇవ్వాలి. సీనియర్ అధికారులచే క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహించడం చాలా ముఖ్యం. గ్రామ స్థాయి కమిటీలు, రైతు సంఘాలను విత్తన నాణ్యతను పర్యవేక్షించడంలో అక్రమాలను నివేదించడంలో భాగస్వామ్యం చేయాలి. రైతులు ప్రభుత్వ ఏజెన్సీల మధ్య నమ్మకాన్ని పెంపొందించాలి. అధిక-నాణ్యత, నాణ్యమైన విత్తనాల నిరంతర లభ్యతను నిర్ధారించడానికి చట్టబద్ధమైన విత్తన కంపెనీలకు ప్రోత్సాహకాలు మద్దతును అందించాలి, తద్వారా చౌకైన, నకిలీ ప్రత్యామ్నాయాలకు డిమాండ్‌ను తగ్గించవచ్చు. నకిలీ కల్తీ విత్తనాలకు వ్యతిరేకంగా పోరాటం రాష్ట్రాల వ్యవసాయ భవిష్యత్తు కోసం చేసే పోరాటం. దీనికి అచంచలమైన నిబద్ధత, అంతర్- విభాగాల సహకారం, రైతుల నుండి చురుకైన భాగస్వామ్యం అవసరం. అప్పుడే రాష్ట్రాలలో నాటిన ప్రతి విత్తనం రైతు ఆశలకు ప్రతీకగా నిలుస్తుంది, మోసానికి తావుండదు.

## బాలిక పట్ల అసభ్య ప్రవర్తన దేహశుద్ధి

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ కంప్యూటర్ ట్రెనింగ్ సెంటర్ యాజమాని కి దేహశుద్ధి జరిగింది. కంప్యూటర్ నేర్చుకోవడానికి వచ్చిన ఓ విద్యార్థి అసభ్యంగా ప్రవర్తించిన యాజమాని నవాజ్ కు ఆమె బంధువులు దేహశుద్ధి చేసి కంప్యూటర్ సెంటర్ అద్దాలు ధ్వంసం చేసారు. వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో యువతి కుటుంబ సభ్యులు పిర్యాదు చేసారు. గతంలో సైతం ఇలాంటి ఘటనలకు నవాజ్ పాల్పడినట్లు సమాచారం. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేయగా పోలీసులు

# ఇక బెంగళూర్ ప్రయాణం ఈజీ

అనంతపురం, జూన్ 3, అనంతపురం వాసులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ వినిపించింది. అనంతపురం వాసుల ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతోంది. అనంతపురం – బెంగళూరు మెము రైలు ప్రారంభం కానుంది. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ చేతుల మీదుగా జూన్ 4వ తేదీ అనంతపురం – బెంగళూరు మెము రైలు ప్రారంభం కానుంది. జూన్ నాలుగో తేదీ మధ్యా?హ్నం ఒంటి గంటా 30 నిమిషాలకు ఎంపీ అంబికా లక్ష్మినారాయణ జెండా ఊపి అనంతపురం – బెంగళూరు మెము రైలు ప్రారంభించనున్నారు. అయితే ప్రస్తుతం ఈ మెము రైలు శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం–బెంగళూరు మధ్య నడుస్తోంది. అయితే అనంతపురం వరకూ ఈ మెము రైలును పొడిగించాలని ఎన్నో ఏళ్ల నుంచి స్థానికులు కోరుతున్నారు.ఈ నేపథ్యంలో స్థానిక ఎంపీ అంబికా లక్ష్మినారాయణ మెము రైలు పొడిగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. దీంతో స్పందించిన రైల్వేశాఖ పుట్టపర్తి – బెంగళూరు మెము రైలును అనంతపురం వరకు పొడిగించింది. అనంతపురం నుంచి బెంగళూరుకు నిత్యం వందల మంది రాకపోకలు సాగిస్తూ ఉంటారు. హైదరాబాద్ మహానగరంతో పోలిస్తే.. అనంతపురం వాసులకు బెంగళూరు దగ్గరగా ఉంటుంది. దీంతో ఉద్యోగాల కోసం విద్యార్థులు, ఉపాధి కోసం కూలీలు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అనంతపురం నుంచి బెంగళూరుకు రాకపోకలు సాగిస్తుంటారు.అయితే అనంతపురం నుంచి బెంగళూరు వెళ్లాలంటే హైదరాబాద్, ముంబై, కాచిగూడ, విజయవాడ నుంచి వచ్చే రైళ్లల్లో ప్రయాణించాల్సి ఉంటుంది. అయితే రిజర్వేషన్లలో సీట్లు నిండిపోవటంతో అనంతపురం నుంచి బెంగళూరుకు వెళ్లాలంటే స్థానికులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇక బస్సులలో వెళ్దామంటే ఛార్జీల భారం. ఈ నేపథ్యంలో మెము రైలు అందుబాటులోకి వస్తే తక్కువ ఛార్జీతోనే బెంగళూరు వెళ్లొచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం ప్రారంభం కానున్న అనంతపురం – బెంగళూరు మెము రైలులో అనంతపురం నుంచి బెంగళూరుకు ఛార్జీ రూ.50 ఉండొచ్చని తెలుస్తోంది. దీంతో తక్కువ ఛార్జీతోనే బెంగళూరు వెళ్లొచ్చని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు 66559 నంబరుతో మెము రైలు బెంగళూరులోని కేఎస్ఆర్ రైల్వేస్టేషన్ నుంచి ఉదయం 8.35 గంటలకు బయల్దేరుతుంది. ఈ రైలు మధ్యాహ్నం 12.23 గంటలకు పుట్టపర్తికి చేరుకుంటుంది. ధర్మవరం రైల్వేస్టేషన్‌కు 1.05కు, అనంతపురం రైల్వేస్టేషన్‌కు 1.55 గంటలకు చేరుకుంటుంది. అనంతరం తిరుగు ప్రయాణంలో 66560 నంబరుతో అనంతపురం – బెంగళూరు మెము రైలు బయల్దేరనుంది. ప్రతి రోజూ మధ్యాహ్నం 2.10 గంటలకు అనంతపురం రైల్వేస్టేషన్‌లో బయలుదేరి.. ధర్మవరం రైల్వేస్టేషన్‌కు 3.00 గంటలకు చేరుకుంటుంది. సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) 3.50కు చేరుకుంటుంది. అలాగే రాత్రి 7.50 గంటలకు బెంగళూరుకు చేరుకుంటుందని రైల్వేశాఖ అధికారులు వెల్లడించారు.మరోవైపు అనంతపురం – బెంగళూరు – అనంతపురం మెము రైలు పుట్టపర్తి, సోమేశ్వర, విదురాశ్వర్థం, కొత్తచెరువు రైల్వేస్టేషన్, బాసంపల్లె, చిగిచెర్ల, జంగాలపల్లె, ప్రసన్నాయపల్లె స్టేషన్లలో ఆగుతుంది.

# కార్పొరేట్ స్టైల్ లో సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్

విజయవాడ, జూన్ 3, విజయవాడలో కొత్తగా నిర్మించిన సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా చేతుల మీదుగా ప్రారంభమైంది. సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ మోడల్ పోలీస్ స్టేషన్‌గా రికార్డు సృష్టించిందని.. ఇది కార్పొరేట్ ఆఫీస్‌లా ఉందన్నారు. ఈ పోలీస్ స్టేషన్‌ను 320 గజాల స్థలంలో రూ. 2 కోట్లతో నిర్మించామని.. రాష్ట్రంలోనే జిమ్ కలిగిన మొట్టమొదటి పోలీస్ స్టేషన్ ఇదే అన్నారు. మహిళలకు, పిల్లలకు సౌకర్యంగా ఉండేలా దీనిని నిర్మించామని.. సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 200 కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచడానికి ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీని ఉపయోగించామని.. సీపీ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరస్థుల ఆటకట్టిస్తున్నారని ప్రశంసించారు. ఎలాంటి నేరం జరిగినా వెంటనే నిందితులను పోలీసులు పట్టుకుంటున్నారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గిందన్నారు హోం మంత్రి అనిత. తెనాలిలో రౌడీ షీటర్ల ఘటనపై కూడా స్పందించారు. 'శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత పోలీసులదే.. తప్పు చేసిన వారికి కులం ఏంటి మతం ఏంటి' అన్నారు. 'పోలీసులపై దాడి చేసేవారికి కూడా రాజకీయ రంగు పులమడం సరికాదు.. గత జగన్ ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగితే రెక్కలు విరిచి కొట్టారు' అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు అమరావతికి వెళ్తే రాళ్లు విసిరి భావ స్వేచ్ఛ ప్రకటన అని అన్నారని.. . టీడీపీ ఆఫీసుపై దాడి చేస్తే తమ కార్యకర్తలకు బీపీ వచ్చిందని జగన్ అనలేదా అని గతంలో చేసిన కామెంట్స్‌ను ప్రస్తావించారు.తాము పరదాలు కట్టుకునో, దాక్కుని వెళ్లడం లేదని.. ప్రజలతో, ప్రజల మధ్య తిరుగుతున్నామన్నారు హోంమంత్రి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. అక్రమ అరెస్టులు, హౌస్ అరెస్టులు లేవన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోలీస్ శాఖ సీఎం, హోం మంత్రి చేతుల్లో లేదని.. సజ్జల కనుసన్నల్లోనే నడిచిందన్నారు అనిత. తాము పోలీసులకు చట్టపరంగా పని చేసే స్వేచ్ఛను ఇచ్చామని.. వైఎస్సార్‌సీపీ సిగ్గు లేకుండా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నేరస్థులను అరెస్టు చేస్తూ ప్రజలకు రక్షణ కల్పి?స్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా లక్ష కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గంజాయి రవాణా చాలా వరకు తగ్గిందని.. ఒడిశా నుంచి కొంత రవాణా జరుగుతోందన్నారు. అలాగే జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా డేలో పోలీసులు సైతం పాల్గొంటారన్నారు.'విజయవాడ సత్యనారాయణపురంలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ ను డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఎంపీ కేశినేని చిన్ని, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బోండా ఉమమహేశ్వరరావుగారితో కలిసి ప్రారంభించడం జరిగింది. అత్యాధునిక సౌకర్యాలతో పాటు ఫ్రెండ్లీ పోలీసింగ్ అన్న పదానికి అర్థం చెప్పేలా పోలీస్ స్టేషన్ నిర్మాణం జరిగింది. రాష్ట్రంలోనే తొలిసారిగా మానసిక ఒత్తిడి తగ్గించుకునేందుకు పోలీస్ స్టేషన్ లోనే యోగా, జిమ్ రూములు నిర్మించడం జరిగింది. మహిళలు ఫిర్యాదు చేయడానికివచ్చిన సమయంలో వారి పిల్లల కోసం ప్లే జోన్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ ను మోడల్ పోలీస్ స్టేషన్ గా తీర్చిదిద్దేలా కృషి చేసిన అధికారులకు నా అభినందనలు' అంటూ ట్వీట్ చేశారు.

# సంచలనాలు బయటపెట్టిన వైసిపి మాజీ ఎమ్మెల్యే!

గుంటూరు, జూన్ 3 వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో ఒక్కొక్కరిది ఒక్కో స్టైల్. దూకుడు కలిగిన నేతలు ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారు. అనవసరంగా దూషించి.. వ్యక్తిగత ప్రతిష్టను మంటగలిపిన నేతలను వెంటాడుతోంది కూటమి. అయితే ఆ పార్టీ సీనియర్ల జోలికి మాత్రం వెళ్లడం లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ మంత్రులుగా ఉన్నారు ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ వంటి నేతలు. వారి విషయంలో కూటమి ఎటువంటి చర్యలకు ఉపక్రమించడం లేదు. కానీ కీలక పదవులు అంటూ వెలగబెట్టకపోయినా.. తమ నోటి దూకుడుతో లేనిపోని కష్టాలు తెచ్చుకున్న వారు ఉన్నారు. అటువంటి వారిలో వల్లభనేని వంశీ మోహన్, పోసాని కృష్ణ మురళి, బోరుగడ్డ అనిల్ కుమార్ ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది నేతలు ఉన్నారు. అయితే ఇప్పుడు తాజాగా మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అయితే తనలో ఉన్న ఆవేదనను వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో టిడిపి కేంద్ర కార్యాలయం పై దాడి జరిగింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై సమగ్ర దర్యాప్తు ప్రారంభం అయింది. అయితే ఈ కేసులో మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి 127 వ నిందితుడిగా చూపారు పోలీసులు. అయితే ఆయన ఇటీవల విచారణకు హాజరయ్యారు. అయితే నాడు టిడిపి కేంద్ర కార్యాలయం పై దాడి తప్పు అని విచారణలో ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. తనకు ఈ ఘటనతో అసలు సంబంధం లేదని.. కేవలం వారు నిరసన తెలిపేందుకు వెళ్తామని చెప్పారని.. నాటి సంగతులను విచారణ అధికారుల ఎదుట బయటపెట్టినట్లు సమాచారం. అయితే ఆళ్ల రామకృష్ణారెడ్డి ట్రాక్ రికార్డ్ చూస్తే మాత్రం ఆయన ఇటువంటి చర్యలకు దూరంగా ఉంటారని తెలుస్తోంది.2014 నుంచి 2019 మధ్య మంగళగిరి నియోజకవర్గానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా ఉండేవారు ఆళ్ల రామకృష్ణారెడ్డి జగన్మోహన్ రెడ్డికి అత్యంత విధేయత కలిగిన నేతగా కూడా గుర్తింపు పొందారు. అప్పటి టిడిపి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా నిత్యం న్యాయస్థానాలను ఆశ్రయించేవారు. ఒక విధంగా చెప్పాలంటే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆళ్ల రామకృష్ణారెడ్డికి మంత్రి పదవి ఇస్తారని అంతా భావించారు. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది. అయితే గత ఐదేళ్లలో ఆళ్ల రామకృష్ణారెడ్డి మిగతా నేతల మాదిరిగా రాజకీయ ప్రత్యర్థులను దూషించలేదు. పురుష పదజాలాలు వాడలేదు. కానీ ఇప్పుడు టిడిపి కేంద్ర కార్యాలయం పై దాడి ఆయన మెడకు చుట్టుకుంటోంది. అది అసలు తనకు సంబంధం లేని విషయమని.. నాడు వద్దని వారించిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు ఆళ్ళ రామకృష్ణారెడ్డి2024 ఎన్నికల్లో మంగళగిరి నుంచి ఆళ్ల రామకృష్ణారెడ్డిని తప్పించారు జగన్మోహన్ రెడ్డి. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆయన షర్మిల నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ అక్కడ కొద్ది రోజులు కూడా ఉండలేకపోయారు. తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ ఓడిపోయిన తర్వాత సైలెంట్ అయ్యారు. ఇప్పుడు ఏ నియోజకవర్గ బాధ్యతలను కూడా ఆయనకు అప్పగించలేదు. దీంతో తీవ్ర ఆవేదనతో ఉన్న ఆళ్ళ రామకృష్ణారెడ్డి టిడిపి కార్యాలయం పై దాడికి సంబంధించి తన మనసులో ఉన్న విషయాలను విచారణ అధికారుల ఎదుట బయట పెట్టినట్లు సమాచారం. మరి ఈ కేసులో తదుపరి చర్యలు ఎలా ఉంటాయో చూడాలి.

# పరవాడలో లారీ బీభత్సం

విశాఖపట్నం పరవాడ మండల పరిధిలో లారీ బీభత్సం సృష్టించింది. గాజువాక అనకాపల్లి రహ దారిపై లంకెలపాలెం సిగ్నల్స్ వద్ద అదుపు తప్పిన ఏపీ 39 యూసి 4551 బొగ్గు లారీ ఒక్క సారిగా సిగ్నల్స్ పైకి దూసుకు వచ్చింది ఈ ప్రమాదంలో ఓ ఆటో,కారు పూర్తిగా ధ్వంసం కాగా ఇద్దరు గాయపడ్డారు ప్రమాదంలో మరో కారు ధ్వంసమైంది సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనస్థలానికి చేరుకున్నారు లారీ డ్రైవర్ పరారయ్యాడు,డ్రైవర్ తో పాటు మరో ఇద్దరు లారీలో వున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు ప్రమాదానికి గల కారణాలను పోలీసులు గుర్తించే పనిలో ఉన్నారు వాహన దారుల ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు ఇతర వాహనాలకు ఇబ్బంది కలగకుండా రాక పోకలను పునరుద్దరించారు.

# విలవిలలాడుతున్న సోమశిల చేప

నెల్లూరు, జూన్ 3, సోమశిల చేప విలవిలలాడుతోంది. చేపల వేట నిషేధ సమయంలోనూ అక్రమంగా చేపల వేట యథేచ్ఛగా కొనసాగుతుండటంతో నిజమైన మత్స్యకారుల ఉపాధికి గండి పడుతోంది. సైజు రాకుండానే చేపలను అక్రమ వేటగాళ్లు ఊడ్చేస్తుండటంతో మత్య సంపద ఖాళీ అవుతోంది. అలివి గాని చేపలవేటతో ఎదుగుదల లేకుండానే చేప పిల్ల బయటపడి ఎండిపోతోంది. నిషేధిత వలతో సోమశిల లో సైజుకు రాని చిన్న పిల్ల చేపలను సైతం ఊడ్చి వేస్తున్నా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల నుండి ఒంటిమిట్ట, గోపవరం, అట్లూరు మండలాల పరిధిలోని సోమశిల బ్యాక్ వాటర్ లో యథేచ్ఛగా చేపల వేట సాగుతున్నా.. వాహనాల్లో చేపలను తరలిస్తున్నా అటు మత్స్యశాఖ అధికారులు కానీ ఇటు అటవీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చేపల మాఫియాకు అడ్డు అదుపు లేకుండా సాగుతోంది. చేపల వ్యాపారులు కొందరు మాఫియాను తలపిస్తూ రోజుకు లక్షలాది రూపాయల మత్స్య సంపదను తోడేస్తున్నారు. 30 నుంచి 40 మందికి లైసెన్సులు ఉన్నట్టు తెలుస్తున్నా సోమశిల వెనక జలాల్లో వందల సంఖ్యలో వేటగాళ్లు జాతరను తలపించేలా చేపలవేట సాగిస్తున్నారు. రిజర్వు ఫారెస్ట్ లో కి వెళ్లేందుకు అనుమతులు లేకున్నా వాహనాలు వెళుతూనే ఉన్నాయి. కోస్తా ప్రాంతం నుంచి వచ్చిన వేటగాళ్లు చేపలు వేటాడితే ఆ చేపలను వ్యాపారుల వాహనాల్లో బయటకు తరలిస్తున్నారు.సోమశిల బ్యాక్ వాటర్స్ లో చేపల మాఫియా పిల్ల,పెద్ద చేపలన్న తేడా లేకుండా వూడ్చేస్తోంది చేపల వేటలో ఆరితేరి, అనుభవం కలిగిన కోస్తా జిల్లాలోని కాకినాడ,తుని తదితర ప్రాంతాల వేటగాళ్ళను తీసుకొచ్చి మరీ మాఫియా చేపలవేట సాగిస్తోంది. అలివి వల వినియోగంపై నిషేధం ఉన్నప్పటికీ, వీటితోనే వేటాడుతుండడంతో సైజుకు రాని చిన్న చేపలు, ఎదుగుదల లో ఉండే చేపలు సైతం బయట పడుతున్నాయయి. ఈ కారణంగా చేపలు పెద్దవి కాకుండా మత్స్య సంపదకు గండి కొడుతున్నారు. నలుసు లాంటి చేపలు అయితే కుప్పలు కుప్పలుగా పడేయడం, చిన్న చేపలను ఎండవేసి టన్నుల కొద్దీ అమ్ముకోవడం జరుగుతుంది.

చేపలు పట్టే వారికి ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇచ్చే లైసెన్స్ లు జిల్లాలో 30 నుంచి 40 మందికి మాత్రమే ఉండగా వాటిని అడ్డుగా పెట్టుకుని వందల మందితో చేపల వేట కొనసాగిస్తున్నారు. మత్స్యకారులకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకం 20 వేల రూపాయలు కోస్తా ప్రాంతంలో మత్స్య కారులు తీసుకుంటూ ఇక్కడికి వచ్చి చేపలు పట్టడం జరుగుతుంది. జిల్లాలో ఉండే లైసెన్స్ లు కూడా చాలా మటుకు ఫోటోలు ఒకరివి ఉంటే మరొకరి పేరు తో లైసెన్స్ ఉంటుందని సమాచారం.ఈ రకంగానూ అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో ఒక అధికారి వీటిపై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవడంతో తో కొందరు మళ్ళీ లైసెన్స్ లు కోర్టు ద్వారా తీసుకున్నట్లు సమాచారంచేపల మాఫియా దాటికి అసలైన మత్స్యకారులు నానా కష్టాలు పడుతున్నారు. సోమశిల లో చేపలు ఎదిగితే అవి వర్షాకాలంలో సగిలేరు. పెన్నా నదులు ప్రవహించేటప్పుడు నీటికి ఎదురెక్కి వస్తాయి. దీంతో వీటి ప్రాంతాల పరివాహ ప్రాంత అడుగుల్లో మత్స్యకారులు వేటకు వెళ్ళి జీవనం సాగిస్తుంటారు.ప్రస్తుతం ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకపోవడంతో చివరకు కూలీ పనులకు వెళుతున్నారు. సోమశిల బ్యాక్ వాటర్ లోని గోపవరం ,అట్లూరు , ఒంటిమిట్ట ,నందలూరు మండలాల్లో పెద్ద ఎత్తున చేపల వేట సాగుతోంది, గోపవరం మండలం లోని గట్టుపల్లి ,బ్రాహ్మణ ,ప్రాంతాలు అట్లూరు మండలంలోని బ్యాక్ వాటర్ ప్రాంతంలో చేపల మాఫియా కూలీలను తిష్ట వేయించి వేటాడిస్తోంది. ఒంటిమిట్ట మండలంలోని వెనుక జలాల్లో కూడా ఈ వేట ఎదేచ్ఛగా జరుగుతున్నా సంబంధిత అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. రెండు వారాల క్రితం గోపవరం మండలంలో చేపలతో వెళుతున్న ఒక వాహనాన్ని ఫారెస్ట్ అధికారులు పట్టుకుని ఫిషరీస్ శాఖకు అప్పజెప్పారు. అంతేకాదు నెల్లూరు రోడ్డు లో రెండు చోట్ల చెక్ పోస్టులు ఉన్నా కూడా ఈ చేపల వాహనాలు తిరుగుతూ ఉండడం గమనార్హం. చేపల మాఫియా రోజూ టన్ను పెద్ద సైజు చేపలు వేటాడితే చిన్న చేపలు మరో టన్ను వరకు వేటాడుతున్నారు. ఇవి రెండు లక్షల రూపాయలు మేరకు విలువ చేస్తాయని చెప్పుకొస్తున్నారు .పెద్ద చేపలను కడప, కేరళకు, కలకత్తా లకు తరలిస్తుండగా ఎండు చేపలను అక్కడే ఎండబెట్టి విజయవాడకు తరలిస్తున్నారు. ఒక కేజీ ఎండు చేపలు రూ.130 ప్రకారం పచ్చి చేపలు అయితే 70 నుంచి 80 రూపాయలు వరకు వ్యాపారులకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా అడ్డూఅదుపు లేకుండా వేట సాగిస్తుండడంతో సోమశిల మత్స్య సంపద మటుమాయం అయ్యే పరిస్థితి నెలకొంది. రిజర్వ్ ఫారెస్ట్ లోకి అనుమతి కుండా ఎవరూ ప్రవేశించకూడదు .అంతే కాదు రెవెన్యూ ఫారెస్ట్ లోకి కూడా అనుమతి లేకుండా వాహనాలకు ప్రవేసించ కూడదు. అయితే రిజర్వుపారెస్ట్ నుంచే చేపల వాహనాలు తిరుగుతున్నా వాటిని అదుపు చేయడంలో ఫారెస్ట్ అధికారులు విఫలమౌతున్నారు. గతంలో చేపల వేట మాటున ఎర్రచందనం తరలిస్తూ పట్టుబడ్డ సంఘటనలు కూడా ఉన్నాయి. చేపల రవాణా పేరుతో ఇప్పుడు కూడా వాహనాలు, వేటగాళ్లు తిరుగుతూ ఉండడంతో ఎర్రచందనం రక్షణ కూడా ప్రశ్నార్థకంగా మారింది.

# రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి

కాకినాడ తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం వాడిశలేరు గ్రామం హైవే లో జరిగిన రోడ్డు ప్రమాదం ఐదుగురు మృతి చెందారు. ఇద్దరు గాయపడ్డారు. తూర్పు గోదావరి జిల్లా కవల గొయ్యి గ్రామానికి చెందిన రెండు కుటుంబ లు సోమవారం కాకినాడ బీచ్ కి వెళ్లి తిరిగి వస్తున్న సమయం లో వాడిశలేరు హైవేరోడ్డు లో ఆగి ఉన్న లారీ ని ఢీకొట్టడం తో ప్రమాదం జరిగింది. ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు, ఒక ఐదేళ్ల చిన్నారి వుంది. గాయాపడిని ముగ్గురిని ఆసుపత్రికి తరలించారు.

# రైతులకు నెలనెలా 3 వేలు పెన్షన్ స్కీమ్

హైదరాబాద్, జూన్ 3, కేంద్రం ప్రవేశపెట్టిన ఈ పథకాలు కొన్ని నేరుగా రైతులకు ఆర్థిక సహాయం అందిస్తున్నాయి. మరి కొన్ని పథకాలు రైతులకు వృద్ధాప్యంలో అవసరమైన రక్షణగా ఉన్నాయి. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఒక అద్భుతమైన పథకం గురించి ఇప్పుడు తెలుసుకుందాం. కేంద్రం రైతుల కోసం ప్రధానమంత్రి కిసాన్ మాన్ ధన్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. రైతులందరికీ ప్రతినెలా ఈ పథకం కింద ?3,000 పెన్షన్ వస్తుంది. 60 ఏళ్ల వయసు పైబడిన రైతులందరూ కూడా ప్రతి నెల కేంద్రం అందిస్తున్న ఈ పెన్షన్ అందుకోవచ్చు. రైతులకు వృద్ధాప్యంలో ఇది ఒక ఆర్థిక భరోసాగా అండగా నిలుస్తుంది. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం అందిస్తున్న ఈ ప్రత్యేక పెన్షన్ పథకానికి ఇప్పటివరకు దేశంలో లక్షలాది మంది రైతులు ప్రారంభించారు. అయితే ఈ పథకంలో కొన్ని ముఖ్యమైన అర్హతలు కూడా ఉన్నాయి. కనీసం 18 సంవత్సరాల వయసు కలిగిన వారు ఈ పథకానికి అర్హులు. గరిష్టంగా 40 ఏళ్లు. మీరు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకంలో ఎంత త్వరగా చేరినట్లయితే మీరు అంత తక్కువగా చెల్లించాల్సి ఉంటుంది.ఉదాహరణకు చెప్పాలంటే మీరు ఈ పథకంలో 18 ఏళ్ల వయసులో చేరినట్లయితే నెలకు మీరు చాలా తక్కువగా డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ మీరు 40 సంవత్సరాల వయసు ఉన్న సమయంలో ఈ పథకంలో చేరితే మీరు నెలకు రూ.220 చెల్లించాలి. ఒకవేళ మీరు 30 సంవత్సరాల వయసులో ఈ పథకంలో చేరినట్లయితే మీరు కనీసం రూ.110 చెల్లిస్తే చాలు. మీకు 60 ఏళ్ల వయసు వచ్చేవరకు మీరు ప్రతి నెల ఈ మొత్తాన్ని క్రమం తప్పకుండా చెల్లిస్తూ ఉండాలి. మీకు 60 ఏళ్ళు నిండిన తర్వాత కేంద్ర ప్రభుత్వము ప్రతినెలా మీకు రూ.3000 రూపాయలు పెన్షన్ ఇస్తుంది.అంటే మీ ఖాతాలో ఏడాదికి రూ.36,000 వస్తాయి. ఇది కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రమాణికమైన స్కీం కావడంతో మీకు భవిష్యత్తులో కూడా ఎటువంటి ఇబ్బందులు ఉండవు. ఈ పథకంలో మీరు చేరాలంటే తప్పనిసరిగా ప్రధానమంత్రి కిసాన్ సన్మాన నిధి యోజన లిస్టులో మీ పేరు ఉండాలి. ప్రభుత్వం నుంచి మీరు ఇప్పటికే రైతుగా గుర్తింపు పొందిన వాళ్లు అయి ఉండాలి. ఈ లిస్టులో మీ పేరు లేకపోతే మీరు ఈ పథకంలో చేరడం కుదరదు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ ప్రత్యేక పథకం కేవలం చిన్నస్థాయి రైతుల కోసం రూపొందించబడింది.

# భారత్ కు రష్యా మరిన్ని ఆయుధాలు

న్యూఢిల్లీ, జూన్ 3,ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశం?పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఐదో?తరం యుద్ధ విమానాల గురించి చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో, రష్యా మరోసారి ఐదవ తరం ఎస్‌యూ–57ఇ ఫైటర్ జెట్ ఎగుమతి వేరియంట్‌ను భారతదేశానికి అందించింది ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశం?పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఐదవ తరం యుద్ధ విమానాల గురించి చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో, రష్యా మరోసారి ఐదవ తరం ఎస్‌యూ?57ఇ ఫైటర్ జెట్ ఎగుమతి వేరియంట్‌ను భారతదేశానికి అందించింది. ఈ ప్రతిపాదన భారతీయ వ్యవస్థల స్థానికీకరణ, ఏకీకరణకు ఎంతగానో ఉపయోగపడనుంది.ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశం?పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఐదో?తరం యుద్ధ విమానాల గురించి చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో, రష్యా మరోసారి ఐదవ తరం ఎస్‌యూ–57ఇ ఫైటర్ జెట్ ఎగుమతి వేరియంట్‌ను భారతదేశానికి అందించింది. ఈ ప్రతిపాదన భారతీయ వ్యవస్థల స్థానికీకరణ, ఏకీకరణకు ఎంతగానో ఉపయోగపడనుంది.భారతదేశ సూపర్?30 జెట్ కోసం ప్రణాళిక చేసిన కీలక సాంకేతికతలను ఎస్‌యూ–57ఇ కలిగి ఉంటుంది. వాటిలో ?ఆధారితరాడార్, భారతదేశం అభివృద్ధి చేసిన మిషన్ కంప్యూటర్ ఉన్నాయి. ఈ చర్య సూపర్?30 ప్రోగ్రామ్‌తో సారూప్యతను కలిగి ఉంది,. భారత వైమానిక దళం (ఐఏఎఫ్) ఎస్‌యూ–57ఇ ని దేశీయంగా అభివృద్ధి చేసిన ఎయిర్?టు?ఎయిర్, ఎయిర్?టు?సర్ఫేస్ ఆయుధ వ్యవస్థలతో సన్నద్ధం చేయడానికి వీలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది రక్షణ తయారీలో భారతదేశం స్వావలంబన దిశగా చేస్తున్న ప్రయత్నాలకు అనుగుణంగా ఉంటుంది. ఎస్‌యూ–57ఇ సమర్పణ సూపర్?30 జెట్ సాంకేతిక చట్రంపై ఆధారపడి ఉంటుంది. ఇది ఎంఐ ఎస్‌యూ?30ఎంకేఐ విమానాల అప్‌గ్రేడ్ వెర్షన్. గాలియం నైట్రైడ్ ఆధారిత యాక్టివ్ ఎలక్ట్రానిక్ స్కాన్డ్ అర్రే రాడార్, ఇండియన్ మిషన్ కంప్యూటర్ ఇండక్షన్ ఎస్‌యూ–57ఇ సామర్థ్యాలను మెరుగుపరచడమే కాకుండా సూపర్?30 జెట్‌లతో సారూప్యతను నిర్ధారించడం ద్వారా నిర్వహణ, కార్యాచరణ లాజిస్టిక్‌లకు ఉపయోగపడుతుంది.ఈ అనుసంధానం ఎస్‌యూ–57ఇ భారత సంతతికి చెందిన ఆయుధాలను దృశ్య పరిధికి మించి గాలి నుంచి?గాలికి క్షిపణి, గాలి నుంచి?ఉపరితల క్షిపణి వంటి వాటిని మోసుకెళ్లడానికి అనుమతిస్తుంది. ఇది విదేశీ సరఫరాదారులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. మేక్ ఇన్ ఇండియా చొరవతో సమకాలీకరించడం జరిగింది. భారతదేశం కోరుకుంటే, తన అవసరానికి అనుగుణంగా ఎస్‌యూ–57ఇ లో మార్పులు చేసుకోవచ్చని రష్యా చెబుతోంది. సుఖోయ్ యుద్ధ విమానాలను తయారు చేసే కంపెనీలు కూడా దీనిని తయారు చేయగలవు. రష్యా కూడా తన సోర్స్ కోడ్, టెక్నాలజీని ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. ఈ ఐదవ తరం ఫైటర్ జెట్ ఐదవ తరం స్టెల్త్ ఫైటర్ జెట్ కలిగి ఉండవలసిన అన్ని లక్షణాలతో అమర్చబడి ఉంది. దీనికి స్టీల్త్ డిజైన్ ఉంది. దీని కారణంగా ఆధునిక రాడార్ల ద్వారా దీనిని గుర్తించడం కష్టం. దీని రాకను శత్రువులు సైతం గుర్తించలేవు. ఈ ఫైటర్ జెట్‌లో అమర్చిన ఖీ?37ఓ క్షిపణులు 400 కి.మీ. పరిధిని కలిగి ఉంటాయి. గురి పెట్టగలదు. ఇది రాఫెల్ కంటే ప్రాణాంతకమైన యుద్ధ విమానం అని రష్యా చెబుతోంది.

# సైనికుల మనోధైర్యాన్ని దెబ్బతీసే రాజకీయాలు

ఆపరేషన్ సిందూర్ భారతదేశం, అత్యాధునిక సైనిక సామర్థ్యాలను ఉపయోగించి, జైష్?ఎ?మహ్మద్ మరియు లష్కర్?ఎ?తొయిబా వంటి ఉగ్రవాద సంస్థలకు సంబంధించిన స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. 2025 ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పౌరులు మరణించడం భారతదేశాన్ని కలిచివేసింది. ఈ దాడికి ప్రతీకారంగా, మే 7న భారత వైమానిక దళం 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై కచ్చితమైన దాడులు చేపట్టింది. ఈ ఆపరేషన్ భారత సైనిక శక్తి మరియు వ్యూహాత్మక సామర్థ్యాన్ని ప్రదర్శించినప్పటికీ, భారత ఫైటర్ జెట్స్ కూలిపోవడం రాజకీయ చర్చకు దారితీసింది. అయితే తాజాగా త్రివిధ దళాల అధిపతి దానిని ధృవీకరించాడు.ఆపరేషన్ సిందూర్ భారతదేశం, అత్యాధునిక సైనిక సామర్థ్యాలను ఉపయోగించి, జైష్?ఎ?మహ్మద్ మరియు లష్కర్?ఎ?తొయిబా వంటి ఉగ్రవాద సంస్థలకు సంబంధించిన స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. భారత వైమానిక దళం రాఫెల్, సుఖోయ్ ాబీ30 ఓఐఎ, మిరాజ్ 2000, మిగ్?29 విమానాలను, అలాగే బ్రహ్మోస్, స్కాల్ప్, రాంపేజ్ వంటి స్టాండ్?ఆఫ్ క్షిపణులను ఉపయోగించింది. ఈ దాడులు లైన్ ఆఫ్ కంట్రోల్ దాటకుండా, భారత గగనతలం నుండే నిర్వహించబడ్డాయి, ఇది భారతదేశం దీర్ఘ?శ్రేణి కచ్చితమైన దాడి సామర్థ్యాన్ని చాటింది. ఈ ఆపరేషన్‌లో 100కు పైగా ఉగ్రవాదులు నిర్మూలించబడ్డారని, పాకిస్తాన్ వైమానిక దళానికి చెందిన పలు స్థావరాలు ధ్వంసం చేయబడ్డాయని భారత అధికారులు పేర్కొన్నారు.ఆపరేషన్ సమయంలో భారత విమానాల క్షతాలు ఒక ప్రధాన వివాదాంశంగా మారాయి. పాకిస్తాన్ అధికారులు భారతదేశానికి చెందిన మూడు రాఫెల్, ఒక మిగ్?29, ఒక సుఖోయ్ ాబీ-30, ఒక డ్రోన్‌ను కూల్చినట్లు వాదించారు. పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ ఆరు విమానాలు కూల్చినట్లు కూడా పేర్కొన్నారు, అయితే ఈ వాదనలకు ఆధారాలు అందించలేదు. భారత వైపు నుండి, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ బ్లూమ్‌బెర్గ్ టీవీ ఇంటర్వ్యూలో కొన్ని విమాన క్షతాలను ఒప్పుకున్నారు, కానీ పాకిస్తాన్ వాదించిన ఆరు విమానాల సంఖ్యను ఖండించారు. "యుద్ధంలో నష్టాలు సహజం, కానీ మనం ఎన్ని కోల్పోయామనేది కాదు, ఎందుకు కోల్పోయామనేది ముఖ్యం" అని ఆయన పేర్కొన్నారు.అంతర్జాతీయ మీడియా నివేదికల ప్రకారం, భారతదేశం కనీసం మూడు విమానాలు (సంభావ్యంగా ఒక రాఫెల్, ఒక మిరాజ్ 2000తో సహా) కోల్పోయినట్లు సూచించాయి. అయితే ఈ క్షతాలు భారత గగనతలంలోనే జరిగాయని, పాకిస్తాన్ గగనతలంలో కాదని తెలిపాయి. ఈ విమానాలు పాకిస్తాన్ యొక్క చైనా?నిర్మిత ఏ-10అ విమానాలు మరియు ఖఒ?15 క్షిపణుల ద్వారా కూల్చబడి ఉండవచ్చని, లేదా భారతదేశం యొక్క సొంత రక్షణ వ్యవస్థల ద్వారా తప్పుగా లక్ష్యంగా చేయబడి ఉండవచ్చని ఊహాగానాలు ఉన్నాయి.భారత విపక్ష పార్టీ కాంగ్రెస్ ఈ విమాన నష్టంపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది, ముఖ్యంగా రాఫెల్ విమానాల క్షతాలపై స్పష్టత కోరింది. కాంగ్రెస్ నాయకులు ఈ ఆపరేషన్‌ను భారత వైమానిక దళం యొక్క లోపాలను బహిర్గతం చేసినట్లు విమర్శించారు, అలాగే ప్రభుత్వం సమాచారాన్ని దాచిపెడుతోందని ఆరోపించారు. అయితే, భారత ప్రభుత్వం, సైనిక అధికారులు ఈ క్షతాలపై వివరాలను వెల్లడించకుండా, ఆపరేషన్ యొక్క విజయాలపై దృష్టి సారించారు. ఎయిర్ మార్షల్ ఏకే. భారతి "నష్టాలు యుద్ధంలో భాగమే" అని పేర్కొన్నారు, కానీ ఖచ్చితమైన సంఖ్యలను ధ్రువీకరించలేదు.ఆపరేషన్ సిందూర్ పాకిస్తాన్ వైమానిక దళానికి గణనీయమైన నష్టం కలిగించింది. భారత దాడులు నూర్ ఖాన్, రఫీకీ, మురీద్, సర్గోధా, జాకోబాబాద్, భోలారీ వంటి పాకిస్తాన్ వైమానిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నాయి, ఇందులో 20% పాకిస్తాన్ వైమానిక ఆస్తులు ధ్వంసం చేయబడ్డాయని నివేదికలు తెలిపాయి. పాకిస్తాన్ యొక్క ఒక ఈ?16, ఏఈ?17, సాబ్ 2000 ంచింఅ విమానాలు కూడా నాశనం చేయబడ్డాయని, ఇవి పాకిస్తాన్ రక్షణ సామర్థ్యానికి కీలకమైనవని తెలిసింది. ఈ నష్టాలు పాకిస్తాన్ వైమానిక దళాన్ని ఐదు సంవత్సరాల పాటు వెనక్కి నెట్టాయని, రాడార్ వ్యవస్థలు మరియు కమాండ్ సెంటర్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని విశ్లేషకులు అంచనా వేశారు.ఆపరేషన్ సిందూర్ భారత వైమానిక దళం యొక్క బలాన్ని చాటినప్పటికీ, కొన్ని సవాళ్లను కూడా బహిర్గతం చేసింది. పాకిస్తాన్ యొక్క చైనా?నిర్మిత ఏ?10అ విమానాలు, ఖఒ?15 క్షిపణులు భారత విమానాలను లక్ష్యంగా చేసుకున్నాయని, ఇది భారత గగనతల రక్షణ వ్యవస్థలలో లోపాలను సూచిస్తుంది. అదనంగా, భారతదేశం రూల్స్ ఆఫ్ ఎంగేజ్‌మెంట్ (ఖీంఇ) కారణంగా భారత పైలట్లు మొదట దాడి చేయకపోవడం వల్ల పాకిస్తాన్ విమానాలు లాభం పొంది ఉండవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఈ ఆపరేషన్ భవిష్యత్ కోసం గగనతల రక్షణ సామర్థ్యాలను మెరుగుపరచడం, సమన్వయ వ్యవస్థలను బలోపేతం చేయడం, ఎలక్ట్రానిక్ యుద్ధ సామర్థ్యాలను పెంచడం అవసరమని సూచిస్తుంది.ఆపరేషన్ సిందూర్ భారతదేశం యొక్క సైనిక సామర్థ్యాన్ని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దృఢమైన స్పందనను ప్రదర్శించింది. ఉగ్రవాద స్థావరాలను నాశనం చేయడం, పాకిస్తాన్ వైమానిక దళానికి గణనీయ నష్టం కలిగించడం ద్వారా ఈ ఆపరేషన్ వ్యూహాత్మక విజయాన్ని సాధించింది. అయితే, భారత ఫైటర్ జెట్స్ నష్టంపై ఉన్న అస్పష్టత, రాజకీయ చర్చ భారత వైమానిక దళం యొక్క సిద్ధత, సమన్వయంపై ప్రశ్నలను లేవనెత్తింది. ఈ ఆపరేషన్ భవిష్యత్ సైనిక చర్యలకు ఒక ముఖ్యమైన పాఠంగా నిలుస్తుంది, భారతదేశం యొక్క రక్షణ వ్యవస్థలను మరింత బలోపేతం చేయడానికి మార్గం సుగమం చేస్తుంది.

## తెలంగాణ ప్రతిష్ట పెంచిన అందాల పోటీలు

హైదరాబాద్, జూన్ 3, దాదాపు నెల రోజుల పాటు జరిగిన మిస్ వరల్డ్ పోటీలు ముగిసాయి. రకరకాలఈవెంట్స్ లో భాగంగా ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు తెలంగాణ ప్రతిష్టను పెంచాయి. బిగ్ ఫోర్ బ్యూటీ కాంటెస్ట్ లలో ( మిస్ యూనివర్స్, మిస్ ఇంటర్నేషనల్, మిస్ ఎర్త్ , మిస్ వరల్డ్ )ఒకటైన మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఘనంగా ముగిశాయి. నెల రోజులపాటు ప్రపంచ సుందరీమణులంతా తెలంగాణలో సందడి చేశారు. ఈ పోటీలు కేవలం అందగత్తెల ఎంపిక మాత్రమే కాకుండా, తెలంగాణ సంస్కృతి, ప్రత్యేక ఆతిథ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసిందీ అందాల పండుగ. వివిధ సంస్కృతుల నుంచి వచ్చిన సుందరీమణుల సామాజిక సేవా కోణం ప్రదర్శితమైంది. మిస్ వరల్డ్ పోటీలకు భారత్ మూడోసారి ఆతిథ్యం ఇచ్చింది. 1996లో ఇండియన్ సిలికాన్ వ్యాలీగా పేరుపొందిన బెంగళూరు ఆతిథ్యం ఇవ్వగా, 2024లో మన దేశ ఆర్థిక రాజధానిగా పేరొందిన ముంబయి వేదికైంది. గతేడాదే మన దేశ ఆతిథ్యం రుచి చూసిన మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ మరోసారి ఇండియాలోనే ఈ పోటీలను నిర్వహించాలని నిర్ణయించింది. ఈదఫా అందుకు సిటీ ఆఫ్ పెరల్స్ గా ప్రపంచంలో గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరాన్ని వేదికగా ఎంచుకుంది. మే 10, 2025న ప్రారంభమైన ఈ పోటీలు నెల రోజుల పాటు సాగాయి. ఈ అతి పెద్ద అందాల సుందరాంగుల పండుగలో 108 దేశాల అందగత్తెలు మిస్ వరల్డ్ కిరీటం కోసం పోటీ పడ్డారు.మిస్ వరల్డ్ 2025 వేడుకల్లో తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నెల రోజులపాటు సాగిన అందాల పండుగలో ప్రపంచ సుందరీమణులు తెలంగాణ పర్యాటక స్థలాలు, చారిత్రాత్మక ప్రాంతాలను సందర్శించి అక్కడి విశేషాలను తెలుసుకున్నారు. చార్మినార్, రామప్ప దేవాలయం, నాగార్జున సాగర్ లోని బుద్ధ వనం, యాదాద్రి దేవాలయం వంటి ప్రాంతాలను సందర్శించారు. చారిత్రాత్మక కట్టడాలను చూసి వారు అబ్బురపడ్డారు. అంతే కాకుండా నవ తెలంగాణకు నిదర్శనమైన తెలంగాణ పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, నూతన సచివాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ వంటి పర్యాటక ప్రాంతాలను, నిర్మాణాలను చూసి అచ్చెరువొందారు. అంతే కాకుండా తెలంగాణ స్థానిక కళలను వీక్షించారు. సంప్రదాయ వంటకాలను రుచి చూశారు. స్థానిక నృత్యాలను అనుసరిస్తూ వారు చిందులేశారు. దాకేవలం ర్యాంపులపై హొయలొలికిస్తూ నడవటమే కాదు సామాజిక బాధ్యతలో తాము అంటూ నిర్వహించే బ్యూటీ విత్ ఏ పర్పస్ కాంటెస్ట్ ఈ అందాల పోటీల్లో హైలెట్ గా చెప్పవచ్చు. ఇందులో పోటీ పడ్డ అందగత్తెలందరూ సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులను ఇక్కడ ప్రదర్శించారు. మన దేశం నుంచి పోటీ పడ్డ నందినీ గుప్తా ప్రాజెక్ట్ ఏక్తాను ప్రదర్శించారు. దివ్యాంగుల పట్ల అవగాహన, వారి పట్ల దయ,కరుణను పెంచే ప్రాజెక్టు ఇది. అయితే ఈ పోటీలో పైప్ లైన్ ఫర్ లైఫ్ లైన్ ప్రాజెక్టును ప్రదర్శించిన ఇండోనేషియా కాంటెస్ట్ మోనికా కెజియా సెంబరింగ్ , బ్యూటి విత్ ఏ పర్పస్ పోటీలో గెలుపొందారు. పేద ప్రజలు నివసించే ప్రాంతాల్లో స్వచ్ఛమైన నీరు, పారిశుద్ధ్య సదుపాయలను మెరుగుపర్చే ప్రాజెక్టు ఇది.మిస్ వరల్డ్ 2025లో మరో ప్రధాన ఆకర్షణ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన అందాల భామల స్పోర్ట్స్ ఛాలెంజ్ పోటీలు. ఈ ఛాలెంజ్ లో ప్రధానంగా మల్లఖంబ, యోగా, మార్షల్ ఆర్ట్స్, వంటి భారతీయ సంప్రదాయ పోటీలను నిర్వాహకులు నిర్వహించారు. వీటితోపాటు స్కేటింగ్, జిమ్నాస్టిక్, షాట్ పుట్, బ్యాట్మింటన్, ఫుట్ బాల్ షూటౌట్స్, స్ప్రింట్, జుంబా సెషన్ వంటివి నిర్వహించారు. ఈ పోటీల్లో చిన్న పిల్లల్లా వీరంతా పాల్గొని కేరింతలు కొట్టారు. ఇందులో మిస్ ఎస్టోనియా ఎలిస్ రాండ్మా గోల్డ్ మెడల్ గెల్చుకున్నారుశిల్పకళావేదికగా ప్రపంచ సుందరీమణులంతా వారి కున్న టాలెంట్స్ ను ప్రదర్శించే పోటీలో ఉత్సాహంగా పాల్గొనడం ఈ ఈవెంట్లో మరో ముఖ్య ఆకర్షణ. వీరంతా సంగీత వాయిద్యాలు వాయించడం, పాటలు పాడటం, వారి స్థానిక నృత్య రీతులను ప్రదర్శించడం వంటివి చేసి ఆకట్టుకున్నారు. అంతే కాకుండా కవిత్వం, ఉపన్యాస పోటీలు, ఏక పాత్రాభినయనం వంటి నైపుణ్యాలతో ఆకట్టుకున్నారు. చిన్న నాటికలు వేసి తమ నటనా సామర్థ్యాన్ని బయటపెట్టారు. ఇందులో మిస్ నైజిరీయ్ ఆడా ఓలువ్మి తన పాటలు, డాన్స్ లతో ఉర్రూతలూగించారు. ఇక తెలుగులో బాగా వైరల్ అయిన రాను ముంబయికి నే రాను అనే పాట పాడి, ఆఫ్రికన్- ఇండియన్ స్టైల్ లోఆ పాటకు డ్యాన్స్ చేసి వేసిన స్టెప్పులు సూపర్ డూపర్ గా ఆకట్టుకున్నాయివరల్డ్ -2025 ఫైనల్స్ పోటీల్లో మిస్ వరల్డ్ 2016 విజేత స్టెఫానీ డెల్వాలే, ఇండియన్ టీవీ ప్రజెంటర్ సచిన్ కుంభార్ తమ వాఖ్యానంతో అదరగొట్టారు. బాలీవుడ్ స్టార్స్ జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ చేసిన డ్యాన్సులు ఆహుతులను అలరించాయి. ఇషాన్ ఖట్టర్ ఆర్. ఆర్. ఆర్ సినిమాలోని నాటు నాటు సాంగ్ కు వేసిన స్టెప్పులు అక్కడికి ప్రపంచ సుందరీమణులు లేచి ఆడేలా చేశాయి.మిస్ వరల్డ్ జడ్జి ప్యానెల్ లో మన భారతీయులే ఎక్కువ మంది ఉండటం విశేషంగా చెప్పాలి. ఇందులో సినీ యాక్టర్ సోనూ సూద్, రానా, నమ్రత శిరోద్కర్, మాజీ మిస్ ఇంగ్లాండ్ డా. కరీనా టర్రెల్, మిస్ వరల్డ్ ఛైర్ పర్సన్ జూలియా మోర్లీ, మిస్ వరల్డ్ 2017 మానుషి చిల్లర్, ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్, వ్యాపారవేత్త సుధారెడ్డి ఉన్నారు. ఈ వేడుకల్లోనే సోనూ సూద్ ప్రముఖ మానవతా వాదిగా ప్రత్యేక గౌరవాన్ని రానా చేతుల మీదుగా పొందారు.ఈ ఏడాది మిస్ వరల్డ్ క్రౌన్ అత్యంత విలువైంది. 1770 వజ్రాలతో 175.49 క్యారెట్ల మొత్తంలో, 18 క్యారెట్ వైట్ గోల్డ్ తో ఈ కిరీటం తయారు చేశారు. దీని విలువ మూడు కోట్లు. ప్రైజ్ మనీ 8.5 కోట్లు గా ప్రకటించారు. ఈ సంవత్సరం మిస్ వరల్డ్ క్రౌన్ అత్యంత విలువైనదిగా నిలిచింది.మిస్ వరల్డ్ 72 ఎడిషన్లలో గతంలో ఎన్నడూ లేనిది, తొలిసారి థాయ్‌లాండ్ ఈ కిరీటాన్ని దక్కించుకుంది. ఈ గ్రాండ్ ఫినాలేలో థాయ్‌లాండ్ అందగత్తె సుచాత చాయాంగ్రి శ్రీ విజేతగా నిలిచారు. ఫస్ట్ రన్నరప్ గా ఇథియోపియాకు చెందిన హాసెట్ డెరెజె ఫస్ట్ రన్నరప్ గా నిలిచారు. ఇలా ఇథియోపియా నుంచి పోటీ పడిన ఓ సుందరీమణికి ఫస్ట్ రన్నరప్ రావడం 72 ఎడిషన్లలో ఇదే తొలిసారి. ఈ మిస్ వరల్డ్ పోటీల్లో ఇదీ ఓ హైలెట్ .

## కాంగ్రెస్ ప్రభుత్వ విధానంపై కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం ఫైర్

హైదరాబాద్ కాంగ్రెస్ బిజెపి పార్టీల ఫ్లెక్సీలని తొలగించని అధికారులు బిఆర్ఎస్ ఫ్లెక్సీలను ఎందుకు తొలగిస్తారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేసిన నాయకుడు మాజీమంత్రి హరీష్ రావు పుట్టినరోజుకి ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే తొలగిస్తారా. కెసిఆర్ పుట్టినరోజు ,తన పుట్టినరోజు తో పాటు బిఆర్ఎస్ రజతోత్సవం కార్యక్రమాలు అవ్వకముందే వేసిన ఫ్లెక్సీలు తీస్తారా. గాంధీభవన్ వద్ద బిజెపి పార్టీ ఆఫీస్ వద్ద నెలల తరబడి ఉంటున్న ఫ్లెక్సీలను ఎందుకు తీయాట్లేదని ప్రశ్నించారు.

బిఆర్ఎస్ భవన్ ముందు ఉన్న ఫ్లెక్సీలు ఎందుకు తొలగించారు.

బిఆర్ఎస్ పార్టీ నాయకులను.. ఫ్లెక్సీలను చూస్తే కాంగ్రెస్ పార్టీకి వణుకు పుడుతుంది. ఫ్లెక్సీలను తొలగించే అధికారులు ఒకే పార్టీకి తొత్తులుగా పనిచేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు పడతారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే అధికారులు చేసే పనులను గుర్తుపెట్టుకుంటున్నాం. అతి ఉత్సాహం చూపే అధికారులకు వడ్డీతో సహా లెక్కలు చెల్లిస్తామని అన్నారు.

## ఇక ఖాళీ స్థలాలకు ట్యాక్స్

హైదరాబాద్, జూన్ 3, టర్ హైదరాబాద్ పరిధిలో మీకు ఓపెన్ ప్లాట్ ఉందా..? అయితే మీకో షాకింగ్ న్యూస్. మీరు ఖాళీ స్థలానికి ట్యాక్స్ కట్టాల్సిందే. ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయం కీలక ఆదేశాలు జారీ చేసింది. నగరంలోని ఖాళీ స్థలాల యజమానులకు పన్ను చెల్లించాలని సూచించారు. ఈ మేరకు రిజిస్ట్రేషన్ల శాఖ నుండిచిపొందిన వివరాల ఆధారంగా.. వేకెంట్ ల్యాండ్ టాక్స్ బకాయిల వివరాలను అన్ని జోన్లు, సర్కిళ్లు, డివిజన్లకు అందించింది. ఈ బకాయిలను వసూలు చేయడానికి జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు. కింది స్థాయిలోని బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లకు లక్ష్యం టార్గెట్లను నిర్దేశించి, రోజువారీ పురోగతిని పర్యవేక్షించాలని చెప్పారుఇక జీహెచ్ఎంసీ కమిషనర్ ట్రేడ్ లైసెన్సుల జారీ అధికారాన్ని ఇటీవల సర్కిల్ డిప్యూటీ కమిషనర్లకు బదిలీ చేశారు. గతంలో ఈ అధికారం గ్రేటర్ పరిధిలోని సహాయ వైద్యాధికారులు, పశు వైద్యాధికారుల వద్ద ఉండేది. అవకతవకలు, జవాబుదారీతనం లోపం వంటి సమస్యలను నివారించడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. పన్ను వసూళ్ల బాధ్యత కూడా డిప్యూటీ కమిషనర్లదేనని జీహెచ్ఎంసీ కేంద్ర కార్యాలయం తాజా ప్రకటనలో స్పష్టం చేసింది.జీహెచ్ఎంసీ ఆస్తి పన్ను వసూళ్లలో గణనీయమైన పురోగతి సాధిస్తోంది. గత ఆర్థిక సంవత్సరం 2024-25లో జీహెచ్ఎంసీ రూ. 2,038 కోట్లకు పైగా ఆస్తి పన్నును వసూలు చేసి చరిత్ర సృష్టించింది.

## ఏటీఎంలో చోరీ యత్నం




సంగారెడ్డి పారిశ్రామిక వాడ ఐడిఏ బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఏటిఎం లో చోరీకి విఫలయత్నం జరిగింది. ఏటిఎం మిషన్ పగలగొడుతుండగా అలారం మోగడంతో దొంగ పరారైయాడు. మంగళవారం తెల్లవారు జామున 03:01 నుండి 03:24 మధ్యలో గుర్తు తెలియని నేరస్తుడు బీరప్ప బస్తీ, బొల్లారం లో గల హెచ్డిఎఫ్సీ ఏటీఎం ను పగులగొట్టి డబ్బులు దొంగతనం చేయుటకు ప్రయత్నం చేసి విఫలం అయినాడు. సీసీ ఫుటేజ్ తో పోలీసులు విచారణ చేపట్టారు. ఐడిఎ బొల్లారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఫ్లెక్సీలపైనే చర్చ

హైదరాబాద్, జూన్ 3, ఎవరు ఔనన్నా కాదన్నా.. ఎవరు ఒప్పుకున్నా.. ఒప్పుకోకున్నా.. ప్రస్తుతం తెలంగాణ రాజకీయం మొత్తం కల్వకుంట్ల కవిత చుట్టూ తిరుగుతోంది. బీఆర్ఎస్ అధినేత కుమార్తెగా కాకుండా.. ఆమె పార్టీకి భిన్నంగా సొంత శైలిలో ముందుకు కదులుతున్న తీరు చుట్టూనే ఇప్పుడు తెలంగాణ రాజకీయం పరిభ్రమిస్తోంది.

తలలు పండిన రాజకీయ విశ్లేషకులు సైతం.. కవితకు ఇంతటి ప్రాధాన్యత ఎలా వచ్చిందని విస్మయం చెందుతున్నారంటే అతిశయోక్తి లేదు. తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు రాసిన లేఖ లీకైన క్షణం నుంచీ మీడియా మొత్తం కవిత చుట్టూనే తిరుగుతోందనడంలో ఆశ్చర్యంలేదు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సమయంలో కూడా కవితకు అత్యంత ప్రాధాన్యత లభిస్తున్నది. బంజారాహిల్స్ లోని ఆమె నివాసం ఎదుట వెలిసిన ఫ్లెక్సీలు ఇప్పుడు? టాక్ ఆఫ్ ది స్టేట్ గా మారిపోయాయి. అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాయి. యోధుడి కుమార్తెకు భయమన్నదే లేదు అన్న క్యాప్షన్ తో ఉన్న ఫ్లెక్సీ అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఆ ఫ్లెక్సీ చుట్టూ గులాబి జెండాలు ఉన్నప్పటికీ వాటిలో ఎక్కడా బీఆర్ఎస్ ప్రస్తావనే లేదు. ఇక ఆ ఫ్లెక్సీలలో కవిత తెలంగాణ బొగ్గుగని కార్మికుల కమిటీ కండువా ధరించి ఉన్న ఫొటో ఉంది. ఇప్పుడీ ఫ్లెక్సీల చుట్టూనే చర్చ నడుస్తోంది. కవిత రాజకీయ అడుగులు ఎటు అన్న చర్చ.. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం, కేసీఆర్ కాళేశ్వరం విచారణకు హాజరు వంటి అంశాలను కూడా మరుగున పరిచేసిందని పరిశీలకులు అంటున్నారు. లంగాణలో ఇప్పుడు రాజకీయాలన్నీ కల్వకుంట్ల కవిత చుట్టూనే తిరుగుతున్నాయి. తండ్రికి రాసిన లేఖ లీక్ తరువాత జరిగిన పరిణామాలు ఆమె బీఆర్ఎస్ తో తెగతెంపులు చేసుకోవడం ఖాయమన్న సంకేతాలనే ఇస్తున్నాయి. ఇప్పటికే ఆమె తనదైన శైలిలో కార్యక్రమాలు నిర్వహిస్తూ.. వాటిలో ఎక్కడా బీఆర్ఎస్ ప్రస్తావన, ప్రమేయం లేకుండా జాగ్రత్త పడుతున్నారు. ఇప్పటికే ఆమె ఆమె తెలంగాణ జాగృతి కార్యాలయాన్ని ప్రారంభించారు.

ఆ సందర్భంగా వెలసిన ఫ్లెక్సీలు, పోస్టర్లలో ఎక్కడా బీఆర్ఎస్ పేరు కానీ, బీఆర్ఎస్ జెండా కానీ లేదు. అయితే కేసీఆర్, జయశంకర్ ఫొటోలు మాత్రం ప్రముఖంగా ఉన్నాయి. ఇప్పుడు ఆమె తాజాగా ప్రారంభించిన జాగృతి కార్యాలయమే ఒక వేళ ఆమె రాజకీయ పార్టీ ప్రారంభిస్తే.. ఆ పార్టీ కార్యాలయంగా మారినా ఆశ్చర్యం లేదంటున్నారు. ఈ నేపథ్యంలో నేడో, రేపో కవిత కొత్త పార్టీ ప్రకటన ఉంటుందన్న అభిప్రాయం కూడా రాజకీయ వర్గాలలో వ్యక్తం అవుతోంది. అయితే ఇక్కడే ఒక సందేహాన్ని కూడా పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. కవిత బీఆర్ఎస్ కు దూరంగా వేస్తున్న రాజకీయ అడుగుల వెనుక ఆమె తండ్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యూహం ఉందా అన్నదే అ సందేహం. మామూలుగా అయితే కవిత తీరు తండ్రి కేసీఆర్, సోదరుడు కేటీఆర్ కు స్పష్టమైన హెచ్చరికగానే భావించాల్సి ఉంటుంది. ఆమె బాహాటంగానే తన సోదరుడు కేటీఆర్ కు పార్టీ పగ్గాలు అప్పగించడాన్ని వ్యతిరేకించారు. అదే సమయంలో కేసీఆర్ ను దేవుడిగా అభివర్ణించారు. ఇప్పుడు కవిత తన సొంత పార్టీని ప్రకటిస్తే ఏం జరుగుతుంది? తమిళనాడులో డీఎంకే, ఏఐఏడిఎంకేలా బీఆర్ఎస్ రెండుగా నిట్టనిలువుగా చీలిపోతుందా? బీఆర్ఎస్ నుంచి పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలను కవిత తన వైపునకు తిప్పుకోగలరా? అంటే ఆమెకు అంత సీన్ లేదన్న సమాధానమే అన్ని వర్గాల నుంచీ వస్తోంది. అయితే తమిళనాడులో డీఎంకే అన్నాడీఎంకేలు ఆ రాష్ట్రంలో జాతీయ పార్టీలకు అవకాశం, చోటు లేకుండా చేశాయి. ఇప్పుడు కవిత వేరుకుంపటి కూడా అలాంటి వాతావరణం సృష్టించడానికేనా అని పరిశీలకులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఒక వేళ అదే కారణమై ఉంటే మాత్రం కవిత అడుగుల వెనుక ఉన్నది కేసీఆర్ వ్యూహమేనని అంటున్నారు. ఎందుకంటే రాజకీయంగా సొంతంగా పార్టీని ఏర్పాటు చేసి దానిని నిర్వహించేంత స్థాయి కవితకు లేదని అంటున్నారు.

ఈ నేపథ్యంలోనే కవిత సొంత పార్టీ యోచన, ప్రయత్నాల వెనుక ఉన్నది కేసీఆర్ వ్యూహమేనని అంటున్నారు.

## పేదింటి ఆడబిడ్డకు 98 చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చెక్కు అందజేత



**వేములవాడ (జూన్ -03 ప్రజాబలం దినపత్రిక )**వేములవాడ పట్టణానికి చెందిన నిరుపేదకు మేమున్నాం అంటూ 98 చారిటబుల్ ట్రస్ట్ వారు ముందుకు వచ్చి పెండ్లికి సంబంధించిన సామాన్లకు చెక్కు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ నిరుపేద అయినా యమ పోచయ్య అనిత పుత్రిక కు తల్లిదండ్రులు పరమపదించారని వారి నానమ్మ బాధ్యత వహించి పెళ్లి నిర్వహిస్తుందని మేము వారికి చేదోడు వాదోడిగా మా వంతు 98 టచ్ ద్వారా అందించామని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, ట్రస్ట్ అధ్యక్షులు ఇంగే శివం భాయ్, సుమన్, కంకణాల నాగరాజు, లీలా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అమల్లోకి స్లాట్ బుకింగ్ విధానం

హైదరాబాద్, జూన్ 3, రిజిస్ట్రేషన్ల వ్యవస్థలో తెలంగాణ ప్రభుత్వం స్లాట్ బుకింగ్ విధానం తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు కావటంతో... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కార్యాలయాల్లోనూ ఇదే విధానాన్ని అమలు చేయనుంది. ఈ విధానం అమల్లోకి రానుంది. ఇందుకోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ సరికొత్త విధానంపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. స్లాట్ బుకింగ్ విధానంతో సత్ఫలితాలు వచ్చాయని మంత్రి పొంగులేటి చెప్పారు. పైలెట్ ప్రాజెక్ట్ గా అమలు చేసిన చోట్ల? ఆస్తుల క్రయ విక్రయదారులకు సమయం ఆదా అయిందని? పారదర్శకంగా మెరుగైన సేవలు అందాయని చెప్పారు. 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని వివరించారు. ప్రయోగాత్మకంగా మొదటి దశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇక్కడ మంచి ఫలితాలు రావడంతో మే 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేశారు. ఈ రెండు విడతలు కలిపి 47 చోట్ల అమలు చేసిన విధానం విజయవంతమైందని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ రెండు విడతల్లో కలిపి మొత్తం 45,191 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగాయన్నారు. గత పద్ధతితో పోల్చితే?. స్లాట్ బుకింగ్ వల్ల మూడు వేల డాక్యుమెంట్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్ జరిగాయని పేర్కొన్నారు. అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానంతో పాటు కృత్రిమ మేధ( ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ -ఎఐ) అనుసంధానంతో కూడిన చాట్‌బాట్ అందుబాటులో ఉంటుంది. ఇందుకోసం 82476 23578 వాట్సాప్ నెంబర్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ నూతన ప్రక్రియ వల్ల రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి కలిగే సందేహాలు నివృత్తి అవుతాయి. అంతేగాకుండా రిజిస్ట్రేషన్ ఆఫీస్ లొకేషన్, స్లాట్ బుకింగ్ ఖాళీల వివరాలు, సమయం అందుబాటు వంటి సమాచారం లభిస్తుంది. గిఫ్ట్ డీడ్, సేల్ డీడ్ పై రిజిస్ట్రేషన్ ఛార్జీలు మార్కెట్ ధరలు తదితర అన్ని అంశాలపై ఈ? ఏఐ చాట్‌బాట్ – మేధ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చు. త్వరలో డెవలపర్ రిజిస్ట్రేషన్ మాడ్యూల్ ను తీసుకువస్తామని మంత్రి పొంగులేటి తాజాగా ప్రకటించారు. డబుల్ రిజిస్ట్రేషన్ జరగకుండా, రిజిస్ట్రేషన్ పూర్తయిన వాటి వివరాలు, పూర్తి కాని వాటి వివరాలు ఇందులో అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ మాడ్యూల్ లో రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్ల వివరాలు రెడ్ కలర్ లో కనిపిస్తాయని వివరించారు. ఉదయం 10.30 గంటల నుంచి లంచ్ సమయాన్ని మినహాయించి సాయింత్రం 5 గంటల వరకూ స్లాట్ బుక్ చేసుకోవచ్చు. ప్రతి కార్యాలయంలో రోజుకు 48 స్లాట్‌లు బుక్ అవుతాయి. స్లాట్ బుకింగ్ చేసుకోని వారి కోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో సాయంత్రం 5 నుంచి 5.30 గంటల వరకు ఐదు వాకిన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇవ్వడం జరుగుతుంది. బుకింగ్‌తోపాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్–ఈ సంతకం ప్రవేశపెడుతున్నారు. ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మక అమలుచేస్తున్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తారు.

# సికింద్రాబాద్ కు సమ్మర్ ట్రైన్స్

హైదరాబాద్, జూన్ 3, వేసవి సెలవుల చివరి దశకు చేరాయి. ఈ నేపథ్యంలో స్వస్థలాలకు వెళ్లిన ప్రజలు తిరిగి నగరాలకు పయనమవుతుండటంతో రైల్వే స్టేషన్లలో రద్దీ గణనీయంగా పెరిగింది. ప్రయాణికుల అసౌకర్యాన్ని తగ్గించేందుకు దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ రద్దీని దృష్టిలో ఉంచుకొని.. అనేక ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు అధికారులు ప్రకటించారు. జూన్‌లో 150 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. దక్షిణ మధ్య రైల్వే ప్రకటించిన వివరాల ప్రకారం.. దీనిలో సికింద్రాబాద్ – కాకినాడ టౌన్ మధ్య మొత్తం 16 ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తెచ్చారు. ఈ రైళ్లు రెండు నెలల పాటు నడపబడతాయి. సికింద్రాబాద్ నుంచి కాకినాడ టౌన్‌కు వెళ్లే ప్రత్యేక రైలు (నంబర్ 07041) ప్రతి గురువారం రాత్రి 10:40 గంటలకు బయలుదేరి.. మరుసటి రోజు శుక్రవారం ఉదయం 10:45 గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. ఈ రైలు జూన్ 12, జూన్ 19, జూన్ 26వ తేదీల్లో నడుస్తుంది. మళ్లీ జులై నెలలో.. జూలై 3, జులై 10, జులై 17, జులై 24, జులై 30 తేదీలలో సేవలు అందిస్తుంది. కాకినాడ టౌన్ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే ప్రత్యేక రైలు ప్రతి శుక్రవారం ఉదయం 6:55 గంటలకు బయలుదేరి.. శనివారం ఉదయం 07:00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు జూన్ 13 నుంచి ప్రతీ శుక్రవారం బయలుదేరుతుంది. ఆగస్టు1న చివరి ట్రిప్ వేయనుంది. ఈ ప్రత్యేక రైళ్లు నల్లగొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లె, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట వంటి ప్రధాన స్టేషన్లలో ఆగుతాయి. ఈ రైళ్లలో ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ కోచ్‌లతో పాటు ఇతర తరగతుల బోగీలు కూడా అందుబాటులో ఉంటాయిప్రస్తుతం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. చాలా వరకు ట్రౌన్లను చర్లపల్లి టెర్మినల్‌కు మార్చారు. అయితే ఈ కాకినాడ టౌన్ ప్రత్యేక రైలును మాత్రం సికింద్రాబాద్ నుంచి బయలుదేరుతుందని అధికారులు తెలిపారు.

చర్లపల్లి స్టేషన్ నుంచి మరికొన్ని ట్రైన్స్..

హైదరాబాద్ నగరానికి నాలుగవ అతి పెద్ద రైల్వే టెర్మినల్‌గా చర్లపల్లి అభివృద్ధి చేయబడింది. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లలో రద్దీని తగ్గించడానికి, చర్లపల్లి నుంచి రైళ్లు నడపడం ప్రయాణికులకు, ముఖ్యంగా నగర తూర్పు ప్రాంత ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ఇక్కడ నుంచి కూడా ప్రత్యేక ట్రైన్స్ జన్ 6వ తేదీ నుంచి అందుబాటులోకి రానున్నాయి. విశాఖపట్నం టు చర్లపల్లి మార్గంలో ఎనిమిది రైళ్లు జూన్ 6 (శుక్రవారం) నుండి జూలై 25 వరకు సేవలందిస్తాయి. చర్లపల్లి టు విశాఖపట్నం రైలు తిరుగు ప్రయాణంలో ఎనిమిది రైళ్లు జూన్ 7 నుండి జూలై 26 వరకు అందుబాటులో ఉండనున్నాయి. విశాఖ–చర్లపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు.. రైల్వే ప్రచారం లేక ఖాళీగానే ప్రయాణంఈ ప్రత్యేక రైళ్లు ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. ఇప్పటికే విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, కామారెడ్డి సహా పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడుస్తున్నాయి. ప్రయాణికులు తమ ప్రయాణ ప్రణాళికలకు అనుగుణంగా ఈ రైళ్లను ఉపయోగించుకుని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చునని రైల్వే అధికారులు సూచించారు. టికెట్ బుకింగ్ కోసం రైల్వే వెబ్‌సైట్‌ను లేదా రైల్వే యాప్‌లను ఉపయోగించుకోవచ్చు.

# మారుతున్న విద్యావిధానం

హైదరాబాద్, జూన్ 3,పాఠ్యపుస్తకంలో ఉన్నది ఉన్న ట్లుగా బోధించే మూసపద్ధతి బోధనకు ఉపాధ్యాయులు స్వస్తి పలుకనున్నారు. వినూత్న పద్ధతుల్లో ఇకనుంచి విద్యార్థులకు బోధించనున్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచి బోధనా పద్ధతుల్లో విద్యా శాఖ మార్పులు తీసుకురానుంది. అందుకు ఉపాధ్యాయులను సంసిద్ధం చేసింది. గతంలో కంటే పూర్తి భిన్నంగా తరగతి గదుల్లో విద్యార్థులకు బోధించే లా ఇటీవల టీచర్లకు ఉన్నతాధికారులు శిక్షణ ఇచ్చారు. పుస్తకంలోని పాఠాన్ని ఏదో మొక్కుబడిగా చెప్పేశామని కాకుండా ఉపాధ్యాయులు సరికొత్త పద్ధతులను అమలుచేయాలని ఆదేశించారు. వీలైతే ఆటాపా టలతో బోధించాలని సూచించారు. పిల్లవాడిని ఆకర్షించేలా, సులువుగా అర్థమయ్యేలా బోధనా పద్ధతులను అవలంబించాలని పేర్కొన్నారు. ఆక్టివిటీస్ బేస్‌గా విద్యాబోధన ద్వారా విద్యార్థులకు సులువుగా అర్థమవ్వడమే కాకుండా ఎక్కువ కాలం గుర్తుండి పోతుంది. ఇందుకు టీచర్ పాఠాలు చెప్పేటప్పుడు విద్యార్థులను ఇన్‌వాల్వ్ చేయాలని అధికారులు సూచించారు. కేవలం బ్లాక్‌బోర్డుపై సుద్దముక్కతో పాఠాలు చెప్పకుండా అవసరమైన చోట బోధనోపకరణాలను ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధనా పద్ధతులను అమలుచేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా పద్ధతులు, ఎన్‌రోల్‌మెంట్‌పై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. విడతల వారీగా ఉపాధ్యాయులు, ఎంఈవోలకు శిక్షణ ఇస్తోంది. ఇప్పటికే ఉపాధ్యా యుల శిక్షణ పూర్తి కాగా, ప్రస్తుతం ఎంఈవోల శిక్షణ కొనసాగుతోంది. త్వరలో ప్రతీజిల్లా నుంచి బెస్ట్ ప్రాక్టీసెస్ టీచర్లను ముగ్గు రి చొప్పున ఎంపిక చేసి సదస్సును నిర్వహించనున్నారు.

ప్రభుత్వ బడుల్లో తగ్గుతున్న ఎన్‌రోల్‌మెంట్..

ఒకవైపు తల్లిదండ్రులకు ప్రభుత్వ బడులపై నమ్మకం సన్నగిల్లడం, మరోవైపు ప్రైవేట్ బడులు ఆకర్షిస్తుండటంతో సర్కారు బడుల్లో ఎన్‌రోల్‌మెంట్ ప్రతిఏటా పడిపోతోంది. చదువుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా నిధులు ఖర్చుచేస్తున్నా ఎన్‌రోల్‌మెంట్ పడిపోతుండటంతో ప్రభు త్వ స్కూళ్ల మనుగడ ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రంలో 42,900బడులుంటే అందులో 30,022 (70 శాతం) ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వీటిలో ఎన్‌రోల్‌మెంట్ కేవలం 27.8లక్షలు (38.11 శాతం విద్యార్థులు) మాత్రమే ఉన్నారు.

ఇక ప్రైవేట్ స్కూళ్లు 12,125 (28.26 శాతం) ఉండగా, వీటిలో మాత్రం 44.31లక్షలు (60.75 శాతం) మంది విద్యార్థులున్నారు. గత ఆరేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్య క్రమంగా తగ్గుతుంటే..ప్రైవేట్ స్కూళ్ల లో పెరుగుతోంది. దీంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులకు కోత పడుతోంది. సమగ్రశిక్ష ప్రాజెక్టు కింద రాష్ట్రాలకు కేంద్రం నిధులిస్తోంది. అయితే వీటిని సకాలంలో వివిధ కార్యక్రమాలకు ఖర్చుచేయాల్సి ఉం టుంది. వాటిని ఖర్చు చేయకుంటే నిధుల్లో కేంద్రం కోత విధిస్తుంది. 2025 విద్యాసంవత్సరం నుంచి ప్రత్యే క కార్యాచరణ తీసుకున్న విద్యాశాఖ అటు ప్రభుత్వ బడుల్లో ఎన్‌రోల్‌మెంట్ పెంచేందుకు, వినూత్న పద్ధతుల్లో బోధించేందుకు ప్రణాళికలు రచించింది. జూన్ 6 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఉపాధ్యాయులు, అధికారులు, అమ్మ ఆదర్శపాఠశాలల కమిటీలు, స్థానిక ప్రజాప్రతినిధులు ఇందులో పాల్గొని బడీడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించనున్నారు. ప్రతీ బడిలో ఎన్‌రోల్‌మెంట్ సంఖ్య పెంచేలా ఉపాధ్యాయులు, ఎంఈవోలు కృషిచేయాలని ఆదేశించారు. అంతేకాకుండా ఈ విద్యాసంవత్సరం నుంచి జిల్లాకు 30 చొప్పున ప్రీప్రైమరీ తరగతులు సైతం ప్రారంభించాలని విద్యాశాఖ ఇప్పటికే భావించింది. అయితే వీటికి సంబంధించిన ఉత్వర్వులు జారీ కావాల్సి ఉంది.

# మరో హైవే విస్తరణకు మోక్షం

నిజామాబాద్, జూన్ 3,తెలంగాణలో మరో హైవే విస్తరణకు మోక్షం లభించింది. నిజామాబాద్–జగ్దల్‌పూర్ జాతీయ రహదారి (ఔఊ–63) విస్తరణ పనులకు పర్యావరణ, అటవీశాఖ అనుమతులు లభించాయి. దీంతో ఎనిమిదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టుకు మార్గం సుగమమైంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పరిహారంపై కేంద్రానికి ప్రతిపాదనలు వెళ్లగా.. త్వరలోనే పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించనున్నారు. ఇది ఆర్మూర్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాల మీదుగా మంచిర్యాల వద్దనున్న క్యాతన్‌పల్లి వరకు కొనసాగుతుంది. 2016లో కేంద్ర ప్రభుత్వం భారత్‌మాల పరియోజన ప్రాజెక్టు కింద గ్రీన్ ఫీల్డ్ అలైన్‌మెంట్‌ను ప్రతిపాదించింది. ఇందులో భాగంగా రాయపట్నం గోదావరి వంతెనకు సమాంతరంగా కొత్తపల్లి వద్ద మరో నూతన వారధిని నిర్మించనున్నారు. జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ జనావాసాలకు దూరంగా.. కొండలు, గుట్టలు, ప్రభుత్వ భూముల గుండా సాధ్యమైనంత తక్కువ భూసేకరణతో ఈ విస్తరణ పనులు చేపట్టాలని ప్రణాళికలు రూపొందించింది. గత ఏడాది అక్టోబరులో శాటిలైట్ సర్వే నిర్వహించింది. అనంతరం నిజామాబాద్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఆర్డీవోలు రైతులతో సమావేశమై భూసేకరణ ప్రక్రియను ప్రారంభించారు. జిల్లాలో 30 గ్రామాల్లోని 240 మంది రైతుల నుంచి సుమారు 250 హెక్టార్ల భూమిని సేకరించారు. మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ నుంచి వెల్గటూర్ మండలం స్తంభంపల్లి వరకు భూసేకరణ దాదాపు పూర్తయింది. భూములు కోల్పోతున్న రైతులు, భూముల వివరాలతో పాటు తుది అవార్డుల ప్రకటన చేయాల్సి ఉంది. దీంతో ఆయా రైతుల బ్యాంకు ఖాతాల్లో నష్ట పరిహారం జమ కానుంది. గత నెలలో ధర్మపురి మండలంలో కొందరు రైతులు తమ వ్యవసాయ బావులు నమోదు కాలేదని కలెక్టరుకు ఫిర్యాదు చేయగా.. రెవెన్యూ సిబ్బంది సర్వే చేసి వాటిని నమోదు చేశారు.

ఈ రహదారి నిర్మాణం పట్టణాలను తాకకుండా బైపాస్‌లతోనే ముందుకు సాగనుంది. ఆర్మూర్ నుంచి మంచిర్యాల వరకు జగిత్యాల మీదుగా నిర్మించే ఈ రహదారికి కేంద్రం రూ.2,529 కోట్లు కేటాయించింది.

మొత్తం 125 కి.మీ పొడవునా గ్రీన్ ఫీల్డ్ రోడ్డును నిర్మించనున్నారు. త్వరలోనే తుది అవార్డును ప్రకటించి.. టెండర్లు పిలిచేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ రహదారి పూర్తయితే నిజామాబాద్ నుంచి మంచిర్యాల వరకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది, ఇది ఆయా ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని అంచనా వేస్తున్నారు.

# దక్షిణాది సినీ ప్రపంచంలో తనదైన ముద్ర వేసుకున్న గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం –నేడు ఆయన జయంతి



ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం తెలుగు సినీ సంగీత ప్రపంచంలో ఆయనకు ముందు తర్వాత అనేంతగా తెలుగుతో పాటు దక్షిణాది సినీ ప్రపంచంలో తనదైన ముద్ర వేసారు. ఎస్పీ బాలు విషయానికొస్తే.. ఆయన గొంతులో ఓంకార నాదాలు సందానమై నిలిచాయి. ఆయన పాట శ్రోతలకు పంచామృతం. ఆయన గానం స్వరరాగ నాదామృతం. దివిలో తిరగాడే గంధర్వులు భువికి దిగి వచ్చి పాడినట్లుగా ఉంటుందా గాత్రం. ఎస్పి బాలసుబ్రహ్మణ్యం నేపథ్య గాయకుడు, సంగీత దర్శకుడు, నటుడు, టెలివిజన్ వ్యాఖ్యాత. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ లాంటి భాషల్లో సుమారు 40 వేలకు పైగా పాటలు పాడాడు. అతడి పూర్తి పేరు శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం. బాలసుబ్రహ్మణ్యం 1946, జూన్ 4 న నెల్లూరు జిల్లా కోనేటమ్మపేట గ్రామంలో సాంప్రదాయ శైవ తెలుగు బ్రాహ్మణ కుటుంబానికి చెందిన శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తి, శకుంతలమ్మ దంపతులకు జన్మించాడు. అతన్ని ఎస్పీబీ అని కూడా పిలవడం కద్దు. అభిమానులు ఆయనను ముద్దుగా బాలు అని పిలుస్తారు. 1966 లో పద్మనాభం నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ మర్యాద రామన్న చిత్రంతో సినీ గాయకుడిగా అతని ప్రస్థానం ప్రారంభమైంది. తర్వాత మరిన్ని అవకాశాలు తలుపు తట్టాయి. మొదట్లో ఎక్కువగా తెలుగు, తమిళ చిత్రాల్లో పాటలు పాడే అవకాశాలు వచ్చాయి. చాలా మంది నటులకు వారి హావభావాలకు, నటనా శైలికి అనుగుణంగా పాటలు పాడేవాడు. 1969 లో మొదటిసారిగా నటుడిగా కనిపించిన ఈయన తర్వాత కొన్ని అతిథి పాత్రల్లో నటించాడు. తర్వాత అనేక తమిళ, తెలుగు చిత్రాల్లో సహాయ పాత్రలు పోషించాడు. ప్రేమ (1989), ప్రేమికుడు (1994), పవిత్రబంధం (1996), ఆరో ప్రాణం (1997), రక్షకుడు (1997), దీర్ఘ సుమంగళీ భవ (1998) మొదలైనవి ఆయన నటించిన కొన్ని సినిమాలు. బాలు డబ్బింగ్ ఆర్టిస్టుగా అనేకమంది కళాకారులకు గాత్రదానం చేశాడు. కమల్ హాసన్, రజనీకాంత్, సల్మాన్ ఖాన్, విష్ణువర్ధన్, జెమిని గణేశన్, గిరీష్ కర్నాడ్, అర్జున్, నగేష్, రఘువరన్ లాంటి వాళ్ళకి గాత్రదానం చేసాడు. సినిమాల్లోనే కాక టి.వి రంగంలో ఆయన పాడుతా తీయగా, పాడాలని ఉంది లాంటి కార్యక్రమాలను నిర్వహించి ఎంతోమంది నూతన గాయనీ గాయకులను పరిచయం చేశాడు. ఇవి కాకుండా ఈటీవీలో ప్రసారమైన స్వరాభిషేకం లాంటి కార్యక్రమాల్లో తన గానాన్ని వినిపించాడు. అతను కేంద్ర ప్రభుత్వం నుండి 2001 లో పద్మశ్రీ పురస్కారాన్ని, 2011 లో పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకున్నాడు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి 25 సార్లు వివిధ విభాగాల్లో నంది పురస్కారం అందుకున్నాడు. ఇంకా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రప్రభుత్వాల నుంచి కూడా పలు పురస్కారాలు అందుకున్నారు. భారతీయ భాషల్లో ఆయన సుమారు 40 వేలకు పైగా పాటలు పాడాడు. అత్యధిక పాటలు రికార్డు చేసిన గాయకుడిగా ఆయన పేరిట ఒక రికార్డు ఉంది. ఆయన సుదీర్ఘ ప్రస్థానంలో 6 జాతీయ పురస్కారాలు, 6 ఫిల్మ్ ఫేర్ దక్షిణాది పురస్కారాలు, ఒక ఫిల్మ్ ఫేర్ పురస్కారం అందుకున్నాడు. 1979 లో వచ్చిన సంగీత ప్రధానమైన శంకరాభరణం చిత్రానికి ఆయనకు జాతీయ పురస్కారం లభించింది. రెండు సంవత్సరాల తర్వాత ఆయనకు 1981 లో బాలీవుడ్ లో ప్రవేశించి ఏక్ దూజే కేలియే చిత్రానికి గాను రెండోసారి పురస్కారాన్ని అందుకున్నాడు. తర్వాత సాగర సంగమం (1983), రుద్రవీణ (1988) చిత్రాలకు జాతీయ పురస్కారాలు అందుకున్నాడు. 25 సార్లు ఉత్తమ గాయకుడిగా, ఉత్తమ సంగీత దర్శకుడిగా, ఉత్తమ డబ్బింగ్ ఆర్టిస్టుగా, ఉత్తమ సహాయ నటుడిగా నంది పురస్కారాలు అందుకున్నాడు. ఇంకా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రప్రభుత్వాల నుంచి కూడా పలు పురస్కారాలు అందుకున్నాడు 2020 ఆగస్టు 5 న ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం తనకు కోవిడ్–19 వ్యాధి సోకినట్టు ప్రకటించాడు. చికిత్స నిమిత్తం చెన్నైలోని ఎంజీఎం ఆస్పత్రిలో చేరాడు. ఆ తరువాత కరోనా తగ్గినప్పటికీ ఇతర శ్వాసకోశ సమస్యలు ఏర్పడి ఆరోగ్యం విషమించడంతో ఎక్మో, వెంటిలేటర్ సాయంతో చికిత్స కొనసాగించారు. 2020 సెప్టెంబరు 25 న మధ్యాహ్నం 1.04 లకు బాలు తుదిశ్వాస విడిచాడు. 2020 సెప్టెంబరు 26న తిరువళ్ళూరు జిల్లాలోని రెడ్ హిల్స్, తామరపాకం లోని ఆయన వ్యవసాయం క్షేత్రంలో తమిళనాడు ప్రభుత్వం ఆధ్వర్యంలో అంత్యక్రియలు జరిగాయి. 2021లోమరణానంతరం కేంద్ర ప్రభుత్వం బాలుకు పద్మ విభూషణ్ పురస్కారాన్ని ప్రకటించింది.

# ఒక్క ఛాన్స్ అంటున్న కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్, జూన్ 3,త్వరలోనే కేబినెట్ విస్తరణ జరగబోతున్నందున?ఆశావహులంతా? ఎవరికి వారు గట్టి ప్రయత్నాల్లో ఉన్నారు. ఇప్పుడు గనుక కేబినెట్ బెర్త్ దక్కుంటే? ఇక ఈ టర్మ్‌లో ఛాన్స్ ఉండబోదని, ఆ తర్వాత పరిస్థితులు ఎలా ఉంటాయో? ఉండేదెవరో ఊడేదెవరూ అనుకుంటూ? గాడ్ ఫాదర్స్‌ని ఆశ్రయిస్తున్నట్టు సమాచారం. ఇక మనసులో పెట్టుకుంటే కుదరదు. ఎక్కడో ఒకచోట పెద్దలకు చెప్పుకుని మంత్రి పదవి కోసం శక్తి వంచన లేకుండా ప్రయత్నించాలని ఎక్కువ మంది డిసైడయ్యారట. మరోవైపు ఇటీవల రాష్ట్ర వ్యవహారాల ఇన్ఛార్జ్ మీనాక్షి నటరాజన్ వరుసగా రాష్ట్ర పార్టీ నేతలతో భేటీ అవుతున్నారు. నేతలతో ముఖాముఖి చర్చలు జరపడంతో? నాయకులు కొంత స్వేచ్ఛగా ఇంచార్జ్ దగ్గర తమ గోడు వెళ్ళబోసుకుంటున్నట్టు సమాచారం. అలాగే తమ మనసులోని కోరికల చిట్టా విప్పుతున్నారట. ఎమ్మెల్సీలకు మీనాక్షి నటరాజన్ అపాయింట్ మెంట్ ఇవ్వడంతో?వెళ్ళి కలుస్తున్నారు. కొందరు నేతలు డిసిసి అధ్యక్ష పదవులు అడిగితే? మరికొందరు మంత్రి పదవుల్ని కోరుతున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆదివారంనాడు ఇన్ఛార్జ్‌ని కలిశారు. తెలంగాణ ఉద్యమంలో పని చేశా, కాంగ్రెస్ పార్టీకి లాయల్ గా ఉంటున్నా? కాబట్టి నాకు మంత్రి పదవి ఇవ్వండి? పార్టీకి అక్కరకు వస్తానని మనసులో మాట చెప్పేశారట. ఈ క్రమంలోనే? మరో ఎమ్మెల్సీ? విజయశాంతి కూడా మీనాక్షి నటరాజన్‌ను కలిశారు. 15 నిమిషాలు ఇద్దరూ భేటీ అయ్యారు. బీసీ,.. మహిళా కోటాలో తన పేరును మంత్రి పదవికి సిఫార్సు చేయాలని మీనాక్షిని విజయశాంతి కోరినట్టు తెలిసింది. వారం క్రితం.. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలంతా ఇన్ఛార్జ్‌ని కలిశారు. తమ జనాభా లెక్క ప్రకారం? ఇప్పుడు ఖాళీ ఉన్న ఆరు మంత్రి పదవుల్లో ఒకటి మాదిగలకు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్‌లో మీనాక్షికి లెటర్ ఇవ్వడంతోపాటు ఒత్తిడి పెంచేందుకు ఢిల్లీ వెళ్ళి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేని కలిశారు. ఇలా? వీళ్లందరిదీ ఒకటే ఆలోచగా చెప్పుకుంటున్నారు. అధిష్టానం ఎలాగూ కేబినెట్ విస్తరణకు కసరత్తు చేస్తోంది. వస్తే వచ్చింది? పోతే పోయింది? మనం కూడా ఓ ట్రయల్ వేస్తే? తప్పు లేదుకదాఅన్నదే ఎక్కువ మంది నాయకుల అభిప్రాయంగా తెలుస్తోంది. కానీ? ఇక్కడే అసలైన డౌట్ వస్తోందట కొందరికి. రాష్ట్ర వ్యవహారాల ఇన్ఛార్జ్‌ని అడిగితే.. మంత్రి పదవులు ఇప్పిస్తారా? పదవులు ఎవరికి ఇవ్వాలో ఇన్ఛార్జ్ పార్టీ పెద్దలకు సూచిస్తున్నారా? ఆమెకు ఆ స్థాయి పవర్ ఉందా అని చర్చించుకుంటున్నాయి కాంగ్రెస్ వర్గాలు. పార్టీ పదవులంటే? నేరుగా పిసిసి అధ్యక్షుడికో, ఏఐసీసీలోనో చెప్పి రికమెండ్ చేయొచ్చు. కానీ? కేబినెట్ బెర్త్‌ల పవర్‌ని కూడా మీనాక్షి నటరాజన్‌కు ఇచ్చారా అలా లేనప్పుడు వీళ్ళంతా వెళ్ళి ఆమెను ఎందుకు కలుస్తున్నారన్నది పార్టీలోని కొన్ని వర్గాలను వేధిస్తున్న ప్రశ్న. కేబినెట్ విస్తరణ ఎప్పుడు జరుగుతుందో ఇప్పటికీ ఒక డేట్ అంటూ ఫిక్స్ అవలేదు. కానీ.. ఈ మీటింగులు, నాకు ఒక్క ఛాన్స్ ప్లీజ్ అన్న పోటా పోటీ విన్నపాలతో తెలంగాణ కాంగ్రెస్ రాజకీయం వేడెక్కుతోంది. అదే సమయంలో కేడర్లో సైతం గందరగోళం పెరుగుతోందట.

## నైజీరియాలో జలవిలయం.. 700 మంది మృతి..!

న్యూ డిల్లీ జూన్ 3 : ఆఫ్రికా దేశం ను భారీ వర్షాలు ముంచెత్తాయి. ఈ వర్షాల కారణంగా సంభవించిన వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. నైగర్ రాష్ట్రంలోని మోక్వా పట్టణంలో భారీ వరదలతో మరణించినవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. దాదాపు 700 వందల వరకూ ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా గురువారం ఉదయం అకస్మాత్తుగా కుండపోత వర్షం కురవడంతో దాదాపు ఐదు గంటల్లోనే భారీ వరద పట్టణాన్ని ముంచెత్తిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ వరదలకు ఇప్పటి వరకూ 200కి పైగా మృతదేహాలను గుర్తించారు. మరో 500 మంది ఆచూకీ గల్లంతైంది. వారంతా వరదల్లో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. గల్లంతైన వారిలో ఎవరూ సజీవంగా ఉండే అవకాశం లేనందున సహాయక చర్యలు నిలిపివేస్తున్నట్లు స్థానిక అధికారి ముసా కాంబోకు విలేకరులకు తెలిపారు. నైగర్ రాష్ట్రంలో వాణిజ్యపరంగా మోక్వా కీలక ప్రాంతం. ఇక్కడ భారీ ఎత్తున క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా రైతులు తమ పంట ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఇక్కడికి వస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతాన్ని అకస్మాత్తుగా వరదలు ముంచెత్తడంతో ప్రాణ నష్టం అధికంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. పట్టణానికి రాకపోకలు సాగించే రెండు రోడ్లు, రెండు బ్రిడ్జీలు పూర్తిగా ధ్వంసం అయ్యాయన్నారు. ఇక ఈ వదరలకు వేలాది మంది నిరాశ్రయులయ్యారు.

# భూ సమస్యలు ఉన్న రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగించుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** భూ సమస్యలు ఉన్న రైతులు, ప్రజలు భూ భారతి రెవెన్యు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం నేరడిగొండ మండలం లోని అరెపల్లి గ్రామంలో, ఇచ్చోడ మండలం ఆడేగాం కే గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యు సదస్సులలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలసి పాల్గొని దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూ భారతి రెవెన్యూ చట్టం -2025, రెవెన్యూ సదస్సులను ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 3 వ తేదీ నుండి జూన్ 20 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్న రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ గ్రామస్తులకు వివరించారు. రాష్ట్రంలోని పైలెట్ ప్రాజెక్టు కింద అదిలాబాద్ జిల్లా లోని భోరజ్ మండలంలో ఇప్పటికే రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. ఈ సారి రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి ఉదయం 9 నుండి 4 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే స్థానిక తహసీల్దారులు పూర్తి స్థాయిలో సంబంధిత రెవెన్యూ గ్రామాలలో ప్రచారం నిర్వహించి టామ్ టామ్ ద్వారా ప్రజలకు సమాచారం అందించినట్లు తెలిపారు. సదస్సులలో ప్రత్యేక హెల్ప్ డేస్కులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ రోజు వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. ప్రజలకు సౌకర్యకరంగా ఉన్న ప్రాంతాల్లో ఈ సదస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సులో భూమికి సంబంధించిన సమస్యలను ఏమైన ఉంటే పరిష్కరించుకోవాలని, అధికారులు మీ గ్రామాలకు వచ్చి సమస్యలను పరిష్కరిస్తారని, గ్రామ ప్రజలు వెంటనే అక్కడికక్కడే తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చునని అన్నారు. అధికారులు గ్రామాల్లో ఉదయం 9.00 నుండి సాయంత్రం 4.00 గంటల వరకు మీ గ్రామాల్లోనే ఉంటారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలి

## జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



మెట్ పల్లి, :పంట విస్తీర్ణం బట్టిరైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలని అధికారులకు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు..మంగళవారం మెట్ పల్లి మండల కేంద్రంలోని విశాల సహకార పరపతి సంఘం ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.. రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలని అధికారులు ఆదేశించారు..పంట విస్తీర్ణం బట్టి ఎరువులు రైతులకు అందజేయాలన్నారు.మెట్ పల్లి- పంట విస్తీర్ణం బట్టి రైతులకు ఎరువులు అందజేయాలని సహకార సంఘాల కార్యదర్శులను ఆదేశించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ ఎరువుల విక్రయముపై పలు సూచనలు చేశారు. పంటల విస్తీర్ణం ఆధారంగా రైతులకు,ఎరువులు విక్రయించాలని, రైతుల ఆధార్ కార్డ్, పాస్ పుస్తకము జిరాక్స్ కాపీలను తీసుకొని ఎరువులు విక్రయించాలని పి ఓ మిషన్ ఆధారంగానే రైతులకు విక్రయించాలని తెలిపారుజిల్లా కలెక్టర్ వెంట సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ ఎం శ్రీనివాస్, సీనియర్ ఇన్స్పెక్టర్ నిజాం, మెట్ పల్లి సహకార సంఘ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, మండల వ్యవసాయ అధికారి పాల్గొన్నారు.

# ప్రజలు త్వరితగతిన ఈ-కేవైసీను పూర్తి చేసుకోవాలి...

## ఎంపీడీవో విశ్వ మోహన్

తుగ్గలి మండల పరిధిలోని గల ప్రజలందరూ త్వరితగతిన ఈ- కేవైసీను పూర్తి చేసుకోవాలని తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు.రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరూ తమ పరిధిలోని గల సచివాలయాల యందు ఈ కేవైసీను పూర్తి చేసుకోవాలని ఆయన తెలియజేశారు.మండల వ్యాప్తంగా రేషన్ కార్డులకు సంబంధించి ఈ- కేవైసీలు,హౌస్ హోల్డ్ మ్యాపింగ్ లు చాలా పెండింగ్ ఉన్నాయని ఆయన తెలియజేశారు.ఈ-కేవైసీ మరియు హౌస్ హోల్డ్ మ్యాపింగ్ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వం అందజేసే పథకాలు వర్తిస్తాయని, లేనియెడల ప్రభుత్వ పథకాలు ఏవి మంజూరు కావని ఆయన తెలియజేశారు.రేషన్ కార్డు నందు ఐదు సంవత్సరాలు పైబడిన పిల్లలందరూ బయోమెట్రిక్ ను అప్డేట్ చేసుకోవాలని ఆయన తెలియజేశారు.ఈ కేవైసీ కు మరియు హౌస్ హోల్డ్ మ్యాపింగ్ కు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే తమ పరిధిలోని గల సచివాలయ సిబ్బందిని సంప్రదించి వారి ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు.

# కరాటే ఆత్మస్థైర్యాన్ని పెంచుతుంది జిల్లా

## ఎస్పీ.రావుల గిరిధర్

**జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో ఉచిత కరాటే విద్యార్థులకు ఉచిత శిక్షణ నిర్వహిణ ఎస్పీ.**

కరాటే విద్యార్థుల్లో,యువతలో ఆత్మస్థైర్యాన్ని పెంచుతుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్., అన్నార శ్రీరంగాపురం పోలీస్టేషన్లో హోంగార్డ్ గా పనిచేస్తున్న శ్రీనివాసులు పెబ్బేరు పట్టణ కేంద్రంలో కరాటే శిక్షణా శిబిరాన్ని నిర్వహించి స్థానిక విద్యార్థినీ విద్యార్థులకు కరాటేను నేర్పించారు. తను నేర్పించిన శిక్షణ శిబిరం కరాటేలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు వారి వారి స్థాయికి తగ్గట్లుగా మంగళవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ కరాటే విద్యార్థులకు బెల్టుల, సర్టిఫికెట్స్ అందజేసారు. ఈ సందర్బంగాఎస్పీ గారు మాట్లాడుతూ... కరాటే సాధన చేయడంవల్ల విద్యార్థి యొక్క నైపుణ్యాలు మరియు జ్ఞానాన్ని వారి జీవనవిధానం పనితీరు పట్టుదలను పెంచుతాయని. కరాటే బెల్ట్ ప్రదానం ఒక ప్రేరణగా పనిచేస్తుందన్నారు. కరాటే శిక్షణ ఆత్మస్థైర్యాన్ని పెంచడానికి సహాయపడుతుంది ఇది ఒక వ్యక్తిలో ధైర్యం ఆత్మవిశ్వాసం మరియు నమ్మకాన్ని పెంచుతుందని కరాటే మానసిక మరియు సామాజిక నైపుణ్యాలను మెరుగుపరచగలవని తెలియజేసారు. కరాటే శిక్షణ పొందడం ద్వారా లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన ధైర్యాన్ని పొందవచ్చు అని తెలియజేశారు. భయాన్ని నిరాశను తగ్గిస్తుందని సవాళ్ళను ఎదుర్కోవడానికి కావలసిన ధైర్యాన్ని కరాటే పెంచుతుందని వారు తెలియజేశారు. మానసిక దృఢత్వం పొందవచ్చు శరీరాన్ని బలంగా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు మనసును ప్రశాంతంగా ఒత్తిడిని ఆందోళనను తగ్గించుకోవడానికి కరాటే తోడ్పడుతుందని వారు ఈ సమావేశంలో పేర్కొన్నారు. ఈ బెల్టులు కరాటేలో వారి స్థాయిని సూచిస్తాయని భవిష్యత్తుకు ప్రేరణనిస్తాయని ఈ కార్యక్రమం మా పోలీస్ డిపార్ట్ మెంట్ నుండు జరగడం గర్వంగా ఉందని కరాటే శిక్షణ ఇచ్చిన హోంగార్డ్ శ్రీనివాసులును ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ విధంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో కరాటే ఉచితశిక్షణ విద్యార్థిని విద్యార్థులకు నేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, క్లూస్ టీం ఎస్సై, రవి సాగర్, శిక్షణ ఎస్సైలు, వేణుగోపాల్, దివ్యా, హోంగార్డ్ శ్రీనివాసులు పోలీస్ సిబ్బంది కరాటే శిక్షణ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# రాజ్యాంగాన్ని రచించిన గోప్ప వ్యక్తి అంబేద్కర్

## ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్



జగిత్యాల, రాజ్యాంగాన్ని రచించిన గోప్ప వ్యక్తి అంబేద్కర్ ఆని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆన్నారు.మంగళవారం జిల్లాలోని గొల్లపల్లి మండలం శ్రీరాముల పల్లె గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవంలో నన్ను భాగస్వాములను చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.దేశంలో ఉన్న అన్ని వర్గాల వారికి సామాన్యయం,సమాన అవకాశాలు చేకూర్చే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని, అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని,భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా విఖ్యాతుడైన డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ స్మృతికి నివాళులర్పిస్తూ, ఆ మహనీయునికి ‘ భారతరత్న ‘ అవార్డును ఇవ్వడం జరిగిందనీ,తెలంగాణ ఏర్పాటు కలను సాధ్యం చేసింది అంబేద్కర్ రాజ్యాంగమేననీ,ముందుచూపుతో ఆయన రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మైక్రోసాఫ్ట్‌లో మళ్లీ ఉద్యోగాల కోత

**కొన్ని వారాల క్రితమే 3 శాతం మంది ఉద్యోగుల తొలగింపు**

**రెడ్‌మండ్‌లో తాజాగా 305 మంది ఉద్యోగులపై వేటు**

**పనితీరు కారణం కాదన్న మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల**

ప్రముఖ టెక్నాలజీ సంస్థ మైక్రోసాఫ్ట్ మరోసారి ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 3 శాతం మంది ఉద్యోగులను తగ్గించిన కొన్ని వారాల్లోనే, ఇప్పుడు మరికొంత మందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సంస్థాగత పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఈ నిర్ణయాలు తీసుకుంటున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. వాషింగ్టన్ స్టేట్ ఎంప్లాయ్‌మెంట్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్‌కు మైక్రోసాఫ్ట్ సమర్పించిన ఫైలింగ్ ప్రకారం వాషింగ్టన్ రాష్ట్రంలోని రెడ్‌మండ్ కార్యాలయంలో అదనంగా 305 మంది ఉద్యోగులను విధుల నుంచి తొలగించారు. గత నెలలో ప్రకటించిన 6,000 ఉద్యోగాల కోతకు ఇది అదనమని కంపెనీ ప్రతినిధి ఒకరు తెలిపారు. "మారుతున్న మార్కెట్‌లో కంపెనీ విజయం సాధించడానికి అవసరమైన సంస్థాగత మార్పులను కొనసాగిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ తొలగింపులపై మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల స్పందిస్తూ, ఇవి ఉద్యోగుల పనితీరుకు సంబంధించినవి కావని, సంస్థాగత పునర్వ్యవస్థీకరణలో భాగమేనని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై కంపెనీ ఎక్కువగా దృష్టి సారిస్తున్న నేపథ్యంలో, మారుతున్న ప్రాధాన్యతలకు అనుగుణంగా బృందాలను పునరేకీకరించడం అవసరమని ఆయన టౌన్‌హాల్ సమావేశంలో ఉద్యోగులకు వివరించారు. ఈ నిర్ణయం వల్ల కలిగే భావోద్వేగ ప్రభావాన్ని గుర్తించినప్పటికీ, ఇవి వ్యూహాత్మక మార్పుల వల్లే తప్ప, ఉత్పాదకత లేదా ప్రతిభలో లోపాల వల్ల కాదని నొక్కి చెప్పారు. గత నెలలో జరిగిన 'మైక్రోసాఫ్ట్ బిల్డ్ 2025' కార్యక్రమంలో కంపెనీ చీఫ్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్ ఫ్రాంక్ ఎక్స్ షా మాట్లాడుతూ మనం ఏఐ ఏజెంట్ల యుగంలోకి ప్రవేశించామని అన్నారు. రీజనింగ్ , మెమొరీలో అద్భుతమైన పురోగతి కారణంగా ఏఐ నమూనాలు ఇప్పుడు మరింత సమర్థవంతంగా మారాయని, గిట్‌హబ్ కోపైలట్‌ను ఇప్పటికే 15 మిలియన్ల డెవలపర్లు ఉపయోగిస్తున్నారని ఆయన తెలిపారు. అలాగే లక్షలాది మంది కస్టమర్లు మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్‌ను వాడుతున్నారని, 2,30,000కు పైగా సంస్థలు కోపైలట్ స్టూడియోతో ఏఐ ఏజెంట్లను రూపొందించుకున్నాయని ఆయన వివరించారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే కంపెనీ తన కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు తెలుస్తోంది.

# అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కినఆర్ఎస్ ప్రవీణ్

## పిసిసి అధికార ప్రతినిధి సామా రామ్మోహన్ రెడ్డి

హైదరాబాద్ జూన్ 3 ;అంబేద్కర్ పేరుచెప్పి...ఆయన రాసిన రాజ్యాంగాన్ని రాజ్యాంగాన్ని తుంగలో తొకిన మాజీ ఐపిఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వం పై నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని పిసిసి అధికార ప్రతినిధి సామా రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లడుతూ దళిత పిల్లల పేర్ల మీద వారికి అందాల్సిన సంక్షేమ పథకాలు పక్కదారి మళ్ళించారని ఆరోపించారు.కోడింగ్ విధానం పై ఏడాదికి 4 కోట్లు ఖర్చు చేశారు240 మంది పిల్లలకు కోడింగ్ చేస్తే 4 కోట్లు అవుతాయా..?మూడు సంస్థల పేరుతో కోడింగ్ నేర్పిస్తా అని...రెండు సంస్థల అనుమతి తీసుకున్నారు ఈ - టెండర్ ప్రక్రియ కూడా చేయలేదుఅంబేద్కర్ పేరు చెప్పి...దళిత విద్యార్థుల పేరు తో లూటీ చేశారన్నారు. ఆర్థిక శాఖ అనుమతి కూడా లేదు ప్రభుత్వం విజిలెన్స్ విచారణ జరిపించాలి ఐఐటీ.. జేఈఈ ఆన్లైన్ కోర్స్ కి 20 కోట్లు ఖర్చు పెట్టారు.. టెండర్ లేదు.. ఆర్థిక శాఖ అనుమతి లేదు.ఇప్పుడు కూడా లక్ష 20 వేల మందికి కోడింగ్ కి శిక్షణ ఇస్తున్నాంఉచితంగా నేర్పిస్తుంది ప్రభుత్వం కాగ్ ప్రభుత్వం నివేదిక కోరింది సమ్మర్ క్యాంప్ ల పేరు మీద కూడా నిధులు పక్కదారి పట్టించారు11 ఏండ్లలో ఎస్సి గురుకుల లో 100 శాతం ఆక్యుపెన్సీ లేదు..కానీ ఇప్పుడు సీట్లు అన్నీ భర్తీ అయ్యాయన్నారు..యూనిఫాం..దుప్పట్లు కూడా ఆర్ఎస్ ప్రవీణ్ వదిలి పెట్టలేదని దుయ్యబట్టారు.

# సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులను అన్ని విధాల ఆదుకుంటాం: కోట్ల సుజాతమ్మ



బేతంచర్ల మండల పరిధిలోని సిమెంట్ నగర్ గ్రామంలో ఉన్న పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న కార్మికులు ఫ్యాక్టరీ యాజమాన్యం జీతాలు ఇవ్వకుండా ఫ్యాక్టరీని మూసివేసిందని, సామూహిక ధర్నా చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ మంగళవారం వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోట్ల కుటుంబం అన్ని విధాల కార్మికులకు మద్దతు ఇస్తుందని త్వరలోనే ఫ్యాక్టరీని తెరిచే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన సమాజం

## కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్

కోరుట్ల, పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వంలో ఆదేశాల మేరకు కోరుట్ల మున్సిపల్ ఆధ్వర్యంలో 100 రోజుల స్వచ్ఛత ఉద్యమ కార్యక్రమాన్ని చేపట్టారు..ఒక మార్పు - అభివృద్ధి కి మలుపు అనే నినాదంతో 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ ప్రత్యేక అధికారి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ బిఎస్ లత పట్టణంలోని త్రాగునీటి ఫిల్టర్ బెడ్, సర్వర్ నగర్ లోని పెద్ద డ్రైనేజ్ లను పరిశీలించారు..తడి చెత్త పొడి చెత్త, హానికరమైన చెత్త, హోమ్ కంపోస్టింగ్ 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం నిషేధం పై మున్సిపల్ కమిషనర్ ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ఐఈసీ కార్యాచరణలో భాగంగా ఇంటింటికి పోస్టర్లు అంటించారు. వర్షాకాలం దృష్ట్యా ముందస్తు సీజనల్ వ్యాధులపైవైద్య సిబ్బందితో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ, పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత అన్నారు. పరిశుభ్రత తోనే ఆరోగ్య సమాజం ఏర్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలని సూచించారు. మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 100 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కోరారు.మీ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి, తడి చెత్తను ఆకుపచ్చ రంగు డబ్బాలో,పొడి చెత్తను నీలిరంగు డబ్బాలో వేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని సూచించారు. తడి చెత్తను కంపోస్ట్ సెంటర్ కు తరలించి ఎరువుగా తయారు చేయటం జరుగుతుందని, పొడి చెత్తను డి.ఆర్. సి. సి, సెంటర్ కు తరలిస్తామని తెలిపారు.. పట్టణ ప్రజలు తమ ఇంటి నుండి వచ్చే తడి చెత్త, పొడి, హానికార చెత్తలు గా వేరు చేసి ఇవ్వాలని ఈవిషయం పై ప్రజలందరూ సహకరించాలని కమిషనర్ కోరారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్,సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్,అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మెప్మా టి.ఎం.సి శ్రీరామ్ గౌడ్, సి.ఓ.లు, వార్డు ఆఫీసర్లు, మాజీ కౌన్సిలర్ ముజాఫర్ సజ్జు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మేడారం మహా జాతర శాశ్వత పనులు చేపట్టాలి.

అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి.
భారీ వర్షాల కారణంగా ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి.
సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలి.



: రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జూన్ 3** వచ్చే సంవత్సరం (2026)లో జరగనున్న మేడారం మహాజాతను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.
జిల్లా అధికారులను ఆదేశించారు.
వర్షాకాలం రాబోతున్నందున ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కొరకు ముందస్తు చర్యలు చేపట్టాలని, జిల్లాలో ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.
మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క రానున్న మేడారం మహా జాతరను, భారీ వర్షాలు పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, డిఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో జరిగిన మహా మేడారం జాతర సందర్భంగా పనిచేసిన జిల్లా అధికారులు నేటికీ జిల్లా అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని, జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ఏర్పాట్లను
పూర్తి చేయాలని సూచించారు.
ఇప్పటికే 33 కోట్ల రూపాయలతో రోడ్డ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, రానున్న రోజులలో జాతరలో శ్వాశత పనులను నాణ్యతతో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. ముఖ్యంగా జాతర సమయంలో మేడారంలోని పరిసరాలు అపరిశుభ్రంగా మారకుండా భక్తులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేయాలని తెలిపారు. పూర్తిస్థాయిలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయడంతో పాటు నిరంతరం మంచినీటిని సరఫరా చేయాలని, గద్దెల ప్రాంతంలో భక్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, భక్తులు సులభతరంగా దర్శనాలు ముగించుకునే విధంగా క్యూ లైన్ లు, వాటి పై షెడ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు.
రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే
ఉన్న కారణంగా గ్రామాలలోని కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, నీరు ప్రవహించే కాలువల లోని గుర్రపు డెక్క మొక్కలను తొలగించాలని తెలిపారు. గత వర్షాకాలంలో జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రాణాలతో సిద్ధం చేసుకుని పలు చర్యలు తీసుకోవడంతో ఏలాంటి ప్రాణాలు నష్టం జరగలేదని అన్నారు. జిల్లా కేంద్రం నుండి ఏటూరునాగారం వరకు గల జాతీయ రహదారి ఇరువైపుల గల చెట్లను అటవీ శాఖ, ఆర్ అండ్ బి సిబ్బంది పర్యవేక్షించాలని, అందులో బలహీనమైన చెట్లను గుర్తించి వాటిని తొలగించాలని సూచించారు. జిల్లాలోని లోతట్టు గ్రామాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజారక్షణ దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాల కారణంగా ఏర్పడే వరద ప్రభావంతో రహదారులు దెబ్బతినకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, పూరిత పరిస్థితులలో ప్రజలకు త్రాగునీరు, ఆహారం పంపిణీపై దృష్టి సారించాలని తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని తెలిపారు. మండల అధికారులు సమన్వయంతో పని చేయాలని, మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. వర్షాకాలంలో ఏర్పడే ఆకస్మిక వరదలకు రక్షణ చర్యలు చేపట్టాలని, వరద ప్రభావిత రహదారులు, వంతెనల రక్షణకు ప్రత్యేక కార్యచరణ తయారు చేయాలని ఆదేశించారు.
ఏదైనా సమస్య ఉంటే అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని, లైవ్ జాకెట్స్, చిన్న పడవలు, తాళ్లు, కటింగ్ పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.
గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. గతంలో అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని కటాఫ్ గ్రామాలను గుర్తించి ప్రజలను అవసరం మేరకు సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, 3 నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలోని కటాఫ్ గ్రామాలు, హాబిటేషన్ లలో ప్రభావిత ప్రాంతాలను గుర్తించి పూర్తి వివరాలు, తీసుకునే చర్యలపై నివేదిక రూపొందించి ఈ నెల 30వ తేదీలోగా అందించాలని తెలిపారు. పశువుల రక్షణపై దృష్టి సారించడంతో పాటు ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.
వాగుల సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలకు అప్రమత్తత చర్యలపై అవగాహన కల్పించాలని, రెవెన్యూ, పోలీస్, పంచాయితీ శాఖల అధికారులు టీం గా పని చేయాలని, గ్రామాలలో శిథిలావస్థలో ఉండి కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను గుర్తించాలని, గ్రామానికి ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభావిత హాబిటేషన్లలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలలోని పాఠశాలలు, రైతు వేదికలకు తరలించాలని, త్రాగునీటి సరఫరాకు ప్రణాళిక రూపొందించాలని, క్లోరినేషన్, బ్లీచింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని తెలిపారు. గోదావరి, జంపన్న వాగు
వద్ద నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ముందస్తు ఏర్పాట్లపై అందరిని అప్రమత్తం చేయాలని తెలిపారు. రెస్క్యూ బృందాన్ని సిద్ధం చేయాలని, ఎవరు చేపలు పట్టకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలోని మండలాలలో 3 నెలలకు సరిపడా సరుకులు తీసుకోవాలని, ఏజెన్సీ ఏరియాలలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.
జూన్, జులై, ఆగస్టు నెలలో చౌక ధరల దుకాణాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రోడ్లు రహదారులు, వంతెనల మరమ్మత్తులపై చర్యలు తీసుకోవాలని, వర్షాకాలంలో భారీ వర్షాలతో పంట నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టి రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి వరద ప్రవాహాలపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రజల రక్షణ దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉండాలని, అన్ని శాఖల అధికారులతో గ్రూపు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. తప్పుడు సమాచారాలు ప్రచారంపై అప్రమత్తంగా ఉండాలని, ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు అందిస్తూ భరోసా ఇవ్వాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన వైద్య సేవలు అందించాలని, ఓ ఆర్ ఎస్, యాంటీబయోటిక్, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా విధులలో బదిలీల ప్రణాళిక తయారుచేసి అందించాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు ఫాగింగ్ మిషన్లు ఏర్పాటు చేసుకోవాలని, టెస్టింగ్ కిట్స్ సమకూర్చుకోవాలని తెలిపారు.
లోతట్టు ప్రాంతాలలో ప్రజల రక్షణ కోసం బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని, ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో జిల్లాలో ఏర్పడే ప్రకృతి వైపరీత్యాల పరిస్థితులలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేసి ప్రజలకు భరోసా అందించాలని తెలిపారు.
భారీ వర్షాలను, మేడారం మహా జాతర జిల్లా యంత్రాంగం సవాల్ గా స్వీకరించి అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ పి రవీందర్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మండల అధికారులు, మేడారం పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో త్వరలోనే రెండో దశ ఇళ్ల పట్టాల పంపిణీ

భవన నిర్మాణ అనుమతులు సీఆర్డీయే నుంచి ఎంటీఎంసీకి బదిలీ
పీఎం సూర్య ఘర్ పథకం అమలుకు అవసరమైన చర్యలు చేపట్టండి
మంగళగిరిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి లోకేష్ సమీక్ష
భూగర్భ డ్రైనేజీ, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టులకు నిధుల సమీకరణపై చర్చ

ఉండవల్లిః మంగళగిరి నియోజకవకర్గంలో త్వరితగతిన రెండో దశ ఇళ్ల పట్టాల పంపిణీకి అవసరమైన చర్యలు చేపట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఏడాది కాలంలో చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలపై ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మంగళగిరి నియోజకవర్గంలో దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి మొదటి విడతగా సుమారు 3వేల మందికి శాశ్వత పట్టాలు అందజేయడం జరిగింది. రెండో విడతలో 2,500 ఇళ్ల పట్టాల పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకోవాలి. రైల్వే, కాలువ, అటవీ, దేవాదాయ భూముల విషయంలో నెలకొన్న సమస్యలను తర్వితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మంగళగిరిలో యూ1, ఐ2 జోన్లు, భవన నిర్మాణ అనుమతులు సీఆర్డీయే నుంచి ఎంటీఎంసీకి బదిలీ చేసే అంశంపైనా సమావేశంలో చర్చించారు.

భూగర్భ డ్రైనేజీ, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టులకు నిధుల సమీకరణపై చర్చ
మంగళగిరి నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ, స్టోమ్ వాటర్ డ్రైన్స్, తాగునీరు, అండర్ గ్రౌండ్ గ్యాస్, పవర్ ప్రాజెక్టులపైనా సమావేశంలో చర్చించారు. ఆగష్టు నాటికి ఆయా ప్రాజెక్టుల డీపీఆర్ లను పూర్తిచేసి అన్ని పనులు ఒకేసారి ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిధుల సమీకరణపై అధికారులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికలపై చర్చించారు. డిజైన్స్ ను పకడ్బందీగా తయారుచేయాలని మంత్రి ఆదేశించారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలుకు అవసరమైన చర్యలు చేపట్టండిమంగళగిరి నియోజకవర్గంలో పీఎం సూర్య ఘర్ పథకం అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఈ పథకం కింద 37వేల దరఖాస్తులు వచ్చాయని అధికారులు వివరించారు. లబ్ధిదారులకు అవసరమైన రుణ సదుపాయం కోసం బ్యాంకర్లతో సమావేశం నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.

నవంబర్ లో మంగళగిరి-తెనాలి-నారాకోడూరు రహదారి నిర్మాణ పనులు ప్రారంభం
నిత్యం రద్దీగా ఉండే మంగళగిరి-తెనాలి-నారాకోడూరు మధ్య రోడ్డు నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. జులై 15 నాటికి డీపీఆర్ సిద్ధం అవుతుందని, ఈ ఏడాది నవంబర్ లో పనులు ప్రారంభించనున్నట్లు ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించి అధికారులు రూపొందించిన వివిధ ప్రణాళికలను మంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. గుంటూరు-బాపట్ల రహదారి నిర్మాణంపైనా సమావేశంలో చర్చించడం జరిగింది. చినకాకాని ఐటీ పార్క్, మోడల్ స్కూల్ గా నిడమర్రు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి, మంగళగిరిలో వీవర్స్ శాల, పార్క్ ల అభివృద్ధి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ అంశాలతో పాటు పెనుమాక, మంగళగిరి, దుగ్గిరాలలో సాంఘిక సంక్షేమ హాస్టళ్ల నిర్మాణం, నియోజకవర్గ వ్యాప్తంగా కమ్యూనిటీ భవనాలు, అంగన్ వాడీ కేంద్రాల నిర్మాణంపైనా సమావేశంలో చర్చించారు. అంగన్ వాడీ కేంద్రాల నిర్మాణాలను వేగంగా పూర్తిచేయాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఆర్డీయే కమిషనర్ కన్నబాబు, గుంటూరు ఇంఛార్జ్ కలెక్టర్ భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ శ్రీమతి సంజనా సిన్హా, ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాష, ఏడీసీఎల్ సీఈ ప్రభాకర్, మంగళగిరి సీపీడీసీఎల్ ఏడీఈఈ సురేష్ బాబు, ఆర్ అండ్ బీ సీఈ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ సీఈ ఎమ్.రాజేంద్ర ప్రసాద్, అధికారులు జేవీఆర్ రెడ్డి, భావన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ దందాపై అత్యున్నత విచారణకై తిరుపతి ఎంపి డిమాండ్

సిబిఐ విచారణ కోరుతూ కేంద్ర హోం మంత్రికి లేఖ



తిరుపతి నగరంలోని ఎమ్మార్‌పల్లిలో ఏఆర్ కార్యాలయంలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ గుణశేఖర్ డ్రగ్స్ వ్యవహారంలో పట్టుబడితే, నా దగ్గర విధులలో లేని వ్యక్తికి సంబందించిన వ్యవహారాన్ని నాకు అంటగట్టాలని చూడడం టీడీపీ దగాకోరుతనానికి నిదర్శనమని ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒకప్పుడు తన దగ్గర గన్‌మ్యాన్‌గా పని చేసిన ఏఆర్ కానిస్టేబుల్ గుణశేఖర్‌ను, ఈ ఏడాది ఫిబ్రవరి 26న ప్రభుత్వానికి తిరిగి పంపానని గుర్తు చేశారు. డాక్టర్ గురుమూర్తి పేర్కొన్నారు. ఇవన్నీ తాను చెప్పడం కాదని, సంబంధిత రికార్డులు ప్రభుత్వం వద్ద ఉన్నాయని తెలిపారు. ఈ అంశంపై సిబిఐ విచారణ కోరుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా కి లేఖ రాశారు.ప్రజలిచ్చిన బాధ్యతల్ని నిర్వర్తించడం మినహా, తనకు ఇతర అంశాల గురించి తెలియదని తిరుపతి ఎంపీ స్పష్టం చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రాలైన తిరుపతి, తిరుమలలో శాంతిభద్రతలు కొరవడ్డాయని, తగిన చర్యలు తీసుకోవాలని ఇటీవల కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా గారికి లేఖ రాసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తనపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసేవాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకూ పోరాడుతానని ఆయన హెచ్చరించారు. అలాగే తనపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో నిజానిజాలు నిగ్గు తేల్చేందుకు జాతీయ స్థాయిలోని అన్ని రకాల విచారణ సంస్థలతో దర్యాప్తు చేయించాలని కోరుతూ లేఖలు రాస్తున్నట్టు ఆయన వెల్లడించారు. ఇలాంటి సంస్కారహీనమైన, తప్పుడు విధానాలతో తన మనోస్థైర్యాన్ని, పోరాట పటిమను దెబ్బతీయలేరని గుర్తించుకోవాలని ఆయన హితవు పలికారు.

## మీరేమైనా చరిత్రకారులా.. క్షమాపణ చెబితే సరిపోయేది కదా..

కమల్ వ్యాఖ్యలపై కర్ణాటక హైకోర్టు తీవ్ర ఆగ్రహం



బంగలూర్ జూన్ 3 : తమిళ స్టార్ కమల్ హాసన్ వివాదంలో చిక్కుకున్నారు. తమిళం నుంచి కన్నడ భాష పుట్టిందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. కమల్ వ్యాఖ్యలపై కర్ణాటక హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వాక్ స్వాతంత్ర్య హక్కను ప్రజల మనోభావాలను దెబ్బతీసేందుకు ఉపయోగించొద్దంటూ హెచ్చరించింది.ఈ వివాదం నేపథ్యంలో కమల్ హాసన్ తాజా చిత్రం 'థగ్‌లైఫ్' ప్రదర్శనను నిషేధిస్తున్నట్లు ది కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై కమల్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. తన రాబోయే చిత్రం థగ్ లైఫ్‌ను రాష్ట్రంలో విడుదల చేసి ప్రదర్శించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై కర్ణాటక హైకోర్టు ఇవాళ విచారణ జరిపింది. విచారణ సందర్భంగా కమల్‌పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 'క్షమాపణలు చెప్పకుండా కోర్టుకు వచ్చారా..?' అంటూ తీవ్రంగా మండిపడింది.'మీరు కమల్ హాసన్ కావొచ్చు.. ఎంత పెద్ద నటుడైనా కావొచ్చు. ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు మీకు లేదు. ఒక ప్రజాప్రతినిధిగా అలాంటి ప్రకటన చేయకూడదు. మీ కామెంట్స్ వల్ల అశాంతి ఏర్పడింది. నీరు, భూమి, భాష.. ఇవి ప్రజలకు ముఖ్యమైనవి. ఈ దేశ విభజన భాషా ప్రాతిపదికన జరిగింది. ఏ భాష మరొక భాష నుంచి పుట్టదు. మీ వ్యాఖ్యలతో కర్ణాటక ప్రజల మనోభావాలను దెబ్బతీశారు. మీరేమైనా చరిత్రకారులా? లేక భాషావేత్తనా..? ఏ ఆధారాలతో ఆ వ్యాఖ్యలు చేశారు..? కన్నడ ప్రజలు మిమ్మల్ని ఏమి అడిగారు..? కేవలం క్షమాపణలే కద. ఈ వ్యవహారంలో ఒక్క క్షమాపణ చెబితే సమస్య మొత్తం పరిష్కారం అవుతుంది' అని న్యాయమూర్తి నాగప్రసన్న వ్యాఖ్యానించారు.

# మణికొండలో తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు






**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 3 జూన్ 2025**భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మునిసిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం రోజున గులాబీ దళ కుటుంబ సభ్యులు కలసి కట్టుగా బట్టర్ ప్లే సర్కిల్ (చింత చెట్టు కూడలిలో) వద్ద నిర్వహిండమైనది. ఇట్టి తరుణంలో పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకురాళ్ళు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం గావించినారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం భూ భారతి చట్టం

## భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి.




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 3:**భూ సంబంధిత సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతులందరు తమ తమ గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో ఆర్జీలను రెవెన్యూ అధికారులకు అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి. రైతులకు సూచించారు.

జిల్లా వ్యాప్తంగా నేటి నుండి నిర్వహించే రెవెన్యూ సదస్సులలో భాగంగా మంగళవారం ఘట్‌కేసర్ మండలంలోని ఎదులాబాద్, మార్జాతిగూడ, శామీర్‌పేట్ మండలంలోని పోతాయిపల్లి గ్రామాలలోని వార్డ్ కార్యాలయంలో భూ భారతి రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు ఏవిధంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారని అక్కడి తహాశీల్దార్ ను, రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్జీలను నిర్ధేశిత కోడ్‌లలో నమోదు చేయాలని, రైతులకు సంబందిత డాక్యుమెంట్లను జతచేయాలని తెలియజేయాలన్నారు. ఆర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించాలని, చొరవతీసుకొని వారికి అవసరమైన సలహాలు, సూచనలను అందించాలన్నారు. సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే ఆన్‌లైన్ లో నమోదు చేయాలని, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు. ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ రికార్డ్ లను సక్రమంగా నిర్వహించుటకు అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.

రైతుల సమస్యలను పరిష్కారంలో ఎలాంటి అలస్యం చేయకుండా వెను వెంటనే పరిష్కరించి రైతులకు ప్రభుత్వం పై భరోసా కల్పించి, వారి ఆత్‌విశ్వాసం పెంపొందించాలన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయినట్లు దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకోని, ప్రభుత్వ భూముల పరిరక్షణకై పాటుపడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ఆర్జీలు సమర్పించిన ప్రతి దరఖాస్తుదానికి రశీదులు ఇవ్వాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్, శామీర్‌పేట్ తహాశీల్దార్లు రజిని, యాదగిరి రెడ్డి,డిప్యూటి తహాశీల్దార్ భాస్కర్,ఆర్ ఐ లు కావ్య,సాయిరామ్, సిబ్బంది ఆధిత్య, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 3:** తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారు ప్రతి సంవత్సరము ప్రపంచ పర్యావరణ దినోత్సవం అనగా జూన్ 5న పర్యావరణం పైన ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది అందులో భాగంగా ఈ సంవత్సరము మేడ్చల్ మల్కాజ్గిరి అదనపు జిల్లా కలెక్టర్ గారి ద్వారా అవగాహన గోడ పత్రికలను తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ప్రాంతీయ కార్యాలయం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ డి. విజయేందర్ రెడ్డి, ఎడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ), శ్రీమతి జేవెల్బి హరిప్రియ, జిల్లా రెవిన్యూ అధికారి, ఏవో శ్రీ రామ్మోహన్ మరియు సహాయక పర్యావరణ శాస్త్రవేత్త జి. లింగయ్య పాల్గొనడం జరిగినది.

# మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూన్ 03 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా, అందోల్ మండలం జోగిపేట పట్టణంలో, మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు, జన్మదినం సందర్భంగా జోగిపేటలో, మెయిన్ రోడ్డు పబ్బతి హనుమాన్ మందిర్ చౌరస్తా వద్ద, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ బాలయ్య, మాజీ సర్పంచ్ శంకరయ్య, సురేష్, అభిమానులు కేక్ కట్ చేసి, ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలను జరుపుకున్నారు......

# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూన్ 03 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలోని పుల్కల్ మండల కేంద్రంలో, గౌరవనీయులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ, ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మల్లన్న గారి దుర్గారెడ్డి, శంకుస్థాపన చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బాలరాజ్, ఎం పి ఓ శ్రీకాంత్, హౌసింగ్ ఏఈ శ్రీదేవి, విలేజ్ సెక్రటరీ ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు బోయని శ్రీనివాస్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు ఉదయ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎట్టి శ్రీనివాస్, పోచయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు....

# లిక్కర్ స్కాం కేసులో జైలుకు వెళ్లి వచ్చిన కవిత నీతులు చెబుతుంటే దయ్యాలు వేదాలు.. సత్యం శ్రీరంగం.

**కూకట్పల్లి (ప్రజబలం) జూన్ 03 :** రేవంత్ అన్న



ప్రజాప్రభుత్వంలో ఎంతటి వారైనా అవినీతి చేస్తే శిక్ష తప్పదు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నీ బాపుకు నోటీసులు ఇస్తే నీకెందుకు అంత ఉలుకు, విచారణకి రమ్మంటే ఎందుకంత ఇంత గుబులు, వెళితే ఎక్కడ దొరికిపోతామో అని టెన్షన్ పట్టుకుందా తెలంగాణ ప్రజలు పది సంవత్సరాలు మీ డ్రామాలు, రాచరిక పోకడలు భరించారు మీకు గుణపాఠం చెప్పారు ఇకనైనా కవిత మీ డ్రామాలు బంద్ చేయాలి అని మల్లి కొత్త డ్రామాలు తెరలేపొద్దని సత్యం శ్రీరంగం అన్నారు. మీ నాయనకు నోటీసులు ఇచ్చారని ఇందిరా పార్క్ దగ్గర ధర్నా చేస్తా అంటుంది, మీ హయాంలో మీ నాయన ధర్నా చౌక్ ఎత్తేసారు కదా, దేనికి ధర్నా చేస్తావు కొత్తగా అమరవీరులు గుర్తుకొస్తున్నారు, ధర్నా చౌక్ గుర్తు కోస్తున్నాయి, అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మీ కుటుంబం, మీరు ధర్నా చౌక్ దగ్గర ధర్నా చేయాలంటే ఇప్పటి నుండి రోజు మార్చి రోజు చేయాల్సిందే ఇంకా నోటీసులు వస్తానే ఉంటాయి అంత అవినీతి చేసారన్నారు. నువ్వు మీ నాయనతో కొట్లాడు నీ రాజకీయం చేసుకో డబ్బుల కోసం, అధికారం కోసం అంతే గాని తెలంగాణ అమరవీరులను పావులుగా చేయొద్దు. మీనాయన మేధస్సు రంగరించి ప్రజా ప్రయోజనాల కోసం కట్టిన ప్రాజెక్ట్ అయితే కట్టిన మూడేళ్లకే ఎందుకు కుంగింది చెప్పాలి, మిషన్ కాకతీయ, ధరణిలో, మిషన్ భగీరథ, ప్రాజెక్ట్ కట్టడాల్లో, లిక్కర్ స్కాం ఎన్ని కోట్లు దోచుకున్నారో చెప్పాలి, అంతే కానీ కొత్తగా ధర్నా డ్రామాలు చేయొద్దు. మీ అవినీతి విషయం ప్రజలందరికి తెలుసు. మీకు అమరవీరుల ఉసురు మీకు తగిలిందన్నారు. ఈ నెల జూన్ 5 తేదీన ఈ తెలంగాణ రాష్టంలో ప్రజాస్వామ్య చరిత్రలో తెలంగాణ రాష్టం ఆవిర్భావం తరువాత ఒకప్పటి ప్రతిపక్ష నాయకుడు, మన ప్రియతమా నేత ఈనాటి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోజు చెప్పింది జరుగుతుంది ఎంతటి అవనీతిపరుడైన సరే ఎక్కడ దాక్కున్నా సరే పిలిపించి న్యాస్థానం ముందు నిలబెడుతన్నాడు, రాష్ట ముఖ్యమంత్రి అయినాసరే కమిషన్ ముందు, అమెరికా నుండి వస్తూ సిట్ ముందు ఫోన్ ట్యాపింగ్ నిందితుడు ప్రభాకర్ రావు హాజరుకాబోతున్నారు అని, కెసిఆర్ 5 తేదీన కాదు 11 తేదీన వస్తానని చెప్పారని అన్నారు, మీ నిజాయితీని నిరూపించుకోవడానికి మీకు ఒక మంచి అవకాశం వచ్చిందని అన్నారు. ఈ కాళేశ్వరం ప్రాజెక్టు స్కాములో పాలు పంచుకున్న ఈటెల రాజేందర్, హరీష్ రావు మీ నిజాయితీ నిరూపించుకొనే అవకాశం దొరికిందన్నారు. అవినీతి చేసిన వాళ్ళని చట్టం ముందు నిలబెడుతా ప్రభాకర్ రావు మీరు ఏ దేశంలో దాక్కున్నా తెలంగాణకు పిలిపిస్తా చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది అన్నారు. అదే జరుగుతుంది అని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏదో ఒక దగ్గర ముగింపు పలకాలి కొత్తగా రాష్టం ఏర్పడితే ఇన్నిలక్షల కోట్ల అవినీతి జరిగి, ఫోన్ ట్యాపింగ్ చేసి అనేక కుటుంబాలలో చిచ్చు పెట్టి, బ్లాక్ మెయిల్ చేసి, ప్రతిపక్ష నాయకులకు నిద్రలేకుండా చేసి, వారు చేసే పనులను తెలుసుకోని రాజకీయంగా వాడుకున్న దుర్మార్గమైన చర్య ఈ తెలంగాణ రాష్టంలో జరిగితే దేశం మొత్తం ఉలిక్కిపడింది అని అన్నారు. ముఖ్యంమత్రిగా ప్రభుత్వాధినేతగా వారిని చట్టం ముందు ఎవరైనా సమానులే చట్టం తనపని తాను చేసుకుపోతుంది అని మాజీ ముఖ్యమంత్రి అయిన, ఎంతటి ఆఫీసరులైన ఒక్కటే. ఈ ఇందిరమ్మ రాజ్యంలో రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో జరుగుతుంది ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో శుభా పరిణామం అని అన్నారు. కల్వకుంట్ల కుటుంబంలో కలహాలు ముక్కలైన కారు పార్టీ కేటీఆర్, కవిత మధ్య కొట్లాట, తీర్చలేక తలపట్టుకున్నకేసీఆర్, భారత సమితి అందుకే ఫాంహౌస్కే పరిమితమైన దొర. ఇంటినే సక్కదిద్దనోడు రాష్ట్రాన్ని మళ్ళీ ఏలుతాడంట ఇప్పుడు వెనకడుగు వేస్తే ఇలాంటి అవకాశం రాకపోవచ్చని కవిత ఆలోచన గా కనిపిస్తుంది అని అన్నారు. వత్తిడులకు లొంగిపోతే భవిషత్ లో పార్టీ లో తనకు స్థానం ఉండదని కవిత భయం. బీఆర్ఎస్ వీక్ అయితే బీజేపీ లబ్ధి పొందుతుందని. తెలంగాణ రాక ముందు వసూళ్ల కోసం వాడుకున్న సంస్థ జాగృతి అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ వచ్చాక రైతులకు సహాయం చేస్తామని అన్నారని.. కవిత ఇప్పటిదాకా బీసీ, ఎస్సీలకు నయాపైసా సహాయం చేయలేదని.. స్వార్ధ రాజకీయాల కోసమే బిసి నినాదం ఎత్తుకుందన్నారు. బీసీల కోసం మాట్లాడుతున్న కవిత జాగృతిని బీసీల చేతిలో పెట్టలేదని ప్రశ్నించారు. కవిత చేయని దందా, స్కాం లేదని విమర్శించారు. బతుకమ్మ పేరుతో కవిత బతుకనేర్చిందని.కేసుల నుండి బయట పడాలంటే కవితకి బీజేపీ సహకారం అవసరం ఉందన్నారు. తాగుడు వల్ల ఆడబిడ్డల పుస్తేలతాడులు తెగుతున్నాయని అన్నారు. జై తెలంగాణ అని పిడికిలి బిగించి దోచుకున్నది కేసీఆర్ ఫ్యామిలీ కదా అని ప్రశ్నించారు. కవిత ఏ వ్యాపారం చేసిందని కోట్ల రూపాయలు సంపాదించిందన్నారు. అవినీతి సొమ్మును జాగ్రత్తగా కాపాడుకోవడానికే కవిత జాగృతిని బలోపేతం చేస్తోందని, సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్, కేటీఆర్, కవిత మీ బ్రతుకులు ఎలా ఉండేయి అని అన్నారు.

# పేదింటి అమ్మాయి పెళ్లికి 5001/- పట్టుచీర, 25 కిలోల బియ్యం అందజేత. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.







**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** వేములవాడ పట్టణానికి చెందిన కీర్తిశేషులు యమ పోచయ్య - అనిత దంపతుల కుమార్తె శ్రీలేఖ వివాహం ఈనెల 4న జరగనుంది. అమ్మాయి పెళ్లి అంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న విషయం. అమ్మాయి పెళ్లికి మీ వంతు సహకారం అందించండి అని అమ్మాయి నాన్నమ్మ యమ లస్మవ్వ కోరడంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ మరియు ఇతర గ్రూపులలో పోస్ట్ చేయడంతో దాతలు స్పందించి నగదు 3698/- రూపాయలు అందించడంతో ట్రస్టు ద్వారా మరికొంత కలిపి 5001/- రూపాయలు, పట్టుచీర, 25 కిలోల బియ్యం పెళ్లికూతురు యామ శ్రీలతకు అందజేయడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నగుబోతు రవీందర్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, పాత సంతోష్, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్, గొండ ప్రసాద్, పొలస శ్రీనివాస్, ఉప్పుల చందన్ లహరి దంపతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు వేగవంతంగా నిర్మించుకోవాలి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు.

## 30 రోజులలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించాలి. పెట్టుబడి లేని నిరుపేదలకు స్వయం మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం మంజూరు.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** ఇల్లంతకుంట మండలంలోని శ్రీమాతా అన్నపూర్ణేశ్వరి ఫంక్షన్ హాల్లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్. ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు వేగంగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు లబ్ధిదారులకు సూచించారు. మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు ఇల్లంతకుంట మండలంలోని శ్రీమాతా అన్నపూర్ణేశ్వరి ఫంక్షన్ హాల్ లో రెండో విడత కింద 760 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలో మొదటి విడత లో 45 ఇండ్లు, రెండో విడత కింద 760 ఇండ్లను పూర్తి పారదర్శకంగా అర్హులను ఎంపిక చేసి నేడు ఉత్తర్వులు పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నాలుగు దశలలో ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందుతుంది అని అన్నారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తర్వాత రెండు లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమవుతాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవీ వంటి చేయాల్సిన అవసరం లేదని, అంటే నిర్మాణం పూర్వకతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని, నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. మండలంలో ఉన్న 34 గ్రామాలకు ఇసుక రీచ్ లను అలా ట్ చేస్తామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని అన్నారు. 30 రోజులలోగా ఇంటి నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించాలని లేనిపక్షంలో మంజూరు చేసిన ఇల్లు రద్దు అయ్యే



అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు వేగంగా నిర్మించుకుంటే మరొకరికి అవకాశం త్వరగా లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సరిగ్గా వాడుకుని లబ్ధిదారులు నాణ్యమైన ఇంటిని త్వరగా నేర్పించుకోవాలని, సొంత స్థలంలో మంచి ఇండ్లు నిర్మించుకొని ప్రజలు సంతోషంగా ఉండాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పేదలకు ఇచ్చిన మాట ప్రకారం సొంత స్థలం ఉన్న నిరుపేదలను గుర్తించి ఇల్లంతకుంట మండలంలో 805 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. తల్లి పేరు మీద ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించి ఇంట్లో ఉన్న మహిళల లబ్ధిదారుల పేరు మీద నేడు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు కూడా త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలను ప్రజా ప్రభుత్వం కల్పిస్తుందని, త్వరలోనే ఆ పనులు పూర్తి చేసి లబ్ధిదారులను ఎంపిక చేసి పారదర్శకంగా ఇండ్లను కూడా అందిస్తామని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షల రూపాయలకు పెంపు, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు. మహిళలకు నెలకు సరాసరి 3000 రూపాయలు ఉచిత బస్సు కింద ఆదా అవుతుందన్నరు.

200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, రైతులకు రెండు లక్షల వరకు పంట రుణమాఫీ, సన్న వడ్ల కు క్వింటాలకు 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40 శాతం డైట్ చార్జీలు, 200% కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం అంటే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. గత పాలకులు ఎప్పుడైనా పంట నష్ట పరిహారం ఇచ్చిందో రైతులు గుర్తు చేసుకోవాలని ప్రజా ప్రభుత్వం అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి 10000 రూపాయలు అందించారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ ముందుగా భూమి ఉన్న నిరుపేదలకు పెట్టుబడి కింద లక్ష రూపాయలు అందించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, రెండవ విడుదల భూమిలేని పేదలకు ఎంపిక చేసి ఇంటి పట్టాలు అందించి ఇండ్లు నిర్మిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు అవసరమైన ఇసుక ఉచితంగా అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పేదలకు పెట్టుబడి సాయం కింద ముందు లక్ష రూపాయల రుణం కూడా అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి డి సి ఓ రామకృష్ణ, ఎంపీడీవో శశికళ, తాసిల్దార్ ఫారూఖ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బద్ది పోచమ్మ ఆలయం లో బోనాలతో పోటెత్తిన భక్తులు.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయంలో మంగళవారం రోజున భక్తులు బోనాలతో పోటెత్తినారు. సోమవారం రోజున రాజన్నను దర్శించుకున్న భక్తులు ఆనవాయితీ ప్రకారం మంగళవారం రోజున బోనాలు తయారు చేసి నెత్తిన బోనంతో డప్పు చప్పుల మధ్య లయబద్ధంగా నృత్యాలు చేస్తూ, క్యూలైన్ల ద్వారా వెళ్లి మహిళా భక్తులు బోనాలు సమర్పించి, బద్ది పోచమ్మ అమ్మవారికి బెల్లం శాఖ,కల్లు శాఖ సమర్పించి, తమ పిల్లాపాపలను, తమ పాడి పంటలను, చల్లంగా చూడాలని, పంటలు సమృద్ధిగా పండితే వచ్చే సంవత్సరం మళ్ళీ వస్తాము తల్లి అని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. బద్ది పోచమ్మ ఆలయంలో బోనం మొక్కులు చెల్లించుకోవడానికి సుమారుగా ఒక్కొక్కరికి రెండు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేసినారు.

# భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి కృషి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝు.

## జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ. మనిషికి ఆధార్ ఉన్నట్లు ప్రతి భూమికి భూదార్ వ్యవస్థ ఏర్పాటు. ఇల్లంతకుంట మండలంలో ముస్కాన్ పేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన రెవెన్యూ భూ సదస్సుల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు ఇల్లంతకుంట మండలంలోని ముస్కాన్ పేట గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన రెవిన్యూ భూ సదస్సుల కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ భూ హక్కుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం వినియోగించుకొని, జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, వీటి ద్వారా ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలపై దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని అన్నారు.

మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూధార్ నెంబర్ భూమికి సంబంధించిన అన్ని వివరాలతో అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఇకనుంచి భూముల క్రయ విక్రయాలకు తప్పనిసరిగా మ్యాప్ జత చేయాలని, దీనికోసం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏడు వేల లైసెన్సుడ్ ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించమని కలెక్టర్ తెలిపారు.

సాదా బైనమా దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రస్తుతం భూమి ఎవరి కబ్జాలో ఉంటే పంచనామా నిర్వహించి స్థానికంగా విచారణ చేసి వారికి పట్టాలు అందించేందుకు చర్యలు చేపట్టి భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

భూముల మ్యుటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికీ తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని, 30 రోజులలోకి పక్రియ పూర్తి చేసేలా చట్టంలో మార్పులు తీసుకుని వచ్చామని అన్నారు. భూ యజమాని వివాదాలను గతంలో సివిల్ కోర్టులు మాత్రమే పరిష్కారం ఉండేదని, ప్రభుత్వం తాసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టులను మళ్లీ ప్రవేశపెట్టిందన్నారు.

ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు, ఇల్లంతకుంట తాసిల్దార్ ఫారూఖ్, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మారుపాక గ్రామంలో నాణ్యమైన విత్తనం, రైతన్నకు నేస్తం కార్యక్రమం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం మారుపాక గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో జూన్ మూడవ తేదీన రైతులకు మారుపాక రైతు వేదిక కార్యాలయం వద్ద నాణ్యమైన విత్తనం, రైతన్నకు నేస్తం కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో రైతులకు వరి మరియు పెసర విత్తనాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి విత్తనాలు యూనివర్సిటీ ద్వారా ధ్రువీకరించబడినవి మరియు నాణ్యమైన కల్తీ లేని విత్తనాలు. వీటితో రైతులు స్వయంగా విత్తనోత్పత్తి చేసుకోవచ్చు. వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు ఇచ్చిన వరి పంట పేరు, వరి రకం జే జి ఎల్- 24423, డబ్ల్యూ జి ఎల్- 915, డబ్ల్యూ జి ఎల్ -44, పెసర ఎం జి జి -295, మొత్తం ఎనిమిది గ్రామాలకు గాను ప్రతి ఒక్క గ్రామానికి ముగ్గురు రైతుల చొప్పున 24 మంది రైతులకు ఇవ్వడం జరిగింది. విత్తనసంచి పరిణామం 10 కేజీలు ఉంది.

అనంతరం రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలతో మరియు అధికారులతో పంటకు సంబంధించిన విషయాలపై చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రైతులు ఈ కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను పాటిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రాం వ్యవసాయ కళాశాల సిరిసిల్ల, వ్యవసాయ శాస్త్రవేత్తలు పి. మాధవి, ఏఎంసీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, ఏఎంసి డైరెక్టర్ గణేష్, వ్యవసాయ డివిజనల్ అధికారి రామారావు, జి. సాయి కిరణ్, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎండి ఇనామిల్, డి. రాజు, రైతులు మహిళలు పాల్గొన్నారు.

## ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో ఆద్యకళ మ్యూజియం ఏర్పాటుకు అందరూ సహకరించాలి

హైదరాబాద్ అధ్య కళా ఫౌండేషన్ సేకరించిన ప్రజా సాంస్కృతిక వస్తు భాండాగారాన్ని తెలంగాణ ప్రభుత్వ సహాయ సహకారాలతో ఉస్మానియా విశ్వవిద్యాలయం లో ఏర్పాటు చేస్తున్న తరుణంలో కొంతమంది అపోహలతో ఆధ్య కళ మ్యూజియం నిర్మాణం చేయకూడదని అడ్డుకోవడం శోచనీయమని ప్రముఖులు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు సోమాజిగూడ,ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కోదండరాం, ప్రముఖ సీనియర్ పాత్రికేయులు రామచంద్రమూర్తి, కే శ్రీనివాస్,పరిశోధకులు సన్నిధానం నరసింహ శర్మ, ప్రముఖ సంపాదకురాలు కొండవీటి సత్యవతి పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఎం ఎల్ సి కోదండరాం మాట్లాడుతూ స్వయంగా రాష్ట్రపతి ఆద్య కళ మ్యూజియం ను రాష్ట్రపతి భవన్ లో ఏర్పాటు చేయమని అడిగారని అలాగే ఫ్రాన్స్ వారు కూడా తమ దేశంలో మ్యూజియంను ఏర్పాటు చేయమని అడిగినా కూడా మ్యూజియం కేవలం తెలంగాణ లోనే ఏర్పాటు చేయాలని ప్రొఫెసర్ జయదీర్ తిరుమలరావు బలంగా సంకల్పించారని అన్నారు. కావున అపోహలకు తావివ్వకుండా ఉస్మానియా విశ్వవిద్యాలయంలోనే మ్యూజియం ఏర్పాటుకు అందరూ సహకరించాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ఆధ్యా కళ మ్యూజియం వ్యాపార సంస్థ కాదు అని విద్య విశాయికమైన సంస్థ అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, విశ్వవిద్యాలయం భాగస్వామ్యంతో ఏర్పాటవుతున్న విజ్ఞాన భాండాగారం అని ఆయన అన్నారు.

# బీఆర్ఎస్‌కు 2028 ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా రాకుండా ప్రజలు చూసుకుంటారు.

## మెట్టు సాయి కుమార్...ఫిషర్మెన్ కార్పొరేషన్ ఛైర్మన్




**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:**కేసీఆర్ కు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం కనిపించదా?

మాజీ ముఖ్యమంత్రి గా,పార్టీ అధ్యక్షుడు గా కేసీఆర్ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలు ఎందుకు జరపలేదు

కేటిఆర్,కేసీఆర్ తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

తెలంగాణ కోసం తల తాకట్టు పెట్టి, చావు నోట్లో తల పెట్టిన అన్న కేసీఆర్ ఎక్కడ

తెలంగాణ రాష్ట్ర ఉత్సవాలను బీఆర్ఎస్ నాయకులు అవమానించారు

తెలంగాణ కోసం పుట్టిన పార్టీ ఉత్సవాలకు ఎందుకు రాలేదు

తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉంటె ఓర్వలేక కొంత మంది నాయకులు విదేశాలలో తిరుగుతున్నారు

కేటిఆర్ టెక్సాస్ లో గింటన్ అనే ఊరు మరో గుంటూరు అంటుండు

గుంటూరు పేరు కేటీఆర్ నోట్లో ఎందుకు వచ్చింది

టెక్సాస్ లో తెలంగాణ పరువును కేటిఆర్ బజారున పెట్టిండు

తెలంగాణ లో ఏ ప్రాంతం కేటిఆర్ కు కనిపించలేదా?

టెక్సాస్ లో తల దాచుకోవడానికి కేటిఆర్ విల్లా కొన్నాడు

తప్పు చేస్తే ఇక్కడ దాచుకున్న వదిలి పెట్టే ప్రసక్తి లేదు

ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారం సెటిల్ చేయడానికి కేటిఆర్ విదేశాలకు పోయిండు

విదేశాలలో ఎన్ని చిల్లర వేశాలు వేసినా కూడా ప్రజల ఆశీర్వాదం సీఎం రేవంత్ రెడ్డికి ఉంది

కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి కోతల ప్రభాకర్ రెడ్డికి లేదు

కొత్త ప్రభాకర్ రెడ్డి సలహాలు,ఆలోచనలు కేటిఆర్ కు బీఆర్ఎస్ నాయకులకు ఇవ్వాలి

2023 లో బీఆర్ఎస్ కు ప్రతిపక్ష హోదా వచ్చింది

2028 ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా రాకుండా ప్రజలు చూసుకుంటారు.

# యూనిఫాం..దుప్పట్లు కూడా ఆర్ఎస్ ప్రవీణ్ వదిలి పెట్టలేదు

## సామా రామ్మోహన్ రెడ్డి. కాంగ్రెస్ మీడియా కమిటీ ఛైర్మన్




**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:**మాజీ ఐపిఎస్ ఆర్ఎస్ ప్రవీణ్.. ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు

దళిత పిల్లల పేర్ల మీద వారికి అందాల్సిన సంక్షేమ పథకాలు పక్కదారి మళ్ళించారు.

అంబేద్కర్ పేరుచెప్పి...ఆయన రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారు

కేంద్రం కాగ్ నివేదిక లో పొందుపర్చిన అంశాలే బయట పెడుతున్నాం

ఆయన కార్యదర్శిగా ఉన్నప్పుడు రెండు స్కూళ్లు, ఒక కాలేజీ లో కోడింగ్ శిక్షణ పేరుతో ఏడాదికి 4.5 కోట్లు ఖర్చు చేశారు. కానీ ఒక్క పాఠశాలలో మాత్రమే శిక్షణ ఇచ్చారులి

ఒకే పాఠశాలలో మాత్రమే కోడింగ్ శిక్షణ అందించారు కానీ మూడు సంస్థల్లో ఇచ్చినట్టుగా ఏడాదికి 4.5కోట్ల బిల్లులు చెల్లించారు.

240 మంది పిల్లలకు కోడింగ్ చేస్తే ఏడాదికి 4.5 కోట్లు అవుతాయా..?

ఈ - టెండర్ ప్రక్రియను ఏనాడు కూడా పాటించలేదు

అంబేద్కర్ పేరు చెప్పి...దళిత విద్యార్థుల పేర్లపై లూటీ చేశారు

ఆయన విధానంలో ఆర్థిక శాఖ అనుమతి కూడా లేదు

ప్రభుత్వం విజిలెన్స్ విచారణ జరిపించాలి

టాపర్ లైసెన్సెస్ పేరు మీద ఐఐటీ.. జేఈఈ, నీట్ ఆన్లైన్ కోర్స్ కి 20 కోట్లు ఖర్చు పెట్టారు.. టెండర్ లేదు.. ఆర్థిక శాఖ అనుమతి లేదు.

మా ప్రజా ప్రభుత్వం లక్ష 52 వేల మంది విద్యార్థులకు రాస్బెరీ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వం పై రూపాయి ఆర్థిక భారం లేకుండా కోడింగ్ శిక్షణ ఇస్తున్నాం

కాగ్ ప్రభుత్వం నివేదిక కోరింది

సమ్మర్ క్యాంప్ ల పేరు మీద కూడా నిధులు పక్కదారి పట్టించారు

11 ఏండ్లలో ఎస్సీ గురుకుల లో 100 శాతం ఆక్యుపెన్సీ లేదు..కానీ ఇప్పుడు సీట్లు అన్నీ భర్తీ అయ్యాయియూనిఫాం..దుప్పట్లు కూడా ఆర్ఎస్ ప్రవీణ్ వదిలి పెట్టలేదు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ జండా ఆవిష్కరణ

## ఆవిష్కరించిన జిల్లా అధికారి సూపరెండెంట్ ఇంజనీర్ శ్రీనివాసచారి.



**ఖమ్మం ప్రతినిధి (ప్రజాబలం)** ఖమ్మం రాష్ట్ర విరోభివృద్ధిలో భాగంగా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించే దానికోసం ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా వివరించినారు రాబోవు రోజులలో రాష్ట్రంలోనే మొదటి స్థానం నిలపడానికి కృషి చేస్తున్నట్టు వారు తెలియపరిచారు ఇప్పటికే జిల్లాలో నిరంతర కరెంటు కోసం సమ్మర్ ప్లాన్ ద్వారా అనేకచోట్ల ట్రాన్స్ఫార్మర్లు లోడు పెంచడం జరిగిందని, అనేక ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్ స్తంభాలు వేయడం జరిగింది అని దీనికి తోడు నేత కొత్త సబ్ స్టేషన్ లో ప్రతిపాదనలు రూపొందించి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అండర్ గ్రౌండ్ కేబుల్ క మధిర లో ఏర్పాటు చేయ నున్నట్లు తెలిపారు విద్యుత్ సంస్థలలో ప్రభుత్వ సంస్థలతో సమన్వయపరిచి పనిని త్వరితం చేస్తున్నట్లు, అకౌంట్స్, ట్రాన్స్ఫార్మర్లు స్టోర్ ఇంజనీర్ సిబ్బంది అన్ని విభాగాలు సమన్వయం చేయడం జరుగుతుందని తెలిపినారు జిల్లా ప్రభుత్వ యంత్రాంగం, ప్రజలు సహకరించాలని కోరినారు, నిరంతరము ప్రజలకు రైతులకు, పరిశ్రమ దారులకు మెరుగైన కరెంట్ సేవలు అందించడం కోసం పనిచేస్తున్నట్లు తెలియపరిచినారు ఈ కార్యక్రమానికి %ఎస్త్రతీట% నెంబర్ మందడం రామారావు హాజరయ్యి ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందించినారు ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ అకౌంట్స్ అధికారి జి. శ్రీధర్, రెవిన్యూ అధికారి కే శ్రీధర్ అకౌంట్ అధికారి .ఈ మురళి, ఏడి ఈ కమర్షియల్ నాగమల్లేశ్వరరావు, పలువురు ఇంజనీర్ అధికారులు అకౌంట్స్ అధికారులు లక్ష్మీ ప్రియ శ్రీధర్ రవికుమార్, నరేష్ కుమార్ ప్రసాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆరు కోడెలు మృతి,

## జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి.

రాజన్న గోశాలలో అనారోగ్యం పాలైన మరో నాలుగు కోడెలు.

రాజన్న భక్తులు11/2 సంవత్సరం దాటిన కోడెలను మాత్రమే అందించాలి.

అకాల వర్షాలు, అనారోగ్య పరిస్థితుల కారణంగా మొత్తం 26 కోడెలు మృత్యువాత.

రాజన్న గోశాలలో కోడెల హెల్త్ బులిటెన్ విడుదల చేసిన జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** తిప్పాపూర్ లోని గోశాలలో నిన్న సోమవారం ప్రమాదకరంగా ఉన్న ఆరు గోవులు మంగళవారం రోజు మరణించాయని, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. అకాల వర్షాలు అనారోగ్య పరిస్థితుల కారణంగా తిప్పాపూర్ లోని గోశాలలో మొదటి రోజు ఎనిమిది కోడెలు, రెండవ రోజు ఐదు కోడెలు, మూడవరోజు నాలుగు కోడెలు, సోమవారం మరో మూడు పశువులు, మంగళవారం రోజున ఆరు పశువులు మరణించడం జరిగిందని, మొత్తం గోశాలలో ఇప్పటివరకు 26 పశువులు చనిపోయినట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి తెలిపారు. గోశాలలో ఉన్న 1300 పశువులలో నేడు మరో నాలుగు పశువులు అనారోగ్యం పాలు అయ్యాయని, ప్రస్తుత మొత్తం 14 పశువులు అనారోగ్యంతో బాధపడుతున్నాయని, వీటికి వెటర్నరీ డాక్టర్లు వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ నుంచి నిపుణుల వైద్య బృందం తిప్పాపూర్ లోని గోశాలను పరిశీలించి కోడెలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. చిన్న వయసు గల పశువులు, పెద్ద వయసుగల పశువులు ఒకే చోట ఉండడం వల్ల మరణాలు సంభవిస్తున్నట్లు నిపుణులు తెలిపారని జిల్లా సమర్ధక శాఖ అధికారి తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయలో భక్తులు దేవాలయానికి కోడెలు సమర్పించే సమయంలో తప్పనిసరిగా ఒకటిన్నర సంవత్సరాల కంటే ఎక్కువ వయసున్న కోడెలు మాత్రమే సమర్పించాలని ఆయన భక్తులకు సూచించారు. కోడెల ఆరోగ్య సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.

# లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థానానికి ఎదిగి ఇతరులకు ఆదర్శంగా నిలవాలి

### చదువు కుటుంబ భవిష్యత్తును మారుస్తుంది ,సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

### రైజింగ్ తెలంగాణలో భాగస్వాములు కావాలి

### పదవ తరగతి పరీక్షల్లో 593 మార్కులు సాధించిన దుర్గా భవాని,590 సాధించిన శివాని

### సొసైటీకి గర్వకారణం మంత్రి పొన్నం ప్రభాకర్



మారుతున్న కాలానికి, పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థానానికి ఎదిగి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.మంగళవారం బేగంపేట్ ఐఏఎస్ ఆఫీసర్స్ క్లబ్ లో బీసీ గురుకులాలు, హాస్టల్స్ లో పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు , శుభాకాంక్షలు తెలిపారు. 593 మార్కులు తెచ్చుకున్న దుర్గాభవాని,590 మార్కులు తెచ్చుకున్న శివాని,580 కి పైగా మార్కులు తెచ్చుకున్న 31 మంది ,570 పైన మార్కులు తెచ్చుకున్న 216 మంది విద్యార్థులు ,వారి తల్లిదండ్రులకు వారి ప్రాంతానికి రాష్ట్రానికి పేరు తెచ్చారని అభినందించారు.

బీసీ గురుకుల పాఠశాలలు ,హాస్టల్ లో లక్షలాది మంది విద్యార్థులు చదువుతున్నారని మంచి బోధన అందిస్తున్నఅధ్యాపకవర్గానికి అభినందనలు మంత్రి తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో 17 వేల మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే వందల్లోనే 570 కి పైగా మార్కులు వచ్చాయని అన్నారు.మరింత మంది విద్యార్థులకు మార్కులు వచ్చేలా మీ కృషి పెరగాలన్నారు.ప్రోత్సాహం మీ సమస్యలు పై పరిష్కారం ప్రభుత్వం ఎప్పటికపుడు పూర్తి చేస్తుందన్నారు.మీ దగ్గర నుండి మంచి ఫలితాలు రావాలని,విద్యార్థులు పాస్ మాత్రమే కాకుండా మంచి ర్యాంకులు వచ్చేలా అధ్యాపకులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులకు రావలసిన బెనిఫిట్స్ సంస్థ తరుపున ప్రభుత్వం నుండి ఎప్పటికప్పుడు ఇస్తున్నామని తెలిపారు.ఈ అకాడమీ నుండి 140 స్కూల్ లలో 100 శాతం ఉత్తీర్ణత శాతం ఉందని,మిగిలిన స్కూల్ లో ఎందుకు తక్కువ వచ్చిందని రివ్యూ చేయాలన్నారు.సంవత్సరంలో 300 రోజులు పిల్లలు ఉపాధ్యాయుల వద్దనే ఉంటారని,వారు పేరెంట్స్ కంటే ఎక్కువ గురుకులాల్లోనే మీ దగ్గర దగ్గరే ఉంటారని,వాళ్లలో మంచి చదువు నైపుణ్యాలు అందించాలని అన్నారు. ట్రెక్కింగ్ , సెయిలింగ్ పోటీలకు కూడా వారికి నైపుణ్యాలు అందిస్తున్నామని,చెడు ప్రభావమునకు లోను కాకుండా భవిష్యత్తును లక్ష్యంగా ఎంచుకొని మారుతున్న కాలానికి, పరిస్థితులకు అనుగుణంగా పోటీ ప్రపంచంలో నెగ్గి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. గతంలో చదువుకోవడానికి వసతులు లేవని మారుతున్న కాలానికి అనుగుణంగా తిండి లేకున్న మంచి చదువు అందించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారని అన్నారు. మీరంతా పోటీ ప్రపంచంలో నెగ్గేలా విధానపరమైన మార్పులను అవగతం చేసుకోవాలి.ప్రభుత్వం పిల్లలకు ప్రోత్సాహం ఇచ్చి వాళ్ళకి మంచి పౌష్టిక ఆహారం అందించడానికి 40 శాతం మెస్ చార్జీలు పెంచాం.200 శాతం కాస్మొటిక్ చార్జీలు ప్రభుత్వం పెంచిందని అన్నారు.మీ దగ్గర నుండి రైసింగ్ తెలంగాణ లో భాగస్వామ్యం కావాలి.రేపటి తెలంగాణ భవిష్యత్తు కి మీరు మార్గదర్శకులుగా కావాలి. మన పిల్లలు దేశ అంతర్జాతీయ స్థాయిలో ఎదిగే స్థాయికి ఎదగాలని,స్టడీస్ ,ఆటలు ,ఇతర నైపుణ్యాల్లో మంచి ప్రతిభ కనబరచాలనిభవిషత్ లో మనం ఏం కావాలని అనుకుంటున్నామో లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆదిశగా ముందుకు పోవాలి. విద్యకే పరిమితం కాకుండా సామాజికంగా అన్ని రంగాల్లో ముందుడాలి.గురుకులాల్లో ట్రెయిన్డ్ టీచర్స్ మంచి పరీక్షలు రాసి ఉద్యోగంలో వచ్చిన వారు ఉన్నారుఏ గురుకులాల్లో కూడా ఖాళీ స్థానాలు ఉండకూడదు.. అన్ని స్కూల్ లు 100 సీట్లు నిండాలని,అన్ని గురుకులాలు పోటీ పడి మాకు అందులోనే సీటు రావాలని విధంగా ఎదగాలి.చదువు కుటుంబాన్ని భవిష్యత్తును మారుస్తుందని,పిల్లల ఉజ్వల భవిష్యత్తు నిర్మాణం కావాలంటే వారి చదువుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, చదువే అన్ని సమస్యలకు పరిష్కారం అని తెలిపారు.ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల్లో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభించనున్నదని ఇప్పటికే 58 స్కూల్ లు సంక్షన్ అయ్యాయని తెలిపారు.593 మార్కులు తెచ్చుకున్న దుర్గాభవాని ,590 మార్కులు తెచ్చుకున్న శివాని లకు ఇతర విద్యార్థులకు అభినందనలు , శుభాకాంక్షలు. జ్యోతి బాపులే సినిమా ను అన్ని గురుకులాల్లో చూపెడతాం.. తల్లిదండ్రులతో సహా చూపెడతామని అన్నారు.మహిళలు ఇంత గౌరవంగా చదువుకుంటున్నారంటే ఆనాడు సావిత్రి భాయ్ పూలే ఆదర్శాలు నేటికి ఈ ఫలాలే అన్నారు.చదువు ఒక్కరి సొత్తు కూడా అది అందరి సొత్తు..జ్యోతిరావు పూలే ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని సూచించారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు , వారి తల్లిదండ్రులకు అధ్యాపకులకు మంత్రి శాలువా, మెమెంటో, సర్టిఫికెట్ లతో మంత్రి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్,కమిషనర్ బాల మాయాదేవి , గురుకుల సెక్రటరీ సైదులు ,ఎమ్బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మల్లయ్య భట్టు, సిఈఓ అలోక్ కుమార్, వసతి గురువాహాల అధికారులు, సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com